సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శుక్రవారం | 14 జూన్ 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 195
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

ఆనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, వైశాఖ మాసం శుద్ధ. అష్టమి రా.10.53, ఉత్తరా పూర్తి, వర్జ్యం మ.12.54 నుంచి 2.40 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.14 నుంచి 9.04 వరకు తిరిగి మ.12.24 నుంచి 1.14 వరకు

# 4 రోజుల్లో 4 ఉగ్రదాడులు

## జమ్మూ-కశ్మీర్ పరిస్థితులపై ప్రధాని మోడీ సమీక్ష

- భద్రతా బలగాల ఆపరేషన్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతం
- ఒక సీఆర్‌పీఎఫ్ జవాన్ అమరుడైనట్టు అధికారుల వెల్లడి
- ఉగ్ర నిరోధక సామర్థ్యాలను పూర్తిస్థాయిలో రంగంలోకి దిగాలి
- భద్రతా దళాల అధికారులకు ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాలు


6లో

జమ్మూ-కశ్మీర్ లో వరుస ఉగ్ర ఘటనలు కలకలం సృష్టిస్తున్నాయి. ఇటీవల నాలుగు రోజుల వ్యవధిలో నాలుగు దాడులు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలోనే జమ్మూ-కశ్మీర్‌లోని భద్రత పరిస్థితులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం సమీక్షించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, జాతీయ భద్రత సలహాదారు అజిత్ డోభాల్, జమ్మూ-కశ్మీర్ ఎల్జీ మనోజ్‌సిన్హాలతో మాట్లాడారు. స్థానికంగా భద్రత పరిస్థితులు, ఉగ్ర వ్యతిరేక కార్యకలాపాల గురించి వారు ప్రధానికి వివరించారు.

## మెగా డీఎస్సీపై
# తొలి సంతకం




3లో

- సీఎంగా బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు
- ఎన్నికల్లో ఇచ్చిన హామీల ఫైళ్లపై సంతకాలు

టీడీపీ అధినేత చంద్రబాబు ఏపీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం మొదటి బ్లాక్ లో ఉన్న చాంబర్ లో ఈ సాయంత్రం 4.41 గంటలకు చంద్రబాబు సీఎంగా బాధ్యతలు అందుకున్నారు. అనంతరం, ఎన్నికల్లో ఇచ్చిన ముఖ్యమైన హామీలకు సంబంధించిన ఫైళ్లపై సంతకాలు చేశారు. చంద్రబాబు తన తొలి సంతకం... మెగా డీఎస్సీ ఫైలుపై చేశారు.

### తిరుమల నుంచే ప్రక్షాళన


3లో

- ఓం నమో వేంకటేశాయ మాత్రమే వినిపించాలి
- అన్యమత ప్రచారం, లిక్కర్, నాన్ వెజిటేరియన్‌లకి కేరాఫ్‌గా మార్చేసారు : చంద్రబాబు

## యడ్యూరప్పపై నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్


6లో

- పోక్సో కేసులో ఆయనకు బెంగళూరు కోర్టు సంచలన నిర్ణయం
- 17 ఏళ్ల బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడినట్టు ఆరోపణలు

కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు బీఎస్ యడియూరప్ప చిక్కుల్లో పడ్డారు. పోక్సో కేసులో ఆయనకు బెంగళూరు కోర్టు గురువారం (జూన్ 13) నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## కొడంగల్‌లో విద్యాసంస్థల నిర్మాణానికి
# రూ.75 కోట్లు మంజూరు

- ఉత్తర్వులు జారీ చేసిన బీసీ సంక్షేమ కార్యదర్శి బుర్రా వెంకటేశం
- బీసీ గురుకుల జూనియర్ కాలేజీ నిర్మాణానికి రూ.25 కోట్లు మంజూరు
- బీసీ గురుకుల పాఠశాల నిర్మాణానికి రూ.23 కోట్లు మంజూరు


6లో

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో బీసీ గురుకుల విద్యా సంస్థల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.73.45 కోట్లు మంజూరు చేసింది. కొడంగల్ ప్రాంత అభివృద్ధి సంస్థ పరిధిలో బీసీ గురుకుల జూనియర్ కాలేజీ నిర్మాణానికి రూ.25 కోట్లు, బీసీ గురుకుల పాఠశాల కోసం రూ.23.45 కోట్లు, బొమ్మరసిపేట మండలం బురాన్‌పేటలో బీసీ బాలికల గురుకుల పాఠశాల, కాలేజీ నిర్మాణానికి మరో రూ.25 కోట్లు మంజూరు చేసింది.

## వైజాగ్ ఉక్కు ఫ్యాక్టరీ
# ప్రైవేటీకరణ ఆగుతుందా?

- తెలుగోడి సంకల్పానికి విశాఖ ఉక్కు పోరాటం
- స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ పోరాటం చరిత్రలో సుస్థిరం



2లో

తెలుగోడి ఉక్కు సంకల్పానికి.. పరీక్షగా నిలుస్తోంది విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ అంశం. స్టీల్‌ప్లాంట్‌కు కీలకమైన ఉక్కు, బొగ్గు, గనుల శాఖలు తెలుగు నేతల చేతుల్లోకి రావడంతో.. గంపెడు ఆశలు పెట్టుకున్నారు..స్టీల్ ఉద్యోగులు. మరి విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సంబంధించి స్థానికుల ఆందోళన ఏంటి ? తాజా శాఖల నేపథ్యంలో ఉక్కు కర్మాగారం ఫ్యూచరేంటి? కేంద్రం చేపట్టిన స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగుతుందా..? విశాఖ ఉక్కుఆంధ్రుల హక్కు అన్న నినాదంతో ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను..2021లో అమ్మకానికి పెట్టింది కేంద్రంలోని మోదీ ప్రభుత్వం.

### అంతా ఇంతే!




ఇప్పుడు కళ్లు తెరిస్తే ఏం లాభం సార్

## కేసులకు భయపడొద్దు
# ప్రలోభాలకు లొంగొద్దు

- ఎమ్మెల్సీలకు వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి సూచన
- ఈవీఎంలపై చర్చ అవసరమని స్పష్టీకరణ
- మరోసారి ఓదార్పు యాత్ర చేసేందుకు సిద్ధమన్న జగన్


2లో

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని చవిచూసిన తర్వాత వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. ఈరోజు పార్టీ ఎమ్మెల్సీలతో తొలిసారి సమావేశమయ్యారు. ఎమ్మెల్సీలకు ధైర్యం చెప్పారు. దిశానిర్దేశం చేశారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగొద్దని, ధైర్యంగా పోరాడాలని, అడుగడుగునా వారికి పార్టీ అండగా నిలుస్తుందని భరోసా కల్పించారు. పార్టీ కోసం పనిచేసిన ఎవరినీ పార్టీ వదులుకోదని, వారు ఏ కష్టంలో ఉన్నా అండగా నిలుస్తుందని, వారి కోసం ఎంత దూరం వెళ్లడానికైనా వైసీపీ సిద్ధంగా ఉందని, ఉంటుందని చెప్పుకొచ్చారు. శాసనసభలో బలం లేకపోయినప్పటికీ శాసనమండలిలో వైసీపీ అంటే ప్రజల కోసం పోరాడే శక్తి అని నిరూపించాలని జగన్.. తమ పార్టీ ఎమ్మెల్సీలకు సూచించారు.

## నీట్ పరీక్షలో ఆ 1500 మందికి గ్రేస్ మార్కులను తీసేస్తాం


2లో

- సుప్రీంకు కేంద్రం వెల్లడి
- వారికి మళ్లీ పరీక్ష రాసే అవకాశాన్ని కల్పిస్తామని స్పష్టీకరణ
- జూన్ 23న పరీక్ష నిర్వహించి 30వ తేదీలోగా ఫలితాల వెల్లడి

## పూల బొకేలు.. శాలువాలు
# తేవద్దు

- కార్యకర్తలకు జనసేనాని విజ్ఞప్తి
- పార్టీ గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు
- సినీ, రాజకీయ ఇతర రంగాల వారందరినీ కలుస్తా
- జనసేనాని, రాష్ట్ర మంత్రి పవన్ కళ్యాణ్


2లో




## వైజాగ్ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ ఆగుతుందా ?

అమరావతి...తెలుగోడి ఉక్కు సంకల్పానికి.. పరీక్షగా నిలుస్తోంది విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ అంశం. స్టీల్‌ప్లాంట్‌కు కీలకమైన ఉక్కు, బొగ్గు, గనుల శాఖలు తెలుగు నేతల చేతుల్లోకి రావడంతో.. గంపెడు ఆశలు పెట్టుకున్నారు..స్టీల్ ఉద్యోగులు. మరి విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సంబంధించి స్థానికుల ఆందోళన ఏంటి ? తాజా శాఖల నేపథ్యంలో ఉక్కు కర్మాగారం వ్యూహరేంటి? కేంద్రం చేపట్టిన స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగుతుందా..? విశాఖ ఉక్కుఆంధ్రుల హక్కు అన్న నినాదంతో ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను..2021లో అమ్మకానికి పెట్టింది కేంద్రంలోని మోదీ ప్రభుత్వం. ప్లాంట్‌లో 100 శాతం వాటా విక్రయించడంతో పాటు రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ నుంచి వైదొలగాలని కేంద్రం నిర్ణయించుకుంది. స్టీల్ ప్లాంట్ మేనేజ్‌మెంట్ బాధ్యతలతో సహా పూర్తిగా ప్రైవేటీకరించాలని నిర్ణయం తీసుకుంది. కేంద్ర నిర్ణయంతో భగ్గుమన్న కార్మిక సంఘాలు, వామపక్షాలు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అప్పటినుంచి అలుపెరగని పోరాటాలు చేస్తూనే ఉన్నాయి. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ అంశంగా కూడా మారింది విశాఖ స్టీల్‌ప్లాంట్ అంశం. అయితే స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను కార్మిక సంఘాలు, స్థానికులు వ్యతిరేకిస్తున్నా కూడా ముందడుగే వేసింది కేంద్రం ప్రభుత్వం.గత అయిదేళ్లుగా విశాఖ ఉక్కు పరిశ్రమ పీకల్లోతు కష్టాల్లో కొట్టుమిట్టాడుతోంది. సొంత గనులు లేకపోవడంతో తరచూ ఉత్పత్తికి ఇబ్బందులు ఎదురవుతు న్నాయి. ఉద్యోగులు, కార్మికులకు జీతాలివ్వలేని పరిస్థితి కూడా నెలకుం టోంది. అయితే ఇటీవల ఏర్పడిన కేంద్రమంత్రివర్గంలో తెలంగాణకు చెందిన కిషన్‌రెడ్డికి బొగ్గు, గనుల శాఖ మంత్రిగా.. ఏపీకి చెందిన శ్రీనివాసవర్మకు ఉక్కు, భారీ పరిశ్రమల శాఖల సహాయ మంత్రిగా ప్రధాని మోదీ అవకాశమిచ్చారు.

# ఇటలీ పర్యటనకు మోడీ

**● జీ7లో భారత్ సభ్యదేశం కానప్పటికీ మోడీకి ఆహ్వానం ● ఏడు అత్యంత ధనిక దేశాల ఈ కూటమిలో ప్రధాని ప్రత్యేకమే ● అంతర్జాతీయ వాణిజ్యం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నుంచి రష్యాపై నిషేధం ● గాజాతో సహా పలు ప్రపంచ యుద్ధాలపై చర్చకు అవకాశం**

న్యూఢిల్లీ.. జీ7 సదస్సులో పాల్గొనడానికి ప్రధాని నరేంద్రమోదీ గురువారం ఇటలీ బయలుదేరి వెళ్లారు. ఇటలీలో జూన్ 13-15 వరకు జీ7 బృఎందం 50వ శిఖరాగ్ర సమావేశం జరుగుతుంది. ఈ సదస్సులో పాల్గొనాల్సిందిగా ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోని, భారత ప్రధాని మోదీని ఆహ్వానించినట్లు భారత విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి వినయ్ మోహన్ ఖత్రా వెల్లడించారు. జీ7 బృఎందంలో భారత్ లేనప్పటికీ శుక్రవారం జరిగే సమావేశంలో పాల్గొనాల్సిందిగా ఆహ్వానం అందినట్లు ఆయన చెప్పారు.మూడోసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన తొలి విదేశీ పర్యటన ఇదే.సదస్సు సందర్భంగా మెలోనీతో మోదీ ద్వైపాక్షిక సమావేశంలో పాల్గొనే అవకాశం ఉంది.ప్రస్తుతం గాజా, యుక్రెయిన్ యుద్ధాలపై చర్చించడానికి జీ7 దేశాల నాయకులు ఇటలీలో సమావేశం అవుతున్నారు. జీ7 సదస్సులో ఆఫ్రికా, ఇండో-పసిఫిక్ రీజియన్‌కు చెందిన నాయకులు కూడా పాల్గొంటారు. అభివృఎద్ధి చెందుతున్న దేశాలతో ఆర్థిక సహకారం గురించి చర్చిస్తారు. జీ7 దేశాలు ఇప్పటికే రష్యాపై భారీ ఆంక్షలు విధించాయి. ఒక పెద్ద ఆర్థిక వ్యవస్థపై విధించిన అతిపెద్ద ఆంక్షల ప్యాకేజీ ఇదే. అంతర్జాతీయ వాణిజ్యం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నుంచి రష్యాను నిరోధించాయి. తమ ప్రాంతాల్లో రష్యాకు చెందిన దాదాపు 300 బిలియన్ డాలర్ల ఆస్తులను స్తంభింప చేశాయి.స్తంభింపచేసిన రష్యా ఆస్తుల నుంచి వచ్చిన వడ్డీని రుణం రూపంలో యుక్రెయిన్‌కు ఇచ్చే అంశమ్మీద జీ7 దేశాలు ఇప్పుడు పని చేస్తున్నాయని నివేదికలు ఉన్నాయి. వడ్డీ రూపంలో వచ్చే మొత్తం 50 బిలియన్ డాలర్లు ఉండొచ్చు.గాజాలో యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రతిపాదించిన ప్రణాళికను జూన్ 3న


జీ7 దేశాల నేతలందరూ సమర్థించారు.



# కేసులకు భయపడొద్దు.. ప్రలోభాలకు లొంగొద్దు..

**● ఎమ్మెల్సీలకు వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి సూచన ● ఈవీఎంలపై చర్చ అవసరమని స్పష్టీకరణ ● మరోసారి ఓదార్పు యాత్ర చేసేందుకు సిద్ధమన్న జగన్**

అమరావతి... ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని చవిచూసిన తర్వాత వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. ఈరోజు పార్టీ ఎమ్మెల్సీలతో తొలిసారి సమావేశమయ్యారు. ఎమ్మెల్సీలకు ధైర్యం చెప్పారు. దిశానిర్దేశం చేశారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగొద్దని, ధైర్యంగా పోరాడాలని, అడుగడుగునా వారికి పార్టీ అండగా నిలుస్తుందని భరోసా కల్పించారు. పార్టీ కోసం పనిచేసిన ఎవరినీ పార్టీ వదులుకోదని, వారు ఏ కష్టంలో ఉన్నా అండగా నిలుస్తుందని, వారి కోసం ఎంత దూరం వెళ్లడానికైనా వైసీపీ సిద్ధంగా ఉందని, ఉంటుందని చెప్పుకొచ్చారు. శాసనసభలో బలం లేకపోయినప్పటికీ శాసనమండలిలో వైసీపీ అంటే ప్రజల కోసం పోరాడే శక్తి అని నిరూపించాలని జగన్.. తమ పార్టీ ఎమ్మెల్సీలకు సూచించారు. ఎన్నికల్లో మనం సీట్ల సంఖ్య పరంగా ఓడిపోయాము. కానీ మన ఓటింగ్ శాతం 40కిపైనే ఉంది. అంటే రాష్ట్రంలోని 40 ప్రజలు మనతోనే ఉన్నారు. కాబట్టి మన భయపడాల్సిన అవసరం లేదు. ప్రజలు మన పక్షాన ఉన్నారు. ఎమ్మెల్సీలు ఎటువంటి ప్రలోభాలకు లొంగొద్దు. కేసులు పెట్టినా భయపడొద్దు. న్యాయపోరాటంలో వైసీపీ మీకు అండగా నిలుస్తుంది. మనం చేసిన మంచి పనులు ప్రజలకు గుర్తున్నాయి. అందుకు మనకు లభించిన ఓటింగ్ శాతమే నిదర్శనం. 2024 ఎన్నికల ఫలితాలు శకుని పాచికల మాదిరిగా ఉన్నాయి. ప్రజల తీర్పు ఎలా ఉన్నా.. ఫలితాలు అనుకున్నట్లే వచ్చాయి అని ఎన్నికల ఫలితాలపై అనుమానాలు వ్యక్తం చేశారు. 2019 నుంచి 2024 వరకు ఐదేళ్లు ఇట్టే గడిచిపోయాయి. అదే మాదిరిగా మళ్లీ 2024 నుంచి 2029 వరకు కూడా ఐదేళ్లు ఇట్టే గడుస్తాయి. మనం గుర్తుపెట్టుకోవాల్సిన అంశం ఏమిటంటే.. సినిమాలో ప్రస్తుతం ఫస్టాఫ్ మాత్రమే అయ్యింది. గతంలో ఇదే మాదిరిగా పరిస్థితులు ఉన్నప్పుడు కూడా మనం ఏమాదిరిగా పైకి లేచామో అన్నది మీ అందరికీ తెలిసిందే. ప్రజల్లో మనం చేసిన మంచి ఇవాళ ఉంది. ఇంటింటికీ మనంచేసిన మంచి బ్రతికే ఉంది. మనంచేసిన పాలనమీద విశ్వసనీయత ప్రజల్లో ఇప్పటికీ ఉంది. ఇవన్నీ ఉన్నప్పుడు మళ్లీ మనం పైకి లేవడం అన్నది కూడా తథ్యం. కాకపోతే కొంత సమయం పడుతుంది. ఆ సమయం మనం ఇవ్వాలి. ఆ టైం ఇచ్చినప్పుడు, వాళ్ల పాపాలు పండినప్పుడు కచ్చితంగా మనం పైకి లేస్తాం. ఈ విషయం ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలి అని జగన్.. ఎమ్మెల్సీల్లో ధైర్యం నింపారు. అంతేకాకుండా ఎన్నికల్లో వినియోగించిన ఈవీఎంలు ట్యాపరింగ్‌కు గురయ్యిండొచ్చని కూడా ఆరోపించారు. ఈవీఎంలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలి. వాటి పనితీరు, వినియోగం, ఎన్నికల ఫలితాలపై వాటి ప్రభావం వంటి అనేక అంశాలపై చర్చ జరిగిన తర్వాత ఒక నిర్ణయం తీసుకోవాలి అని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేన హనీమూన్ నడుస్తోంది. వారికి మరికొంత సమయం ఇద్దాం. సెలబ్రేట్ చేసుకోనివ్వండి. ఆ తర్వాత మన పోరాటం ప్రారంభిద్దాం. అసెంబ్లీలో వైసీపీ నేతల నోరు కట్టడి చేసే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. కాబట్టి శాసనమండలిలో గట్టిగా పోరాడదాం అని ఎమ్మెల్సీలకు పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో చిత్తు కావడంతో అసెంబ్లీలో అధికార పార్టీ ప్రవేశపెట్టే బిల్లు ఆమోదాన్ని అడ్డుకోవడం వైసీపీకి అసాధ్యం. ఈ పరిస్థితుల్లోనే అధికార పక్షాన్ని అడ్డుకోవడానికి శాసనమండలిని వైసీపీ తమ ఆయుధంగా మార్చుకోనుంది. అధికార పార్టీ ప్రవేశపెట్టిన బిల్లులు ఆమోదం పొందాలంటే శాసనమండలిలో తగినంత బలం ఉండాలి. దానినే జగన్ తనకు అనుకూలంగా మార్చుకోనున్నారు. టీడీపీ కూటమి ప్రవేశపెట్టే బిల్లులను శాసనమండలిలో ప్రశ్నించడంతో పాటు వైసీపీ తీసుకొచ్చిన కొన్ని పథకాలను రద్దు చేయాలన్న అధికార పక్షం ఆలోచనను కూడా అడ్డుకోవాలని జగన్ మాస్టర్ ప్లాన్ వేశారు. ఈ మేరకు దిశానిర్దేశం చేయడానికే ఆయన ఈరోజు ఎమ్మెల్సీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో శాసనమండలిలో అనుసరించాల్సిన వ్యూహాలపై ఎమ్మెల్సీలకు వివరించారు. అంతేకాకుండా అధికార పక్షాన్ని శాసనమండలిలో సమర్థవంతంగా ఎలా అడ్డుకోవాలి, ఢీకొట్టాలి అన్న విషయాలను వారికి వివరించారు. ఇదిలా ఉంటే.. ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత మరోసారి ఓదార్పు యాత్ర తరహా యాత్రను చేపట్టడానికి జగన్ సిద్ధమయ్యారు. ఇప్పటికే ఈ యాత్ర గురించి పార్టీ శ్రేణులతో చర్చించి రూట్ మ్యాప్‌ను కూడా సిద్ధం చేసుకున్నారు. ఈ యాత్రలో టీడీపీ నేతలు, శ్రేణుల దాడులకు గురైన బాధితులకు పరామర్శించనున్నట్లు జగన్ ఈరోజు సమావేశంలో స్పష్టం చేశారు. ఎన్నికల పోలింగ్ తర్వాత జరిగిన దాడులపై కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్రపతికి ఫిర్యాదు చేయాలని నిర్ణయించుకున్నట్లు జగన్ వెల్లడించారు.

# పెన్షన్లు ఇంటి వద్దకే

**● అధికారంలోకి రాగానే పథకాల అమలు వేగవంతం ● 5 పథకాలపై సంతకం పెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదే ● ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు**



అమరావతి : చంద్రబాబు తన ఐదు సంతకాలతో ఏపీ ప్రజల భద్రతకు భరోసా ఇచ్చారని ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా మెగా డీఎస్సీపై సంతకం చేసి యువతకు ఇచ్చిన మాట నెరవేర్చారని అన్నారు. 16,343 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించారని అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. రెండవ సంతకం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దుపై పెట్టడం ద్వారా ప్రజల్లో నెలకొన్న భయాన్ని తొలగించారు. మీ బిడ్డ మీ బిడ్డ అంటూ ప్రజల ఆస్తులకు వారసుడుగా మారే ప్రయత్నం చేశాడు జగన్. మూడో సంతకంగా సామాజిక పింఛన్లపై సంతకం పెట్టారు. పెన్షన్లపై కూడా జగన్ అబద్ధాలు చెప్పారు. ఒక్క సంతకంతో ఏకంగా వృఎద్ధుల పెన్షన్ లను రూ.4 వేలకు, దివ్యాంగుల పెన్షన్ లను రూ.6 వేలకు పెంచారు చంద్రబాబు. ఈ పెన్షన్ లను ఇంటి వద్దే అందించేలా మా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ప్రస్తుతానికి పింఛన్లు గ్రామ సచివాలయ సిబ్బంది వాలంటీర్ల ద్వారానే ఇళ్ల దగ్గరే అందజేస్తాంనాలుగో సంతకంగా అన్నా క్యాంటీన్ పునరుద్ధరణపై పెట్టారు. ఒక నిరుపేద కేవలం రూ.15 రూపాయలతో మూడు పూటలా తినేలా ఈ పథకాన్ని చంద్రబాబు తీసుకొచ్చారు. దాన్ని కూడా జగన్ రద్దు చేశాడు. కావాలంటే పేరు మార్చుకోండి అని అసెంబ్లీలో మేం ప్రాధేయపడినా ఆ సైకో వినలేదు. 100 రోజుల్లో అన్నా క్యాంటీన్లు పునరుద్ధరణ చేస్తాం. ఐదో సంతకంగా స్కిల్ డెవలప్ మెంట్ సెన్సెస్ పై చంద్రబాబు చేశారు. స్టూడెంట్స్ లోని ప్రతిభను సానబెట్టేలా ఇకపై స్కిల్ డెవలప్ మెంట్ సంస్థలు పనిచేస్తాయి. అధికారంలోకి రాగానే ఇన్ని పథకాలపై సంతకం పెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబే. మా మంత్రుల మీటింగ్స్ లో బూతులు, తిట్లు ఉండవు. జగన్ పాలన మొత్తం తిట్లు.. బూతులు.. విద్వేషం.. విధ్వంసం.. కేసులతో నడిచింది. ఎన్డీఏ పాలనలో అభివృఎద్ధి, సంక్షేమ, సంస్కరణలతో కూడి ఉంటుంది. మా నాయకులు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు కూడా మాకు అదే చెప్పారు. మేం బూతులు తిట్టం అని అన్నారు. మరో మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ.. జగన్ పాలన మొత్తం గంజాయి, డ్రగ్స్, లాంటి వాటితో సాగింది. నిర్వీర్యం అవుతున్న యువత కోసం చంద్రబాబు ఈ ఐదు సంతకాలు చేశారు. సామాజిక భద్రత తెలుగు దేశం ధ్యేయం. రైతుల, ప్రజల ఆస్తుల రక్షణ కోసమే లాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు పై సంతకం పెట్టారు అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ కు మంచి రోజులు వచ్చాయని.. మెగా డీఎస్సీ పేరుతో జగన్ యువతను ఐదేళ్లు మోసం చేశారని మరో మంత్రి సవిత అన్నారు. బ్రిటీష్ పాలన కంటే ఘోరంగా జగన్ పాలన చేశారని అన్నారు.

# పూల బొకేలు.. శాలువాలు తీసుకురావద్దు

**● కార్యకర్తలకు జనసేనాని విజ్ఞప్తి ● పార్టీ గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు ● సినీ, రాజకీయ ఇతర రంగాల వారందరినీ కలుస్తా ● జనసేనాని, రాష్ట్ర మంత్రి పవన్ కళ్యాణ్**



అమరావతి : తనని కలవడానికి వచ్చే కార్యకర్తలు, అభిమానులు పూల బొకేలు, శాలువాలు తీసుకురావద్దని జనసేనాని, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ విజ్ఞప్తి చేశారు. ఏపీ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తనని నేరుగా కలిసి అభినందనలు తెలపాలని జనసేన పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఆశిస్తున్నారన్నారు పవన్ కళ్యాణ్. అయితే త్వరలో వారందరినీ కలుస్తానని అన్నారాయన.

జిల్లాల వారిగా అందరినీ కలుస్తానని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తెలిపారు. రాజకీయ నాయకులు, మేధావులు, నిపుణులు, సినీ రంగంలోని వారు, యువత, రైతులు, మహిళలు, ఉద్యోగులు అభినందనలు తెలుపుతున్నారన్నారు పవన్ కళ్యాణ్. ఇక జనసేన పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రత్యేకంగా చెప్పారు పవన్ కళ్యాణ్. పార్టీ నాయకులు, జన సైనికులు, వీర మహిళలు ఆనందంతో వేడుకలు చేసుకుంటున్నారన్నారు. ఇక ఈ నెల 20వ తేదీ తర్వాత పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గంలోని కార్యకర్తలను కలుస్తానన్నారు. ఆ తరువాత వివిధ దశల్లో గ్రామల్లో పర్యటిస్తాని చెప్పారాయన. ఇప్పటివరకు తనకు అభినందనలు అందించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. పిఠాపురం అసెంబ్లీ బరిలో నిలిచిన జనసేనాని సమీప వైసీపీ అభ్యర్థి వంగా గీతపై 70 వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించారు. అంతేకాకుండా ఇటీవలి జరిగిన ఎన్నికల్లో ఎన్డీయే కూటమిలో భాగంగా 21 సీట్లో పోటీ చేసింది. పోటీ చేసిన అన్ని స్థానాల్లో విజయం సాధించిన ఏకైక పార్టీగా జనసేన రికార్డు సృఎష్టించింది.


## కొందరు అధికారుల తీరు బాధించింది



అమరావతి... సచివాలయంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నారా చంద్రబాబు నాయుడు ఈ సందర్భంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడంపై దృఎష్టిసారిస్తూ.. మొదటి రోజే ఐదు కీలక ఫైళ్లపై సంతకాలు చేశారు.. ఆ తర్వాత.. సచివాలయంలో తనను కలిసేందుకు వచ్చిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో కొద్దిసేపు సమావేశం అయ్యారు.. ఈ భేటీలో సీఎం చంద్రబాబు ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల విషయమై కీలక వ్యాఖ్యలు చేశారు.. గడచిన ఐదేళ్లలో కొందరు అఖిల భారత సర్వీసు అధికారుల వైఖరి తనను బాధించిందన్నారు ఏపీ సీఎం ఐఏఎస్, ఐపీఎస్‌లు ఇలా వ్యవహరిస్తారని తాను ఎప్పుడూ అనుకోలేదన్న ఆయన.. 95 నుంచి వివిధ దఫాలు సీఎంగా ఉన్నా.. ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ లేదన్నారు.. అయితే, గడచిన ఐదేళ్లలో వ్యవహరించిన తీరుపై ఐఏఎస్, ఐపీఎస్ లు ఆత్మ సమీక్ష చేసుకోవాలని సూచించారు.. మరోసారి శాఖల వారీగా ఐఏఎస్ , ఐపీఎస్ లతో సమావేశం అవుతానని ఈ సందర్భంగా వెల్లడించారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.

కాగా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నారా చంద్రబాబు నాయుడు.. ఈ రోజు సాయంత్రం సచివాలయంలో అడుగుపెట్టారు.. తన చాంబర్‌లో సీఎంగా బాధ్యతలు స్వీకరించారు.. ఇక, ఆ తర్వాత వరుసగా ఐదు ఫైళ్లపై సంతకాలు చేశారు.. అయితే, తొలిసారిగా సీఎం సచివాలయానికి రావడంతో.. ఆయన్ను కలిసేందుకు ఐఏఎస్ అధికారులు, ఐపీఎస్‌లు క్యూ కట్టారు.. వివాదస్పద అధికారులంతా సీఎం చంద్రబాబు కోసం ఫస్ట్ బ్లాక్ వైపు పరుగులు తీశారు.. అజేయ్ జైన్, శ్రీలక్ష్మి, పీఎస్సార్ ఆంజనేయలు, సునీల్ కుమార్, కేవీవీ సత్యనారాయణ ఇలా అంతా సీఎం చాంబర్ దగ్గరకు చేరుకున్నారు. కాగా, చంద్రబాబుకు వ్యతిరేకంగా సీఐడీకి స్టేట్మెంట్ ఇచ్చారు అజేయ్ జైన్.. చంద్రబాబుకు వ్యతిరేకంగా కుట్రలు పన్నిన నాటి ప్రభుత్వానికి పీఎస్సార్ ఆంజనేయులు పూర్తి స్థాయిలో సహకరించారని అభియోగాలు ఉన్నాయి.. మాజీ సీఎం వైఎస్ జగన్‌తో.. నాటి సీఎంవో అధికారులతో కుమ్మక్కై పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని శ్రీలక్ష్మిపై ఆరోపణలు వచ్చాయి.. ఆర్థికశాఖలో భారీ ఎత్తున అవకతవకలకు పాల్పడ్డారని కేవీవీ సత్యనారాయణపై ఆరోపణలు ఉన్న విషయం విదితమే.

## కొడాలి నానికి భద్రత ఉపసంహరణ
# ఏపి సర్కార్ సంచలన నిర్ణయం



అమరావతి .. ఏపీ ముఖ్యమంత్రిగా బుధవారం ప్రమాణస్వీకారం చేసిన చంద్రబాబు.. గురువారం సీఎంగా బాధ్యతలు చేపట్టిన రోజే కొడాలి నాని భద్రత విషయంలో నిర్ణయం తీసుకోవడం గమనార్హం. అయితే... సాధారణంగా ప్రభుత్వాలు మారిన సమయలో.. మాజీ మంత్రులకు భద్రతను ఉపసంహరించుకోవడం అత్యంత సహజం అని టీడీపీ నేతలు చెబుతున్నారు. మరోపక్క ఇటీవల ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం కొడాలి నాని నివాసం వద్ద తీవ్ర అలజడి చెలరేగిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... తెలుగు యువత కార్యకర్తలు కొంతమంది కొడాలి నాని ఇంటివద్దకు చేరి కోడిగుడ్లతో దాడి చేశారు. ఇలాంటి సమయంలో భద్రతను ఉపసంహరించడంపై చర్చ మొదలైంది. కాగా... గుడివాడలో తిరుగులేని నేతగా ఎదుగుతూ 2004 నుంచి వరుసగా నాలుగుసార్లు గెలిచిన కొడాలి నాని.. ఈ ఎన్నికల్లో ఓటమి పాలైన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా టీడీపీ అభ్యర్థి వెనుగండ్ల రాము చేతిలో 50వేలకు పైగా ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఇప్పుడు ప్రభుత్వం ఆయనకు భద్రతను ఉపసంహరించుకుంది.

## వివాదాస్పద అధికారులను కలిసేందుకు
# చంద్రబాబు నో



అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసేందుకు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు క్యూ కట్టారు. గత ప్రభుత్వ హయాంలో వివాదాస్పద నిర్ణయాలు తీసుకున్న అజయ్ జైన్, శ్రీలక్ష్మి, పీఎస్ఆర్ ఆంజనేయులు, సునీల్ కుమార్, కేవీవీ సత్యనారాయణ తదితరులు.. చంద్రబాబు రాగానే సచివాయలం మొదటి బ్లాక్ వద్దకు పరుగులు పెట్టారు. గతంలో ఆయనకు వ్యతిరేకంగా అజయ్ జైన్.. సీఐడీకి స్టేట్‌మెంట్ ఇచ్చారు. చంద్రబాబుకు వ్యతిరేకంగా కుట్రలు పన్నిన నాటి ప్రభుత్వానికి ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పనిచేసిన పీఎస్ఆర్ ఆంజనేయులు పూర్తి స్థాయిలో సహకరించారనే అభియోగాలు ఉన్నాయి. జగన్, సీఎంవో అధికారులతో కుమ్మక్కై పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన శ్రీలక్ష్మిపై ఆరోపణలున్నాయి. ఆర్థికశాఖలో భారీగా అవకతవకలకు పాల్పడ్డారని కేవీవీ సత్యనారాయణపై అభియోగాలున్నాయి.

## నీట్ పరీక్షలో ఆ 1500 మందికి
# గ్రేస్ మార్కులను తీసేస్తాం



డిల్లీ: ఎంబీబీఎస్, బీడీఎస్.. ఇతర వైద్య కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించిన జాతీయ అర్హత, ప్రవేశ పరీక్ష (నీట్)-యూజీ 2024లో అక్రమాలు చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తిన వేళ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. నీట్ ఫలితాల్లో 1500 మందికి పైగా అభ్యర్థులకు ఇచ్చిన గ్రేస్ మార్కులను తొలగిస్తామని సుప్రీంకోర్టుకు తెలియజేసింది. వారికి మళ్లీ పరీక్ష రాసే అవకాశం కల్పిస్తామని చెప్పింది. ఈ ఏడాది జరిగిన నీట్ పరీక్ష లో 1563 మంది విద్యార్థులకు అదనంగా గ్రేస్ మార్కులు ఇచ్చారు. ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యపుస్తకాల్లో మార్పులు, పరీక్ష కేంద్రాల వద్ద సమయం కోల్పోవడంతో వీటిని కలిపారు. అయితే దీనిపై అభ్యంతరాలు వ్యక్తమవడంతో పాటు నీట్ పరీక్షలో అక్రమాలపై ఆరోపణలు రావడంతో గతవారం కేంద్ర విద్యాశాఖ నలుగురు సభ్యులతో కమిటీ వేసింది. కోల్పోయిన సమయానికి పరిహారంగా గ్రేస్ మార్కులు పొందిన 1563 విద్యార్థులపై ఈ కమిటీ విచారణ జరిపి నివేదిక సమర్పించింది. కమిటీ నిర్ణయాలను కేంద్రం గురువారం సుప్రీంకోర్టు కు తెలియజేసింది. కోల్పోయిన సమయానికి పరిహారంగా గ్రేస్ మార్కులు పొందిన ఆ 1563 మంది విద్యార్థుల స్కోర్ కార్డులను రద్దు చేయాలని కమిటీ నిర్ణయించింది. వారికి మళ్లీ పరీక్ష రాసేందుకు అవకాశం కల్పిస్తాం. జూన్ 23న పరీక్ష నిర్వహించి ఈ నెల 30వ తేదీలోగా వారి ఫలితాలను ప్రకటిస్తాం అని ధర్మాసనానికి కేంద్రం వెల్లడించింది. ఆ తర్వాతే కౌన్సెలింగ్ ఉంటుందని తెలిపింది. ఒకవేళ మళ్లీ పరీక్ష రాయొద్దని అనుకునే వారు.. గ్రేస్ మార్కులు లేకుండా ఒరిజినల్ మార్కులతో కౌన్సెలింగ్‌కు వెళ్లొచ్చని పేర్కొంది.

## ఏపీలో మూడు నాలుగు రోజులపాటు వర్షాలు

అమరావతి... ఆంధ్రప్రదేశ్లోని పలు జిల్లాల్లో రానున్న మూడు నాలుగు రోజుల పాటు తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. నైరుతి రుతుపవనాలు.. మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్గఢ్, కోస్తాంధ్ర, వాయువ్య బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాల్లో ముందుగా సాగనున్నాయని, అందుకోసం వచ్చే మూడు నాలుగు రోజులు వాతావరణం అత్యంత అనుకూలంగా ఉండనుందని ఆయన వివరించారు. ఈ సమయంలో తెలంగాణ నుంచి బంగాళాఖాతం మధ్య ప్రాంతాల వరకు ద్రోణి కొనసాగుతుందని ఆయన తెలిపారు. వీటి ప్రభావంతో ఈ మూడు నాలుగు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్లోని పలు ప్రాంతాల్లో స్వల్ప వర్షపాతం నమోదవుతుందని పేర్కొన్నారు.

రేపు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, వైయస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో భారీగా వర్షాలు పడినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని అన్నారు. అదే విధంగా ఎల్లుండి అంటే శనివారం రోజున కృష్ణ, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు.



# తిరుమల నుంచే ప్రక్షాళన



● ఓం నమో వెంకటేశాయ మాత్రమే వినిపించాలి ● అన్యమత ప్రచారం, లిక్కర్, నాన్ వెజిటేరియన్లకి కేరాఫ్గా మార్చేసారే ● రాజకీయాల ముసుగులో నేరాలు చేస్తామంటే కుదరదు ● ప్రపంచంలోనే ఉత్తమ ఆలయంగా తిరుమలని తీర్చి దిద్దుతాం ● సీఎం చంద్రబాబు నాయుడు

తిరుమల : తిరుమల నుంచి ప్రక్షాళన మొదలవుతుందన్నారు సీఎం చంద్రబాబు నాయుడు. కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. గత పాలనలో తిరుమల అవినీతిమయంగా మారిందన్నారు. అక్కడ అపవిత్రం చేయడం సరికాదన్నారు. తిరుమలలో ఓం నమో వెంకటేశాయ అనే నినాదం తప్ప, మరొకటి ఉండటానికి వీల్లేదన్నారు. గత ఐదేళ్ల పాలనలో ఏపీ నాశనమైందని, 30 ఏళ్లు వెనక్కి వెళ్లిందన్నారు. 1995లో ఉమ్మడి రాష్ట్రంలో తొలిసారి సీఎం అయినంత వరకు పాలన సచివాలయానికే పరిమితమై ఉండేది. ఆ తర్వాత ప్రక్షాళన చేశాం. సరికొత్త పాలన ప్రారంభించాం. వెంకన్న ఆశీస్సులతో ఆర్థిక సంస్కరణలు అమలు చేశాం. సంపద సృష్టించాలి.. దాన్ని పేదలకు పంచాలి. గత ఐదేళ్లు ప్రజలు భయపడిపోయారు. వారిపై అపారమైన గౌరవం ఉంది.. రుణపడి ఉన్నా. ఐదు కోట్ల మందికి ప్రతినిధి. రాజకీయ పార్టీలు, నేతలు, మీడియా ప్రతినిధులు క్షోభ అనుభవించారు. పరదాలు, చెట్లు కొట్టడంలాంటివి ఇకపై ఉండవు. నేరస్థులను సహించేది లేదు. తిరుమలలో గంజాయి, మద్యం, విచ్చలవిడిగా మార్చారు. శ్రీవారికి అపచారం చేస్తే శిక్ష తప్పదు. కక్ష సాధింపు ఉండకూడదన్నారు ముఖ్యమంత్రి. శ్రీవారి ఆశీస్సుల కారణంగానే తమ కూటమి విజయం సాధించిందన్నారు. రాష్ట్ర ప్రజలు చారిత్రాత్మక తీర్పునిచ్చారని.. 93 శాతం స్ట్రైక్ రేట్ గతంలో ఎప్పుడూ రాలేదన్నారు చంద్రబాబు. తన ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీతో పాటు.. కేంద్ర మంత్రులు, పలువురు ప్రముఖులు హాజరయ్యారన్నారు. గత 5ఏళ్లలో జరిగిన నష్టం అపారం. రాష్ట్రం 30 సంవత్సరాలు వెనక్కి వెళ్ళింది. 2047 నాటి భారత్ ప్రపంచంలోనే మొదటి రెండు స్థానాల్లోకి వస్తుంది. 2047 విజన్తో ముందుకు వెళ్తా. ఏపీ దేశంలోనే నెంబర్ 1న రాష్ట్రంగా ఉండాలి. తెలంగాణ అభివృద్ధి చెందాలి. దురదృష్టం వల్ల అమరావతి, పోలవరం పడకేసింది. ఈ రెండింటిని అభివృద్ధి చెయ్యాలి. తిరుమల ఒక పవిత్రమైన దివ్య క్షేత్రం. తిరుమలని అపవిత్రం చెయ్యడం భావ్యం కాదు. వైకుంఠం ద్వారా స్వామి వారిని దర్శించుకోవడం మంచి అనుభూతిని ఇస్తుంది. తిరుమలని ప్రక్షాళన చేస్తా. దేశం గర్వపడేలా ప్రక్షాళన జరుగుతుంది. తిరుమలని దరిద్రపు ప్రాంతంగా తయ్యారు చేశారు. గత ఐదేళ్లలో తిరుమలలో వీరు చెయ్యని అరాచకం లేదు. తిరుమల కొండపై అపచారం చేసిన వాళ్ళు ఈ జన్మలోనే శిక్ష అనుభవిస్తారు. తిరుమలలో అన్యమత ప్రచారం, లిక్కర్, నాన్ వెజిటేరియన్ వాటికి కేరాఫ్గా మారిందన్నారు. అంతేకాదు చివరకు పైరవీలకు కేంద్రంగా తిరుమల తయారైందన్నారు. పదవుల ద్వారా కోర్టు కేసుల నుంచి లబ్ధిపొందాలని చూస్తున్నారని ప్రత్యర్థులకు చురక అంటించారు. దేవుడికి అపచారం చేసినవారు కచ్చితంగా శిక్ష అనుభవిస్తారని, గతంలో కూడా ఇలాంటి ఘటనలు జరిగాయని గుర్తు చేశారు.

వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ఎన్నికల్లో ఘన విజయం సాధించామన్నారు సీఎం చంద్రబాబు. తన కుటుంబానికి ఏమీ ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. రాజకీయాల ముసుగులో నేరాలు చేస్తామంటే కుదరదని సున్నితంగా ప్రత్యర్థులను హెచ్చరించారు. పరదాలు కట్టే పరిస్థితి ఇంకా ఉండడం దారుణ మన్నారు. ఇలాంటి కల్చర్ చూస్తుంటే బాధేస్తుందన్నారు. ఎన్నో ఎన్నికలు చూశామని, ఇదొక చరిత్రాత్మక విజయమన్నారు సీఎం చంద్రబాబు. కుటుంబసభ్యులతో కలిసి గురువారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర చరిత్రలో 93 శాతం స్ట్రైకింగ్ రేట్తో ఎప్పుడూ విజయం సాధించలేదన్నారు. తిరుమలలో అన్నదానం తీసుకొచ్చింది ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. ప్రపంచంలో తెలుగుజాతి అత్యున్నత స్థాయిలో ఉండాలని చంద్రబాబు ఆకాంక్షించారు. 2003లో స్వామి వారికి వస్త్రాలు సమర్పించేందుకు వచ్చే సమయంలో నాపై క్లైమోర్ మైన్లతో దాడి చేశారు. ఆ దాడిని చూస్తే ఎవరు బ్రతకరు. కానీ శ్రీవారి ఆశీస్సులతో బయటపడ్డాను. దేవాన్ష్ పుట్టినరోజు నాడు శ్రీవారి అన్నదానానికి ప్రతి ఏటా విరాళం ఇస్తున్నాం. నేను ప్రతి రోజు గంటల తరబడి పూజలను చెయ్యను. ఒక్క నిమిషం మాత్రమే ధ్యానం చేస్తాను

క్లైమోర్ మైన్స్ దాడి జరిగినప్పుడు ప్రాణాలతో బయటపడ్డానని.. శ్రీ వేంకటేశ్వరస్వామే తనను కాపాడారన్నారు. రాష్ట్రానికి, తెలుగుజాతికి తాను చేయాల్సింది గుర్తించి స్వామి ప్రాణభిక్ష పెట్టారన్నారు. ఆర్థిక అసమానతలు తొలగించడమే తమ ధ్యేయమని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ను పేదరికం లేని రాష్ట్రంగా మార్చాలన్నారు. ఉదయం నిద్రలేస్తూనే నిండు మనసుతో ఒక్క నిమిషం శ్రీ వేంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తానని.. కోరుకుంటానని తెలిపారు. కుటుంబ వ్యవస్థ మనకు పెద్ద సంపదని.. ఎనర్జీని రీఛార్జ్ చేస్తుందన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా పంచుకునే భాగస్వాములు ఉంటారని చెప్పారు. తాను జైల్లో ఉన్నప్పుడు కుటుంబసభ్యులు అండగా నిలబడ్డారని చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. మా కుల దైవం వెంకటేశ్వరస్వామి అని, ఆయన దగ్గర సంకల్పం చేసి ఏ కార్యక్రమమైనా మొదలు పెడతానన్నారు. రాష్ట్ర ప్రజలు బాగుండాలి. దేశం అభివృద్ధి చెందాలి. సంపదను సృష్టించి పేద ప్రజలకు పంచే అవకాశం ఇవ్వాలని కోరుకుంటా. హైదరాబాద్ను 1.0 విజన్తో అభివృద్ధి చేశాను. అప్పుడు చేసిన అభివృద్ధిని చూసి ప్రపంచంలోని దేశాధినేతలు హైదరాబాద్కి వచ్చారు.

నా పర్యటనలోనూ పరదాలు కడుతున్నారు. టీటీడీలో పెద్ద ఎత్తున్న అవకతవకలు జరిగాయి. జనాలనూ నా దగ్గరకు రానివ్వకుండా కర్ఫ్యూ వాతావరణం సృష్టించారు. నా కుటుంబానికి నేను ఏమి ఇవ్వాల్సిన అవసరం లేదు. 30 ఏళ్ల క్రితమే వాళ్ళకి వ్యాపారం పెట్టించా. ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలబడాలని పిలుపునిచ్చా.. నా పిలుపు మేరకు ప్రజలు మాకు అధికారం ఇచ్చారు. శ్రీవారి సమక్షంలో చెబుతున్నా.. నేను 5కోట్ల ప్రజల మనిషిని. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ 5 ఏళ్ళు ఎంతో ఇబ్బంది పడ్డారు. రాష్ట్రంలో ఉద్యోగులతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడ్డారు. అని అన్నారు.

ఏపీలో ఇవాల్టి నుంచే ప్రజా పాలన మొదలైందన్నారు ముఖ్యమంత్రి. గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందిపడ్డారని గుర్తు చేశారు. 2047నాటికి ప్రపంచంలో దేశం ఫస్ట్ లేదా సెకండ్ ప్లేస్లో ఉందన్నారు. ఏపీ, తెలంగాణ బాగుండాలన్నారు. అందులో ఏపీ మొదటి స్థానంలో ఉండాలన్నారు. ప్రక్షాళన తిరుమల నుంచే ప్రారంభం కావాలి. ప్రసాదాలు, తిరుమల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టితో చర్యలు తీసుకుంటాం. రాష్ట్ర ప్రజలందరికీ మంచి చేయడమే లక్ష్యం. అభివృద్ధిలో ప్రభుత్వంతో పాటు ప్రజలూ మమేకం కావాలి. నష్టపోయిన, ఇబ్బంది పడిన వర్గాలను పునరుద్ధరించాలి. రాజధాని అమరావతి, పోలవరం పడకేశాయి.. వాటిని పూర్తిచేయడమే లక్ష్యంగా పనిచేస్తాను. కక్ష సాధింపులు ఉండవు. తితిదేను ప్రపంచంలోనే ఉత్తమంగా తీర్చిదిద్దుతాం. తిరువళ్ళ శనివారాల్లో ఉపవాసం వుండి స్వామి వారికీ పూజలు చేస్తాం. స్వామి వారి దర్శనానికి వచ్చే వాళ్ళు మళ్ళీ మళ్ళీ వచ్చి స్వామి వారిని దర్శించుకుంటుంటారు. మన రాష్ట్రం, దేశంలోనే కాకుండా ప్రపంచంలో కూడా శ్రీవారి ఆలయాలు నిర్మించే విధంగా ముందుకు వెళ్తాం. అని చంద్రబాబు చెప్పారు.

## సీఎంగా బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు
# మెగా డీఎస్సీపై తొలి సంతకం

ఎన్నికల్లో ఇచ్చిన హామీల ఫైళ్లపై సంతకాలు



అమరావతి.... టీడీపీ అధినేత చంద్రబాబు ఏపీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం మొదటి బ్లాక్ లో ఉన్న చాంబర్ లో ఈ సాయంత్రం 4.41 గంటలకు చంద్రబాబు సీఎంగా బాధ్యతలు అందుకున్నారు. అనంతరం, ఎన్నికల్లో ఇచ్చిన ముఖ్యమైన హామీలకు సంబంధించిన ఫైళ్లపై సంతకాలు చేశారు. చంద్రబాబు తన తొలి సంతకం... మెగా డీఎస్సీ ఫైలుపై చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై రెండో సంతకం చేశారు. పెన్షన్ ను రూ.4 వేలకు పెంచే ఫైలుపై మూడో సంతకం చేశారు. నాలుగో సంతకం... అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ ఫైలుపై చేశారు. ఐదో సంతకం... నైపుణ్య గణన (స్కిల్ సెన్సస్) ఫైలుపై చేశారు.కాగా, సీఎం చాంబర్ లో చంద్రబాబుకు టీడీపీ అగ్రనేతలు, అధికారులు, విద్యార్థినులు శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా రాష్ట్ర సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా కూడా శుభాకాంక్షలు తెలిపారు. మెగా డీఎస్సీలో భాగంగా 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేయనున్నారు. ఇందులో ఎస్జీటీ పోస్టులు 6,371... స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 7,725... టీజీటీ పోస్టులు 1,781... పీజీటీ పోస్టులు 286, పీఈటీ పోస్టులు 132, ప్రిన్సిపల్స్ పోస్టులు 52 ఉన్నాయి.

## నిన్న చెప్పారు, నేడు చేసి చూపించారు..

● ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రశంసలు ● తన పర్యటన సందర్భంగా పరదాలు ఏర్పాటు చేయడంపై ఆగ్రహం ● అనవసరపు ఆంక్షలకు దూరంగా ఉండాలని అధికారులకు ఆదేశం

తిరుమల .... ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబు.. ముందుగానే అధికారులకు కీలక సూచనలు చేశారు. తన కాన్వాయ్ కోసం ప్రజల్ని ఇబ్బంది పెట్టొద్దని.. సెక్యూరిటీ విషయంలో అవసరమైన ఏర్పాట్లు చేస్తే చాలని చెప్పారు. అలాగే తన కోసం బారికేడ్లు, పరదాలు, రోడ్లు మూసివేత, షాపులు మూసివేయించడం వంటివి చేయొద్దన్నారు. ముఖ్యంగా కాన్వాయ్ వెళ్లే మార్గంలో వాహనాలను ఎక్కువసేపు నిలిపివేయొద్దన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టేలా నిర్ణయాలు ఉండకూడదని పోలీసులకు సూచించారు. నిన్న చెప్పినట్లుగానే.. నేడు చేసి చూపించారు చంద్రబాబు. చంద్రబాబు నాయుడు బుధవారం ప్రమాణ స్వీకారం చేసి.. తన కుటుంబంతో కలిసి తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పర్యటనల సమయంలో కట్టినట్లే.. అక్కడ దారి వెంట అధికారులు చంద్రబాబు పర్యటన కోసం పరదాలు కట్టారు. ఈ విషయాన్ని గమనించిన సీఎం చంద్రబాబు.. తిరుమల కొండపై అధికారులు కట్టిన పరదాలను వెంటనే తొలగించాలన్నారు. ముఖ్యమంత్రి వెళ్లే దారి వెంట పరదాలు వద్దు, తీసేయాలన్నారు. సీఎంను ప్రజలకు దూరం చేసేలా ఎటువంటి చర్యలు చేపట్టవద్దని చంద్రబాబు చెప్పారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తిరుమల కొండపై కట్టిన పరదాలను అధికారులు అప్పటికప్పుడు తొలగించారు. ఈ విషయాన్ని టీడీపీ ఎక్స్ (ట్విట్టర్)లో ప్రస్తావిస్తూ.. పరదాలు తొలగించే వీడియోను ట్వీట్ చేసింది.మరోవైపు ముఖ్యమంత్రి అయ్యాక.. శ్రీవారి ముం దు అందరూ సమానమే అని చంద్రబాబు భావిం చారని.. అందుకే ఎప్పుడు తిరుమల వచ్చినా, సామాన్యుడిలా, క్యూలైన్ నుంచే తిరుమల శ్రీవారి దర్శనం చేసుకుంటారని టీడీపీ ఎక్స్లో తెలిపింది. ఈ సారి కూడా ఆ ఆనవాయితీ కొనసాగించారంటూ చంద్రబాబు సామాన్య భక్తులు వెళ్లే క్యూలైన్లో వెళ్లి దర్శనం చేసుకునే వీడియోను కూడా ట్వీట్ చేశారు.

రాష్ట్రంలో ప్రజా పాలన ప్రారంభమైందని.. చంద్రబాబు నిర్ణయాలు ఆ దిశగానే ఉన్నాయని ప్రశంసలు కురిపిస్తున్నారు. మరోవైపు ఈ పరదాల అంశాన్ని ఏపీ మంత్రి నారా లోకేష్ కూడా ప్రస్తావించారు. బుధవారం రాత్రి చంద్రబాబు కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలకు వచ్చారు. చంద్రబాబు ఫ్యామిలీ బసచేసిన అతిథిగృహం దగ్గర అధికారులు పరదాలు కట్టారు. వాటిని చూసిన మంత్రి లోకేష్ అధికారులను ప్రశ్నించారు. 'ఏం ఇంకా పోలీసులు పరదాలు కట్టారు.

అలవాటైపోయింది వాళ్లకి. కట్టొద్దంటే కడుతున్నారు. ముందు ఈ అలవాటు మార్చాలి. అంతా సెట్ కావాలి' అంటూ నవ్వారు. పక్కనే ఉన్న శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి.. అలవాటులో పొరపాటు అంటూ సరదాగా వ్యాఖ్యానించడంతో లోకేష్తో పాటూ అందరూ నవ్వారు. గురువారం ఉదయం ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబం తిరుమల శ్రీవారి సేవలో పాల్గొంది. స్వామివారి దర్శనం అనంతరం.. ఆలయ వేదపండితులు ఆశీర్వచనాలు అందించగా.. టీటీడీ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలను, చిత్ర పటాన్ని అందజేశారు.

## సియం ముఖ్య కార్యదర్శిగా పదవీ బాధ్యతలు చేపట్టిన యం.రవిచంద్ర



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శిగా యం.రవిచంద్ర గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు.ఈమేరకు రాష్ట్ర సచివాలయం మొదటి బ్లాకులో ఆయన సియం ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా వేదపండితులు ఆయనకు దివ్య ఆశిస్సులు అందించారు.అనంతరం పలువురు అధికారులు, సిబ్బంది రవిచంద్రకు పుష్ప గుచ్ఛాలు అందించి శుభా కాంక్షలు తెలిపారు. తదుపరి ఆయన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. అంతకు ముందు టిఆర్అండ్బి ముఖ్య కార్యదర్శి ప్రద్యుమ్న,గుంటురు జిల్లా కలక్టర్ యం.వేణు గోపాల్ రెడ్డి,ఎస్పి తుషార్ గూడి, న్యాయశాఖ కార్యదర్శి సత్య ప్రభాకర్,ప్రోటోకాల్ డైరక్టర్ బాల సుబ్రహ్మణ్యం రెడ్డి,సచివాలయ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది,ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయటం అభినందనీయం

● సంతకం చేసిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు
● ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు, ప్రముఖ న్యాయవాది ముప్పాళ్ళ సుబ్బారావు

రాజమండ్ర ... వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అప్రజాస్వామికంగా,రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విరుద్ధంగా తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వంటి నల్ల చట్టాన్ని రద్దు చేస్తూ రెండవ సంతకం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ప్రముఖ న్యాయవాది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు ముప్పాళ్ళ సుబ్బారావు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోని ప్రజల ఆస్తులకు భద్రత లేకుండా ప్రమాద కరంగా పరిణమించిన , రాజ్యాంగ మౌలిక సూత్రాలకి విరుద్ధంగా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను (ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ ) రద్దు చేస్తామని ఎన్నికల ప్రచారం మరియు మానిఫెస్టోలోనూ ప్రకటించిన చంద్రబాబు...ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారన్నారు. మొన్న జరిగిన ఎన్నికల్లో సైతం ప్రజలు తమ ఆస్తులను కాపాడుకోవాలని, ల్యాండ్ టైటిల్ యాక్ట్ లాంటి నల్ల చట్టాలను రద్దు చేయాలని, ప్రజల ఆస్తులకు రక్షణ ఉండదని ప్రజల్లో ఏర్పడిన భయం జగన్మోహన్ రెడ్డిని అతి ఘోరంగా ఓడించడానికి ఒక ఆయుధంగా సహకరించింది.జగన్ సర్కార్ అరాచక పాలనకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఒక నిదర్శనం అని ముప్పాళ్ళ ఉద్ఘాటించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వంటి నల్ల చట్టానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన న్యాయవాదులు, రైతు సంఘాలు, ప్రజా సంఘాల ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ముందడుగు వేయడం అభినందనీయమన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే లాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేస్తానని ఎన్నికల ప్రచారం సందర్భంగా చంద్రబాబు హామీ ఇచ్చి.. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే తొలి సంతకం డీఎస్సీ పైన.. రెండవ సంతకం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తూ పెట్టడం పట్ల రైతు సంఘాలు, ప్రజాసంఘాలు, ప్రజలు, న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి బాటలో నడిపించేందుకు నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుకు ముప్పాళ్ళ సుబ్బారావు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా... ప్రజా రంజక పరిపాలన సాగించాలని.. అన్ని రకాలుగా ధ్వంసమైన వ్యవస్థలను తిరిగి గాడిలో పెట్టాలని .. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని ముప్పాళ్ళ ఆకాంక్షించారు



## నేడు ఐదేళ్లకు ఒకసారి వచ్చే మరపు రాని దీపావళి పండుగ

● నరకాసురుడిని వధించి సీఎంగా బాధ్యతలు చేపట్టడంతో తెదేపా కేంద్ర కార్యాలయంలో అంబరాన్నంటిన సంబురాలు ● రాష్ట్రానికి పట్టిన పీడ వదలడమే కాకుండా ప్రజా పరిపాలన తిరిగి అధికారంలోకి వచ్చింది ● జగన్ రెడ్డి అరాచక, అవినీతి, విధ్వంసక, నియంత పాలన మాకొద్దని ప్రజా ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టారు ● ప్రజాభీష్ట ప్రకారమే ఎన్డీఏ ప్రభుత్వం నడుస్తుంది ● ఇచ్చిన ప్రతీ వాగ్ధానానికి కట్టుబడి ఉంటాం.. ప్రతీ హామీని నెరవేరుస్తాం ● టీడీపీ సీనియర్ నేతలు వర్ల రామయ్య, టీడీ జనార్ధన్



ముఖ్యమంత్రి పదవి బాధ్యతలు స్వీకరించడంతో పాటు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, రూ.4 వేలకు పెన్షన్ పెంపు, అన్నా క్యాంటీన్లు పునరుద్ధరణ, నైపుణ్య గణన ఫైల్స్పై నారా చంద్రబాబు నాయుడు గారు సంతకం చేసిన శుభసందర్భాన్ని రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు అంబరాన్నంటాయి. ఈ తరుణంలో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో కూడా సందడి వాతావరణం నెలకొంది. తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, టీడీ జనార్ధన్ కార్యకర్తలతో కలిసి బాణాసంచా కాల్చి వారి సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య, టిడి జనార్ధన్ పాల్గొన్నారు.

**నేడు రాష్ట్ర ప్రజలందరికీ మరవురాని దీపావళి పండుగ: వర్ల రామయ్య**

నేడు నరకాసుర వధ జరిగింది. ప్రజాపాలన మొదలైంది. ప్రజలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఏమైతే చెప్పారు ఆ ఐదు ఫైల్స్ పైనే మొదట సంతకాలు పెట్టారు. మెగా డీఎస్సీపై మొదటి సంతకం పెడతానని ఇచ్చిన మాటను నేడు నిలబెట్టుకున్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తామని చెప్పి రద్దు చేశారు. అవ్వాతాతలకు ఇచ్చే రూ.3 వేల పెన్షన్ను రూ.4 వేలకు పెంచుతున్నట్లు మూడవ సంతకం పెట్టారు. అన్న క్యాంటీన్ల పునరుద్ధరణపై నాలుగో సంతకం చేశారు. నైపుణ్య గణనపై ఐదో సంతకం చేసిన మహానుభావుడు నారా చంద్రబాబు గారు. ప్రజలు, పెద్దలు, అధికారుల సమక్షంలో ముఖ్యమంత్రి పదవి బాధ్యతలు స్వీకరించడంతో పాటు ఎన్నికల ప్రచారాల్లో ఇచ్చిన వాగ్ధానాలపై సంతకాలు చేశారు. రాష్ట్రమంతటా బాణాసంచా పేలుస్తూ ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తబరిచారు. నేడు రాష్ట్ర ప్రజలందరికీ మరవురాని దీపావళి పండుగ. ప్రతీ సంవత్సరం వచ్చే దీపావళి కంటే ఈ దీపావళి ఎంతో ప్రత్యేకమైనది. రాష్ట్రానికి పట్టిన పీడ వదలడమే కాకుండా ప్రజా పరిపాలన తిరిగి అధికారంలోకి వచ్చింది. ఈ దీపావళి ఐదు సంవత్సరాలకు ఒకసారి వస్తుంది. ఈ దీపావళి పండుగలు మరెన్నో జరువుకుంటూ చంద్రబాబు నాయకత్వంలో ప్రజా పాలన కొనసాగుతూ ఉండాలని కోరుకుంటున్నాను. రాష్ట్రవ్యాప్తంగా ఈ విజయోత్సవాల్లో పాలుపంచుకున్న ప్రతీ ఒక్కరికీ నా అభినందనలు. ప్రజాస్వామ్యంలో ప్రజలే నిర్దేషకులు. విర్రవీగి ప్రవర్తిస్తే ఒక్క క్షణం కూడా ప్రజలు భరించరు. దీనికి ఉదాహరణ ప్రత్యక్షంగా నేడు మన రాష్ట్రంలో కనపడుతోంది. జగన్ రెడ్డి అరాచక, దుర్మార్గపు, ప్రజాస్వామ్య, రాజ్యాంగ వ్యతిరేక పరిపాలన మాకొద్దని ప్రజలే నిర్దేశించారు. అందుకే ప్రజాప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టారు. అందుకు అనుగుణంగానే ప్రజాభీష్ట ప్రకారం ఎన్డీఏ ప్రభుత్వం నడుస్తుంది అని తెలిపారు.

**ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే చంద్రన్న ధ్యేయం: టిడి జనార్ధన్**

రాష్ట్ర ప్రజలందరూ అరచేతిలో ప్రాణం పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ చీకటి రాజ్యంలో జీవించారు. వాక్ స్వేచ్ఛ, ఫోన్ మాట్లాడే స్వతంత్ర్యం, ఏ క్షణాన ఎవరిని అరెస్ట్ చేస్తారోనన్న భయం, కనీసం నచ్చిన పోస్టును వేరొకరికి ఫార్వర్డ్ చేసుకునే స్వాతంత్ర్యం కూడా మన రాష్ట్రంలో ఉండేది కాదు. కానీ నేడు టన్ను భారం తల మీద నుండి దిగినంత సంతోషంగా రాష్ట్ర ప్రజలున్నారు. స్వేచ్ఛగా, సుఖంగా, సంతోషంగా రాష్ట్రంలో ప్రజలు పండగా చేసుకుంటున్నారు. నియంతలను, అహంకారమున్న వారిని ప్రజలు సహించరనేదానికి మొన్నటి తీర్పే ఉదాహరణ. చరిత్రలో కూడా అహంకారంతో రాజ్యమేలిన వారు కూడా బ్రతికి బట్ట కట్టలేదు. ఒక్క ఛాన్స్ అన్నారు కాబట్టే ప్రజలు 2019లో ఆఖరి ఛాన్స్ ఇచ్చారు. రాజకీయాలకు వీరు పనికి రారు అనేటటువంటి తీర్పును నేడు ప్రజలిచ్చారు. భారతదేశ రాజకీయాల్లో ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చి ఒక ప్రజభుత్వాన్ని ధిక్కరించి మరొక ప్రభుత్వాన్ని తీసుకువచ్చినటువంటి పరిస్థితి ఇదే మొదటిసారి. కులాలకు, మతాలకు, ప్రాంతాలకు, వయస్సుకు అతీతంగా అందరూ ఏకమై ఇచ్చిన తీర్పు ఇది. ప్రజల బాధను అర్థం చేసుకొని వారి మేలు కొరకు ఎన్డీఏ తరవున ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు గారు కొన్ని హామీలనిచ్చారు. అందుకే నిన్న ప్రమాణస్వీకారం చేసి, నేడు సీఎంగా బాధ్యతలు స్వీకరించి, ఐదు ఫైళ్ళై సంతకం చేశారు. పరిశ్రమలు పోయాయి, ఉద్యోగాలు లేకుండా యువతను జగన్ రెడ్డి మోసం చేశారు. అందు కోసమే డీఎస్సీపై చంద్రబాబు మొట్టమొదటి సంతకం చేశారు. ప్రభుత్వ భూములను తాకట్టు పెట్టడంతో పాటు చివరకు సెక్రటేరియట్ను కూడా తాకట్టు పెట్టడం భారతదేశంలో ఎక్కడా జరగలేదు. అన్ని అయిపోయి చివరకు ప్రజల ఆస్తులపై పడి ఒక తప్పుడు చట్టాన్ని తీసుకువచ్చారు. అటువంటి భయంకరమైన చట్టాన్ని రద్దు చేస్తూ రెండో సంతకాన్ని చంద్రబాబు చేశారు. పెన్షన్ పథకాన్ని ప్రారంభించింది ఎన్టీఆర్ గారు. రూ.200 ఉన్న పెన్షన్ను రూ.2 వేలకు పెంచిన ఘనత చంద్రబాబుది. కానీ జగన్ రెడ్డి మాయమాటలు చెప్పి వెయ్యి రూపాయిలు పెంచడానికి ఐదేళ్లు చేశారు. చంద్రబాబు గారు మాత్రం ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్క కలం పోటుతో రూ.3 వేలు ఉన్న పెన్షన్ను రూ.4 వేలుకు పెంచారు. పేదలు, కూలోలు పొట్ట నింపుకునే అన్నా క్యాంటీన్లను దుర్మార్గపు ప్రభుత్వం రద్దు చేసింది. దాన్ని పునఃప్రారంభిస్తున్నట్లు నాలుగో సంతకం చేశారు. ప్రజా సంక్షేమం, రాష్ట్రం అభివృద్ధి పదంలో నడిపించడానికి చంద్రబాబు గారు శంఖారావం పూరించారు. ఈ శుభసందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ నేడు, రేపు, ఎల్లుండు కార్యక్రమాలు చేయబోతున్నారు అని తెలిపారు.

Repco Home Finance
**REPCO హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
గుంటూరు బ్రాంచ్ : డో.నెం. 5-37-217, 1వ అంతస్తు, 4/2వ లేన్, బ్రాడీపేట్, ల్యాండ్ మార్క్, మొహమ్మద్ ఖాన్ అండ్ సన్స్ లేన్ వెనుక, గుంటూరు - 522002
**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారుచే **రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి మరియు సెక్షన్ 13(12) కింద అందించబడిన అధికారాలను అమలు చేస్తున్నప్పుడు భద్రతా ఆసక్తి (అమలు) చట్టం, 2002 యొక్క నియమం 9తో చదవబడిన రుణగ్రహీతను పిలుస్తూ **08-11-2023** తేదీన **డిమాండ్ నోటీసు** జారీ చేసింది: **రుణగ్రహీత: శ్రీ. ఎం. హరి బాబు** - (డిసీజ్డ్) S/o. శ్రీ వెంకటేశ్వర్లు, **సహ-రుణగ్రహీత : శ్రీమతి. M. సుధా రాణి- (డిసీజ్డ్)**, W/o శ్రీ. శ్రీ హరి M.నవీన్ - శ్రీ. M. నవీన్ యొక్క చట్టపరమైన వారసులు శ్రీ హరి బాబు & శ్రీమతి. M. సుధా రాణి S/o M. హరి బాబు ఫ్లాట్ నం.403, 4వ అంతస్తు, శ్రీ వత్స నిలయం 2వ లైన్ వసంతరాయపురం, గుంటూరు- 522,002. M. **తేజశ్రీ** - చట్టపరమైన వారసులైన శ్రీ **M.హరి బాబు & శ్రీమతి M. సుధా రాణి** D/o M.హరి బాబు ఫ్లాట్ నెం.403, 4వ అంతస్తు, శ్రీ వత్స నిలయం 2వ లైన్ వసంతరాయపురం, గుంటూరు - శ్రీమతి మెక్‌కార్తీ యొక్క చట్టపరమైన వారసులు T. శి లక్ష్మి - W/o. శ్రీ J. వెంకటేశ్వరరావు, డోర్ నెం.8-4-56/1, 6వ లైన్ బుచ్చయ్య తోట, గుంటూరు - 522002. **రుణ ఖాతా నెం. 1301870000765 ద్వారా** నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని **రూ. 7,23,630/- 03-11-2023** నుండి తదుపరి వడ్డీ మరియు పేర్కొన్న నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు తిరిగి చెల్లించాలని నోటీసులో కోరడమైనది.

రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైతే, రుణగ్రహీత, సహ-రుణగ్రహీతకు నోటీసు ఇవ్వబడుతుంది మరియు ఈ చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం కింద సంతకం చేసిన వ్యక్తి తనకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నాడని సాధారణంగా పబ్లిక్ పేర్కొన్న నిబంధనలలోని రూల్ 8ని ఈ **జూన్ 10వ తేదీ 2024** నుండి సవరించడం జరిగింది

రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తి మరియు ఆస్తితో ఎలాంటి లావాదేవీలతో వ్యవహరించకూడదని దీని ద్వారా హెచ్చరిస్తున్నారు. **రెప్కో హోం ఫైనాన్స్ లిమిటెడ్** నెం. 5-37-217, 4/2వ లైన్, వంతెన, గుంటూరు -522 002లో **లోన్ ఖాతా నెం. 1301870000765 ద్వారా రూ.8,16,393/-** మొత్తానికి **06-06-2024** నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

మేము సెక్యూరిటైజేషన్ చట్టంలోని సెక్షన్ 13 (8)కి మీ దృష్టిని ఆకర్షిస్తున్నాము, దీని ప్రకారం, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బకాయిలు అన్ని ఖర్చులతో కలిపి ఉంటే, సురక్షిత ఆస్తిని బదిలీ చేయడానికి లేదా విక్రయించడానికి తదుపరి చర్యలు తీసుకోబడవు. సురక్షిత రుణదాత ద్వారా విధించబడే ఛార్జీలు మరియు ఖర్చులు మీరు సురక్షిత ఆస్తిని విక్రయించడానికి లేదా బదిలీ చేయడానికి నిర్ణయించిన తేదీకి ముందు ఎప్పుడైనా టెండర్ చేయబడతాయి.

**ఆస్తి వివరణ: షెడ్యూల్ ఎ** :- గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరులోని మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని వసంతరాయపురం వద్ద అరండల్‌పేట తూర్పు వైపు శ్మశాన వాటిక సంఖ్య 717/1 Asst.No. 45087-01 డోర్ నెం 7-6-252 విస్తీర్ణంలో 570-4/9 చదరపు గజాల స్థలం మరియు దానికి అనుబంధంగా ఉన్న ఇల్లు: తూర్పు: ఎల్లూరి శివ కుమార్ ఆస్తి - 85-10అడుగులు, దక్షిణం: మాదాల చిన్న కొండయ్య ఆస్తి - 59-06 అడుగులు, పశ్చిమం: మామిళ్లపల్లి మాల కొండ రాయుడు ఆస్తి - 86-0 అ॥లు, ఉత్తరం: 40 అడుగుల వెడల్పు గల మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు -59-6 అడుగులు,

**షెడ్యూల్ B** :- 570-4/9 చదరపు గజాల విస్తీర్ణంలో 36 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న సైట్ యొక్క అవిభక్త పేర్కొనబడని మరియు అవిభాజ్యమైన వాటాతో పాటు ఒక సెమీ-ఫినిష్డ్ ఫ్లాట్ బేరింగ్ 1150 చదరపు అడుగుల సాధారణ ప్రాంతాలతో సహా సరిహద్దులు :- తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై,, పశ్చిమం:ఓపెన్ టు స్కై, ఉత్తరం: కామన్ కారిడార్ మరియు ఫ్లాట్ నం. 402.

తేది :10-06-2024 — అధీకృత అధికారి, రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్.,

ఒక విధంగా చెప్పాలంటే భారతదేశ రాజకీయ చరిత్రలో ఓ అరుదైన,విశిష్ట, ప్రత్యేకమైన గొప్ప చరిత్రాత్మిక ఘట్టం ఇప్పుడు ఇక్కడ ఆవిష్కృతమైంది అనే మాట సత్యదూరం కాదు. అదేమంటే భారతదేశానికి తొలి ప్రధాని దివంగత జవహర్ లాల్ నెహ్రు గారి తర్వాత వరుసగా మూడోసారి దేశ ప్రధానిగా నరేంద్ర దామోదర్ దాస్ మోదీ గారు బాధ్యతలు చేపట్టి ఓ నూతన చరిత్ర సృష్టించి మరీ రికార్డుల పుటల్లోకి ఎక్కగలిగాడు ఈయనగారు అనడంలో ఎలాంటి సందేహానికి తావులేదు. అయితే గతంతో పోలిస్తే ఈ మారు బీజేపీ పార్టీకి పూర్తి మెజారిటీ రాని నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటులో కీలకంగా మారిన ఎన్ డి ఏ మిత్ర పక్షాలకు మంత్రివర్గంలో 11 బెర్తులకు

## చరిత్ర సృష్టించిన నరేంద్ర మోడీ

సముచిత ప్రాధాన్యం దక్కినట్లయింది. ఈ సందర్భంగా ప్రధానిగా మరొమారు బాధ్యతలు చేపట్టిన మోదీజీ గారు మాట్లాడుతూ నూతన్ మంత్రివర్గ సహచరులతో కలిసి ప్రగతి పథంలో దేశాన్ని నూతన శిఖరాలకు తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తానని, అనుభవం యువత కలబోతగా కొత్త మంత్రివర్గం అలరారుతుందని, దేశ ప్రజల జీవితాలను మెరుగుపరిచేందుకు నిరంతరం శ్రమిస్తానని, అందుకు శాయశక్తుల కృషి సల్పుతానని, 140 కోట్ల మంది భారతీయులకు మరోసారి సేవ చేయ బోతున్నందుకు చాలా ఆనందంగా ఉందని నరేంద్ర మోదీజీ గారు దేశ ప్రజలను ఉద్దేశించి ఉటంకించడం ఎంతైనా హర్షణీయమైన విషయం. అయితే గతంలో మోదీజీ గారి 2.0 మంత్రి వర్గంలో పనిచేసిన వారిలో 19 మంది కేబినెట్ మంత్రులతో సహ మొత్తం 34 మంది తిరిగి చోటు దక్కించుకోవడం ఒక గొప్ప విశేషం. అయితే ప్రస్తుత మోదీజీ గారి 3.0 టీమ్ లో అత్యంత పిన్న వయస్కులు కింజరాపు రామ్మోహన్ నాయుడు ( టీడీపీ ), మహారాష్ట్ర కు చెందిన రక్షా ఖడ్సే (బీజేపీ ) కాగా, అత్యంత పెద్ద వయస్కుడిగా 70 ఏళ్ల హెచ్ఏఎల్ అధినేత జితిన్ రాం మాంఝీ నిలిచారు. అయితే కీలక శాఖలన్నీ తమ బీజేపీ పార్టీ వైపే పెట్టుకున్న మోదీ గారు అమిత్ షా కు హెూం, రాజ్ నాథ్ కు రక్షణ, నిర్మల సీతారామన్ కు ఆర్థిక, జై శంకర్ కు విదేశాంగం, గడ్కరీ కి రోడ్డు, హైవేలు, వైష్ణవ్ కు ప్రమోషన్, రైల్వే,ఐటి తో సమాచారం, శివ రాజ్ కు ప్రాధాన్యం, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, నడ్డా, ఖట్టర్ లకు రెండేసి ప్రదాన శాఖల బాధ్యతలు, జెడీయూకు పంచాయితీ, జెడీఎస్ కు ఉక్కు, శివ సేనకు ఆయుష్ శాఖలు ప్రతిపాదించారు. ఇక మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విషయానికి వస్తే రామ్మోహన్ నాయుడుకు విమానయానం, కిషన్ రెడ్డికి బొగ్గు, గనుల శాఖ, శ్రీనివాస వర్మకు భారీ పరిశ్రమలు, ఉక్కు (సహాయ), పెమ్మసానికి గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ (సహాయ ), బండి సంజయ్ కు హెూం (సహాయ) హెూదాలు కల్పించారు మన ప్రియతమ భారత ప్రధాని నరేంద్ర మోదీజీ గారు.ఏదిఏమైన అన్నింటికీ మించి మన భారత ప్రధాని నరేంద్ర మోదీజీ మాట్లాడుతూ, తన సహచర మంత్రులకు దశ, నిర్దేశం చేస్తూ ' దేశమే ముందు నా కైనా, మీ కైనా' ఇదే ఏకైక లక్ష్యం కావాలి అని ఉద్బోధించడం తో పాటు 2047 నాటికి మన భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్ది తీరతాం అంటూ తన లక్ష్యాన్ని దేశ ప్రజలను ఉద్దేశించి చాలా సుస్పష్టంగా తెలియజేశారు.ఏమైనా ' పీఎం కిసాన్ ' నిధిపై మోదీజీ తొలి సంతకం చేస్తూ,గత పదేళ్లలో ఆలోచించిన, అమలు చేసిన దానికంటే ఎంతో ఎక్కువగా చేసి చూపించాల్సిన గురుతర బాధ్యత తమ భుజస్కందాలపై ఉందని, ఇదే మా భవిష్యత్ విజన్ అని భారత జాతికి ఈ ప్రత్యేక సందర్భంగా తెలియజేశారు మన మోదీజీ. అందులో భాగంగా మన ఆలోచనల్లో స్పష్టత, చిత్తశుద్ధి పై నమ్మకం ఉండి, ఆ దిశగా కష్టించే స్వభావం మనకు ఉంటే ఇప్పటివరకు ఎవ్వరూ చేరలేని శిఖరాలకు దేశాన్ని తీసుకువెళదాం అని నరేంద్ర మోదీజీ గారు ఎనలేని ఆత్మవిశ్వాసంతో, అపార నమ్మకంతో తన మనస్సు లోని మాటలను నయగర్భంగా యావత్ దేశ ప్రజలందరిని ఉద్దేశించి ఉటంకించారు మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీజీ గారు. అయన మహెూన్నత ఆశయాలు అన్ని కార్యరూపం దాల్చి మన యావత్ కోట్లాది మంది ప్రజానీకానికి మోదీజీ గారు ఒక గొప్ప సుపరిపాలన, జనరంజక పాలనను అందివ్వాలని మనమంతా మనసా, వాచ, కర్మణ,హృదయపూర్వకంగా కోరుకుందాం! జయ జయ హెూ మన భారతదేశ ప్రియతమ ప్రధాని నమో నరేంద్ర మోదీజీ! జైహింద్! హమారా భారత్ మహాన్!

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ : suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# ఇంతకీ జగన్ అసెంబ్లీకి వస్తారా? రారా?

- వైజాగ్లో ప్రమాణ స్వీకారమంటూ జగన్ సహా అంతా హడావిడి
- ఈ ఎన్నికలలో 11 సభ్యులకే పరిమితమైన జగన్ పార్టీ
- శాసనసభలో విపక్ష హెూదా కూడా దక్కని వైసిపీ
- గత సభలో చంద్రబాబును అవమానించిన మంత్రుల పరాజయం
- ఆ జ్ఞాపకాలను గుర్తెరిగి టిడిపి వ్యవహరించే అవకాశం
- ఈ క్రమంలోనే రాజీనామా చేసే యోచనలతో వైసిపి అధినేత



బి. వెంకటరమణ
94407 40015

ఆంధ్రప్రదేశ్ లో కొత్త అసెంబ్లీ ఏర్పడింది. పార్టీల బలాబలాలు మారిపోయాయి. వైఎస్ఆర్సీపీ 151 స్థానాల నుంచి పదకొండు స్థానాలకు పడిపోయింది. ప్రతిపక్ష స్థానం కూడా లేదు. ప్రతిపక్ష నేత ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రతిపక్ష హెూదా ఇవ్వరు. ఈ క్రమంలో ఈ నెల 17వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు జరగనున్నట్టు ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది కూడా అసెంబ్లీలో సీట్లు కూడా చివరి వరుసలో కేటాయించే అవకాశం ఉంది. సీట్లు ఎక్కడ ఉండాలనేది స్పీకర్ ఇష్టం. అయితే గత అసెంబ్లీలో టీడీపీ ఎమ్మెల్యేలు, చంద్రబాబుకు చూపించిన అవమానాలు అన్నీ గుర్తు పెట్టుకుంటామని టీడీపీ చెబుతోంది. అంటే.. వైఎస్ఆర్సీపీ సభ్యులకు గడ్డు పరిస్థితి ఏర్పడుతుందని చెప్పాల్సిన పని లేదు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరిస్థితి ఇప్పుడు అగమ్య గోచరంగా ఉంది. సిద్ధం సిద్ధం మళ్లీ గెలుస్తాం.. సీఎంగా తన ప్రమాణ స్వీకారం వైజాగ్లోనే అని తెగ శపథాలు చేసిన జగన్.. ఇప్పుడు 11 మంది ఎమ్మెల్యేలతో ప్రతిపక్ష హెూదాను కూడా కోల్పోయారు. సరే.. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమే. ఈ ఐదేళ్ల ప్రజల తమ నుంచి ఏం కోరుకుంటున్నారో తెలుసుకుని మళ్లీ అధికారంలోకి వద్దాం అని పార్టీ నేతలతో చెప్పారు జగన్. ఆంధ్రప్రదేశ్ ప్రజలు దారుణంగా ఓడించడంతో జగన్ పూర్తి డిప్రెషన్లోకి వెళ్ళిపోయారు. ఓడిపోయిన తర్వాత మీడియా ముందుకు వచ్చి ఇలాంటివి నాకు కొత్తకాదు.. పోరాటం కంటిన్యూ చేస్తాను అని నాలుగు ముక్కలు చెప్పి వెళ్ళిపోయినప్పటికీ, ఆయనకు ఎమ్మెల్యేగా కొనసాగే ఉద్దేశం లేనట్టు తెలుస్తోంది. తనకు ఎలాగూ జైలు జీవితం తప్పదు కాబట్టి, తాను రాజీనామా చేసి భారతిని పులివెందుల నుంచి గెలిపించుకోవాలని జగన్ భావించారని తెలుస్తోంది. అదేం దరిద్రమోగానీ, జగన్ అనుకున్నవేవీ అనుకున్నట్టు జరగడం లేదు. తాను రాజీనామా చేసి, భారతిని పులివెందుల నుంచి గెలిపించుకోవాలన్న ఆలోచనలో వుండగానే, భారతిని కూడా సీబీఐ అరెస్టు చేసే అవకాశం వున్నట్టు సమాచారం అందడంతో జగన్ రాజీనామా ఆలోచన ప్రస్తుతానికి పెండింగ్లో పెట్టినట్టు తెలుస్తోంది. మొదట భారతిని వివేకా మర్డర్ కేసు నుంచి ఎలా బయట పడేయాలా అనే ఆలోచనలో వున్నట్టు తెలుస్తోంది.భారతి అరెస్టు అనే అంశం తర్వాత, జగన్ని వేధిస్తున్న మరో పాయింట్ ఏమిటంటే, తాను అరెస్టు అయిపోయి, భారతి అరెస్టు అయిపోయి, అవినాష్ రెడ్డి అరెస్టు అయిపోతే... ఇక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి దిక్కెవరనే టెన్షన్లో జగన్ ఉన్నట్టు సమాచారం. గతంలో తాను జైలుకు వెళ్ళినప్పుడు విజయమ్మ, షర్మిల పార్టీని కాపాడారు. ఇప్పుడు ఆ ఇద్దరూ పార్టీకి దూరమైపోయారు. ఇక పార్టీలో వున్నవారికి బాధ్యతలు ఇద్దామా అంటే, అందరూ తనమీద ఆధారపడిన పారసైట్సే తప్ప, తనకు ఉపయోగపడేవాళ్ళు ఎవరూ లేరు.. టైం బాగాలేక అరెస్టుల మీద అరెస్టులు జరిగి కీలకమైన వ్యక్తులందరూ జైల్లో వుంటే పార్టీని ఎలా కాపాడుకోవాలా అని జగన్ టెన్షన్ పడుతున్నట్టు తెలుస్తోంది.ఇక్కడ మరో విషయం ఏంటంటే.. తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగానే ముందుగా ఫోకస్ చేసేది జగన్కు సంబంధించిన కేసులపైనే. ఆల్రెడీ ఈ నెలలోనే జగన్ సీబీఐ కేసులకు సంబంధించి మళ్లీ విచారణ మొదలుకానుంది. అక్రమ ఆస్తుల కేసులో బెయిల్ రద్దు కూడా అయ్యే అవకాశం కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఒకవేళ జగన్ జైలుకి వెళ్తే పార్టీ పరిస్థితి ఏంటి అనే చర్చ పార్టీ నేతల్లో ఆల్రెడీ మొదలైపోయింది.అసెంబ్లీలో తన కుటుంబాన్ని అవమానించినందుకే చంద్రబాబు సవాల్ చేసి బయటకు వచ్చారు. తర్వాత ప్రెస్ మీట్లో కన్నీరు పెట్టుకున్నారు. తమ అధినేతను, వారి కుటుంబాన్ని అంత తీవ్రంగా వేధించిన వారిని టీడీపీ సభ్యులు ఊరుకోరు. చాన్స్ వస్తే అంత కంటే ఎక్కువగా చేస్తారు. అదే వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఇబ్బందికరంగా ఉంటుందన్న అభిప్రాయం ఉంది. కుప్పం మున్సిపాలిటీలో వైసీపీ గెలిచినప్పుడు జగన్మోహన్ రెడ్డి.. చంద్రబాబు మొహం చూపిస్తారా అంటూ సెటైర్లు వేశారు. ఇప్పుడు ప్రతిపక్ష హెూదా కూడా లేకుండా జగన్ సభకు వస్తే.. మిగతా టీడీపీ నేతలంతా అలాంటి మాటలే మాట్లాడే అవకాశం ఉంది.ఇక జగన్మోహన్ రెడ్డి రాజకీయంగా ఆగర్భ శత్రువుగా భావించే రఘురామకృష్ణరాజు ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆయన కూడా సభకు వస్తారు. ఆయనకు స్పీకర్ పదవి ఇస్తారా లేదా అన్నదానిపై స్పష్టత లేదు. స్పీకర్ పదవి ఇస్తే జగన్ ఆయనను ఫేస్ చేయడం మరింత ఇబ్బందికరం. స్పీకర్ సార్ అంటూ ప్రసంగిచాల్సి ఉంటుంది. సీఎం జగన్ మనస్తత్వానికి అది సాధ్యం కాదు. ఒక వేళ ఎమ్మెల్యేగా ఉన్నా పదకొండు మంది ఎమ్మెల్యేలతో కలిసి సభలో కూర్చుంటే ఆయన చేసే వెటకారాల్ని భరించడం కష్టం. అందుకే ఇప్పటి వరకూ జగన్ అసెంబ్లీకి ఖచ్చితంగా వెళ్తారన్నప్రకటన రాలేదు. అలాగని వెళ్లరని కూడా చెప్పడం లేదు. కానీ తమ శాసనసభాపక్ష నేతను కూడా ఎంపిక చేసుకోకపోవడంతో..ఎమ్మెల్యేలు అందరూ అసెంబ్లీని బాయ్ కాట్ చేస్తారన్న అనుమానాలు కూడా వస్తున్నాయి. గతంలో జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీని బహిష్కరించిన చరిత్ర ఉంది. 2019లో ఎన్నికకు ప్రిపరేషన్ అయ్యేందుకు పాదయాత్ర చేశారు. ఆ పాదయాత్ర ప్రారంభించే ముందు ఆయన అసెంబ్లీని బాయ్ కాట్ చేశారు. తాను మాత్రమే కాదు.. తమ పార్టీ ఎమ్మెల్యేలు ఎవరూ అసెంబ్లీకి వెళ్లాల్సిన అవసరం లేదని తేల్చారు. తమ పార్టీ ఎమ్మెల్యేలను లాక్కున్నందుకు నిరసన అని చెప్పారు. ఈ సారి కూడా అలాంటి నిర్ణయం తీసుకోవచ్చని.. అంటున్నారు. అయితే ప్రమాణ స్వీకారానికి అయినా వెళ్తారా లేదా అన్నది సస్పెన్స్ గా మారింది. ఈక్రమంలోనే గతంలో జగన్ జైలు పాలైనప్పుడు పార్టీని తన కంట్రోల్లో పెట్టుకుని నేతల్లో ధైర్యాన్ని నింపుతూ ముందుకు నడిపించింది ఆయన సోదరి వైఎస్ షర్మిళ. మరి ఇప్పుడు జగన్ జైలుకి వెళ్తే పార్టీని మునుపటిలా నడిపేందుకు షర్మిళ కూడా లేదు. తల్లి విజయమ్మ కూడా తన మద్దతు షర్మిళకే అని చెప్పకనే చెప్పారు. మరి పార్టీ పగ్గాలు ఎవరికి వెళ్తాయి అంటే.. కచ్చితంగా జగన్ భార్య భారతి రెడ్డికే ఇవ్వాల్సి వస్తుంది. జగన్ తన ఇంట్లో వారికి కాకుండా పార్టీలోని ఏ సీనియర్ నేతకు పగ్గాలు ఇవ్వాలని చూసినా ఇతర నేతలు ఒప్పుకునే పరిస్థితి లేదు.పోనీ భారతి రెడ్డికి పార్టీ పగ్గాలు ఇవ్వాలంటే ఆమె మాట పార్టీలో వినేవారు తక్కువ మందే ఉన్నారు. ఎమ్మెల్యేగానో ఎంపీగానో గెలిచి భారతి రెడ్డి పార్టీ పగ్గాలు చేపడితే బహుశా ఆమె మాట వినే ఆస్కారం ఉంది. కానీ ఇప్పుడు భారతి ఏ పదవిలో గెలవలన్నా ఉప ఎన్నిక జరగాలి. ఇప్పుడు ఉప ఎన్నిక జరిగే పరిస్థితి లేదు. కాబట్టి జగన్ తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పులివెందులలో ఉప ఎన్నిక జరిగేలా చేసి తన స్థానంలో భారతిని నిలబెట్టి గెలిపించే అవకాశాలు ఉన్నట్లు చర్చలు జరుగుతున్నాయి.

# బాబుగారి పరిపాలన హైటేక్ గానే ఉండాలి

- ఐదేళ్ల అరాచకత్వానికి ముగింపు పలికిన జనం
- ఈ పాలనలో దొంగబాబాల గుట్టురట్టు కావాలి
- ప్రజల అమాయకత్వాన్ని, జ్ఞానాన్నిఆసరా చేసుకుంటున్న బాబాలు
- ప్రభుత్వ ఆస్తులను అప్పనంగా లాగేసుకుంటున్న వైనాలు
- గత ప్రభుత్వంలో ఫిర్యాదులు ఎన్నిచ్చినా పట్టని అధికారులు
- సత్వర చర్యలకు చంద్రబాబు ఉపక్రమించాల్సిన అవసరం ఉంది



నార్నెవెంకటసుబ్బయ్య
9290617819

ఐదుసంవత్సరాల అరాచకత్వానికి ,అప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగాపోరాడి నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణంచేసిన చంద్రబాబు గారు , లౌకికవాదాన్ని కాపాడేవిధంగా ,దొంగబాబాల గుట్టురట్టు చేసేవిధంగా ముందుకుపోగలరని అశిద్దాం. నారా చంద్రబాబు నాయుడు గారు 2001 లో ముఖ్యమంత్రిగా పనిచేసినపుడు ,జన్మభూమిలో మూఢనమ్మకాల నిర్మూలనను చేరుస్తానని ప్రకటించాడు . అపుడు హేతువాదులుగా చాలా సంతోషించాము . ఆప్రకటనను అమలుపరచాలని కొరుతున్నాము.ఈరోజు రాష్ట్రంలో దొంగబాబాలు ప్రజల అమాయకత్వాన్ని , జ్ఞానాన్ని ఆసరాచేసుకొని , ప్రభుత్వభూములు ఆక్రమిస్తూ ఆశ్రమాలపేరుతో రకరకాలుగా మోసంచేస్తున్నారు.అరికట్టవలసిన అధికారులు బాబాలకు కాపలాకాస్తున్నారు.నెల్లూరు జిల్లా గుడ్లూరుమండలం చేవూరు చెరువు పొరంబోకును ,అటవీభూమిని రామదూత అనిఒకదొంగస్వామి 25 సంవత్సరాలుగా మోసంచేస్తున్నాడు .మూడున్నర సంవత్సరాలక్రితం ప్రిన్సిపల్ సెక్రటరి ఉషారాణి గారు , అక్రమణభూమిని స్వాధీనంచేసుకొవాలని ఆదేశం ఇచ్చినా ఇంతవరకు అతీగతిలేదు. ఆశ్రమనిర్వాహకులు , జిల్లారెవెన్యూ అధికారులు కుమ్మక్కై కొట్లాదిరూపాయల ప్రభుత్వభూమిని దొంగస్వామికి దారాదత్తం చేసేందుకు చూస్తున్నారు .తక్షణేమే ప్రిన్సిపల్ సెక్రటరి అదేశాలు అమలుపరచాలి.తిరపతి జిల్లాలో కల్కి అనేదొంగస్వామి , వరదయ్యపాలెం మండలం బత్తుల వల్లమ్ గ్రామానికిచెందిన దళితులభూమి ముదుఎకరాల డెబ్బైనాలుగు సెంట్ల భూమిఆక్రమించి ఆశ్రమము కట్టాడు . 16 సంవత్సరాలక్రితం అధికారులజ్యోక్యంతో కల్కి హైకోర్టుకి వెళ్ళగా , హైకోర్టు 10/1/2024 నాడు కల్కి పిటిషన్ కొట్టేసింది. అయితే వెంటనె జిల్లాకలెక్టరు దళితులభూమి దళితులకు స్వాధీనం చెయ్యకుండా నాటకాలు ఆడుతున్నాడు. వెంటనె దళితులభూములను దళితులకు స్వాధీన పరచాలి.నిన్నటిదాకా జగన్ కి జైకొట్టిన స్వరూపానందస్వామి , ఇపుడు అమరావతిలో భూములు కొట్టేసేందుకు చంద్రబాబుకు జైకొడుతున్నాడు. విశాఖదగ్గర 2021 లో జగన్ ప్రభుత్వము జీఓ నంబరు 48 తో షుమారు 150 కోట్లు విలువచేసే భూమిని చదునుచేసి , రొడ్డువేసి స్వరూపానందకు అప్పణంగా ఇచ్చింది . ఇదే స్వరూపనంద గతంలో చంద్రబాబుని తీవ్రంగావిమర్శించాడు. 2014 సంవత్సరములో వర్షాలు పడలేదని , అందుకుకారణం చంద్రబాబు ప్రమాణంచేసిన ముహూర్తం మంచిదికాదని , అలాగె 2019 సంవత్సరములో చంద్రబాబు ఓడిపోవటానికికారణం , రోడ్లు వెడల్పుచేసే పనుల్లో రోడ్డుకడ్డంగాఉన్న గుళ్లను పడకొట్టినందుకే ఓడిపోయాడని రాజ్యాంగబద్ధంగా ఎన్నికకాబడ్డ ఒక ముఖ్యమంత్రిని అవమానించాడు.అదేస్వరూపానంద ఈరోజు పొగుడుతున్నాడు . 2021 సంవత్సరం స్వరూపానందకు ఇచ్చిన భూమికి సంబందించిన జీఓ 48 ని కొత్త ప్రభుత్వ రద్దుచేయాలి. ఇంకాచాలా మంది స్వాములు ఇలాగె ప్రభుత్వభూములు ఆక్రమించి ఆశ్రమాలపేరుతో మోసంచేస్తున్నారు . చంద్రబాబు గతంలో ఒక వివాదస్పద స్వామి జగ్గి బాబాను రాష్ట్రానికి తీసుకిచ్చి రెండుమూడు రొజులు డాన్సు వేశారు.ఈబాబామీద చాలా అరోపణలున్నాయి.అలాగె హైటెక్ ముఖ్యమంత్రిగా పేరుతెచ్చుకున్న చంద్రబాబుగారు మాతా అమృతానందమయి ట్రష్టువారికి అమరావతిలో 200 ఎకరాల భూమిని ఇచ్చారు .కేరళ రాష్ట్రంలో ఈమెమీద ఎన్నొకేసులున్నాయి . దేశంలొ సైన్సు ను ప్రోత్సహించే సంస్థలు ఎన్నోవున్నాయి.వాటికి ఇలాంటి భూములుఇస్తే సైన్సు ను ప్రోత్సహించినట్లు ఉంటుంది. తరువాత ప్రభుత్వ అధికారులు బదిలీలుజరిగినపుడు , వారికార్యాలయాలకు వాస్తు బాగాలేదన్న పేరుతొ లక్షలు లక్షలు ప్రజాదనం దుర్వినియాగం చేస్తున్నారు .దానిని అరికట్టాలి.ప్రతిప్రభుత్వకార్యాలయాలలోను దేవునిబొమ్మలు , మతపరమైన చిహ్నాలుపెట్టి వారంవారం కొన్నిచోట్ల పూజలు కూడాచేస్తున్నారు. ఇదిపూర్తిగా రాజ్యంగవ్యతిరేకం .మతమూ , దేవుడూ వ్యక్తిగతంగానే ఉంచుకొవాలి. వారివారి ఇళ్లలో మాత్రమే ఇలాంటివి చేసుకోవాలి . ప్రభుత్వకార్యాలయాలలో నిషేధించాలి.హైటెక్ ముఖ్యమంత్రిగా పేరుతెచ్చుకున్న చంద్రబాబు నాయుడు గారు తన ప్రభుత్వకార్యక్రమాలలోకూడా , ఆధునికతకు , శాస్త్రీయ పంథాకు , శాస్త్రీయ అలోచనకు , మరీముఖ్యంగా రాజ్యాంగములోని అర్టికల్ 51 ఏ (హెచ్ )లోవ్రాసుకున్న సూత్రాలకు అనcగా ప్రశ్నించేతత్వము , శాస్త్రీయ అలోచన , మానవవాదం పెంచటం ప్రతిపౌరుని బాధ్యత అన్న సుత్రాలను పెంచేవిధంగా పాలనఉండాలని ప్రజలు కోరుతున్నారు .

# అఘోరిస్తున్న విశ్వవిద్యాలయాలకు అడ్మిషన్లు రెండు సార్లు

- అశాంతి, అలజడులు, సుదీర్ఘ పోరాటాలకు నిలయంగా మారుతున్న తీరు
- బోధన, పరిశోధన, క్రమశిక్షణ మెరుగుపడాలంటే అధ్యాపకుల నియామకం తప్పని సరి
- ఆర్థిక వనరుల కేటాయింపు, పరిశోధన ప్రగతికి మార్గాలు అన్వేషించేది ఎన్నడు
- ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు అధికారులు పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు
- ఈ కారణంగానే అనేక సీట్లు భర్తీ కాకుండా పోతున్న వైనాలు




డా. యం. సురేష్ బాబు
9989988912

**(నిన్నటి సంచిక తరువాయి)**

ఈ సంక్షోభం ఇక్కడితో ఆగదు, అజ్ఞాన సమాజం లో వికృత రూపాలు తో సామాజిక సంక్షోభం రాబోతున్నది. ఇప్పుడైనా ప్రభుత్వ సలహాదారులు, విద్యా రంగంలో నిష్ణాతులు, మేధావులు, ఉపాధ్యాయులు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులకు మంచి జీతాలు ఇచ్చి పర్యవేక్షణ ఏర్పాటు చేసి విలువలు తో కూడిన విద్య ప్రమాణాలు ను తీసుకొని రావాలి. విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలు లేవు అధ్యాపకులకు బోధనా సామర్థ్యాలు అంతకంటే లేవు. యాభై సంవత్సరాలు ముందు వెలసిన విశ్వవిద్యాలయాల్లో అకడమిక్ స్టాఫ్ కాలేజీ లు మూతపడి దశాబ్దం అవుతుంది. రిఫ్రెషర్ కోర్సులు, ఓరియెంటేషన్, స్టాఫ్ డెవెలప్మెంట్ కోర్సులు అన్నీ అనీత విద్య లాగా టీవీలు, కంప్యూటర్లలో బోధిస్తున్నారు. . విద్యాలయాలంటే బిల్డింగులు స్థలాలు కాదు, అధ్యాపకులు లేకుండా విశ్వవిద్యాలయాలు ఎలా నడుపుతారో బోధ పట్టం లేదు. పరీక్షలు సకాలంలో జరపరు, ఫలితాలు వెల్లడించరు, పిహెచ్డి వైవా జరపరు. పరిస్థితి ఇలా ఉంటే మరో రెండు సంవత్సరాలలో విశ్వవిద్యాలయాలను శాశ్వితంగా మూసివేయడం ఖాయమని పిస్తుంది. కాషాయీకరణ, వ్యాపారీకరణ, కేంద్రీకరణ ప్రధానంగా సమాన విద్యావకాశాలు లేని నూతన విద్యా విధానం ప్రవేశపెట్టారు. నాలెడ్జ్ సొసైటీలలో ఉన్నత విద్యా వ్యవస్థలో విద్యా పరిశోధన అంతర్భాగమని వాస్తవాన్ని సరిగ్గా అంగీకరించింది. ఎప్పటికప్పుడు పరిశోధన తాజా జ్ఞానం యొక్క కొత్త రంగాన్ని అర్థం చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది, ఇది బోధనకు ప్రయోజనం చేకూరుస్తుంది. విద్య యొక్క ఉద్దేశ్యం "పూర్తి మానవ సామర్థ్యాన్ని సాధించడం, సమానమైన న్యాయమైన సమాజాన్ని అభివృద్ధి చేయడం" అని విద్యా విధానంలో పేర్కొన్నప్పటికీ, గ్రామీణ భారతదేశంలోని అట్టడుగున ఉన్న మెజారిటీ అవసరాలు తీర్చడంలో అది విఫలమైంది, వారు అనేక విధాలుగా పౌరులుగా కాకుండా సబ్జెక్టుగా మార్చబడ్డారు. పరిశోధన ప్రజా జోక్యాల ద్వారా వివిధ సామాజిక-ఆర్థిక సమస్యలకు పరిష్కారాలను కనుగొనడమే కాకుండా వినూత్న ఆలోచనలు సమాజాలు ఆర్థిక వ్యవస్థలను బహిర్గతం చేస్తుంది. అంతే కాకుండా, పరిశోధన సైన్స్, టెక్నాలజీ ప్రతి ఇతర రంగంలో ఆవిష్కరణలు తెస్తుంది. వాస్తవానికి, పరిశోధన నిధులు సంస్థాగతీకరించడం ద్వారా నూతన విద్యా విధానం యొక్క పది అంచనాలలో ఉన్నత విద్యా వ్యవస్థలో పరిశోధనను ప్రోత్సహించడం ఒకటి, ఇది ఒక క్లిష్టమైన అవసరం. వాస్తవానికి, విద్యా విధానం ప్రత్యేకించి విద్యాసంబంధ పరిశోధనలకు ఆర్థిక సహాయం చేయడంలో నిబద్ధత లేదు. కళ, భాష, సంస్కృతి, సమాజం, ఆర్థిక వ్యవస్థ, సమాజం, పర్యావరణం ఇతర విషయాలలో పరిశోధనలు చేపట్టడానికి తగిన ప్రజా సంస్థాగత నిధులు లేకపోవడంతో ఇది విఫలమైంది. అదే సమయంలో, స్పేస్, సైన్స్ టెక్నాలజీ రంగంలో కొన్ని మినహాయింపులు ఉండవచ్చు, అవి ప్రత్యేక ప్రయోజన సంస్థలు ప్రైవేట్ పారిశ్రామిక సంస్థల నుండి గొప్ప ఆర్థిక సహాయాన్ని ఆకర్షించాయి. జాతీయ విద్యా విధానం 2020 అనేది విద్యా వ్యవస్థలో గణనీయమైన నిర్మాణాత్మక మార్పులను సిఫార్సు చేసే ఒక లేయర్డ్ డాక్యుమెంట్, ఇది విద్య ద్వారా తిరిగి పొందగలిగే గత అద్భుతమైన భారతదేశం యొక్క నిర్మిత కల్పనలలో మునిగిపోతుంది. ప్రాథమిక విద్య కోసం ఆలోచనలు, మరియు మొత్తంగా పట్టణ మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలకు మార్గదర్శక నక్షత్రం వలె పనిచేస్తుంది. కానీ ఉద్దేశపూర్వకంగా లేదా కమిటీ సభ్యుల పరిమిత అవగాహనతో, నూతన విద్య విధానం సమకాలీన గ్రామీణ భారతదేశం యొక్క సంక్లిష్టతను విస్మరించింది, ఇది దాని ఆర్థిక వ్యవస్థ యొక్క తీవ్ర క్షీణత, విస్తారమైన బాధల రూపాలు పౌరులలో ఎక్కువ మంది పేదరికం ద్వారా గుర్తించబడింది. ఎన్ఈపి "యాక్సెస్, పార్టిసిపేషన్ లెర్నింగ్ రిజల్ట్స్ బ్రిడ్జ్ గ్యాప్లు" అని పేర్కొన్నప్పటికీ, నాణ్యత లేని విద్య గ్రామీణ పౌరుల జీవితాలను దెబ్బతీస్తుందనే వాస్తవాన్ని ఇది విస్మరించింది. నాణ్యమైన విద్యలో సమానత్వం తో కూడిన విద్యావకాశాల సమానత్వాన్ని పెంపొందించే ఆలోచన నిమగ్నమవ్వడాన్ని విస్మరిస్తూ, పెరుగుతున్న పాఠశాల భేదాన్ని పరిష్కరించడంలో విద్య విధానం విఫలమైంది, దీనిలో ప్రభుత్వ పాఠశాలలు ఇప్పుడు ప్రధానంగా వెనుకబడిన కులాలు, షెడ్యూల్, ఆదివాసీ సమూహాల పిల్లలు చదువుతున్నారు, అయితే ప్రైవేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు బలోపేతం చేయకుండా ఏడాదంతా ప్రవేశాలు పెట్టినా లాభం లేదని గ్రహించాలి.

# ప"వన్ స్టార్" రాజకీయ కెరటం

సునామీ ఎదురుగా వస్తే ఎలాగ కనపడుతుందో... తుఫానే తలుపులు తడితే ఎలాగ వినపడుతుందో... ఎవ్వరికైనా తెలుసా అంటూ జల్సా సినిమా లో పవన్ కళ్యాణ్ క్యారెక్టర్ గురించి ప్రఖ్యాత సినీ రచయిత పద్మశ్రీ సిరివెన్నెల సీతారామశాస్త్రి గారి అక్షరాలవెన్నెల ఇది.మరి నిజజీవితంలో పవన్ ఇలాంటి వ్యక్తే అని మూడుసార్లు వరుసగా ఈ దేశ ప్రధానమంత్రి గా గెలిచిన నరేంద్రమోడీ కితాబిచ్చారు.కానీ పవన్ కళ్యాణ్ నిజ జీవిత ప్రయాణం ఊహించని ఎన్నో మలుపులతో, ఎదురుదెబ్బలతో,అవమానాలతో మరియు అసాధారణ విజయాలతో ముడిపడి వుంది.తనకు ఏమాత్రం ఇష్టం లేకున్నా అన్నావదిన ల కోసం సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి, అకుంఠిత దీక్ష,పట్టుదలతో తన మార్క్ చూపించాడు.సామాజిక స్పృహతో కూడిన పాటలతో పాటు,ఎంటర్ టైన్మెంట్ అందించాడు.రెండు దశాబ్దాలుగా భారతదేశంలో ఆయనకున్న క్రేజ్ ఇప్పటికీ ఏ సినీహీరో కు లేదనే విషయాన్ని స్వయంగా తన అన్న మెగాస్టార్ పద్మవిభూషణ్ చిరంజీవే ఎన్నో సినీ వేదికలపై చెబుతుంటారు.పవన్ నటించిన తొలిప్రేమ, ఖుషీ, గబ్బర్ సింగ్, అత్తారింటికి దారేది వంటి చిత్రాలు ఇప్పటికీ యువతరాన్ని ఉర్రూతలూగిస్తుంటాయి.ప్రాంతాలకు, భాషలకు అతీతంగా తమిళ సూపర్ స్టార్ విజయ్, బాలీవుడ్ స్టార్ అమీర్ ఖాన్ వంటి పెద్ద సినీ స్టార్స్ కు పవన్ కళ్యాణే పవర్ ఫుల్ స్టార్.పెద్దగా అసాధారణ సినీ నైపుణ్యాలు,కళలు లేని పవన్ కు ఎందుకింత క్రేజ్ అంటే...అతని నిజాయితీ,పేద ప్రజలపై ప్రేమ మరియు సేవాభావం.సామాన్య బడుగు, బలహీన ప్రజల జీవన బ్రతుకు చిత్రాలు మార్చాలని అతను పడే తాపత్రయం.తను సంపాదించే కోట్ల రూపాయల లగ్జరీ జీవితాన్ని వదులుకొని పేద ప్రజల న్యాయం కోసం మండుటెండలో నడిరోడ్డుపై నడుస్తుంటాడు లక్షలమంది సామాన్య జన సైన్యంతో...జనసేనతో..!!సినీనటుడు గా నెంబర్ వన్ పొజిషన్ లో వున్నప్పుడే తన సౌకర్యవంతమైన జీవితం వదిలేసి రాజకీయంలోకి రావాలన్న తన అభిమానుల కోరిక మేరకు 25సంవత్సరాల విజన్ తో 2014 లో జనసేన పార్టీ ని స్థాపించారు.తెలంగాణ అమర వీరుల స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్ కు స్పెషల్ స్టేటస్ కోసం ఎన్ డి ఎ కూటమికి మద్దతు ఇస్తూనే పోరాటం చేశారు.జనంలో వుంటూ జనసేనాని గా ఒంటరిగానే జనంకోసం,జనం తరపున నిలబడ్డాడు.లెఫ్ట్, రైట్ అనే సిద్దాంతాల మధ్య నలిగిపోకుండా ఎలాంటి అధికారం ఆశించకుండా అందరివాడు గా వున్నాడు.అప్పుడే అందరు నిలకడ లేదంటూ, రాజకీయం రాదంటూ విమర్శలు గుప్పించారు.2019 సార్వత్రిక ఎన్నికల్లో ఎవ్వరితో పొత్తు పెట్టుకోకుండానే ఒంటరిగానే పోటీపడ్డాడు.ఆ ఎన్నికల్లో అనుకోని పరిణామాల మధ్య జనసేన పార్టీ ఘోర అపజయం పొందింది.గాజువాక మరియు భీమవరం రెండు అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసిన పవన్ కూడా ఓటమిపాలయ్యాడు.జనసేన కేవలం ఒకే ఒక సీటు గెలిచింది.ఎంతో నిస్వార్థంగా ప్రజల కోసం పనిచేసిన కూడా ప్రజల మద్దతు తనకు లభించక పోవడం కొంత వరకు తనను బాధపెట్టిన నిరుత్సాహ పడకుండా మళ్ళీ సాధారణ ప్రజా సమస్యల పరిష్కారం కోసం దేశభక్తి తో ప్రజల మధ్యే వున్నాడు.తన పార్టీ క్యాడర్ ను పెంచుకున్నాడు.తన సినిమాల వల్ల వచ్చే తన సొంత డబ్బుతో రైతులకు ఆర్థిక సాయం చేశాడు.పార్టీ నడిపాడు.ముగ్గురు పెళ్ళాలంటూ, రెండు చోట్ల ఓడిపోయావంటూ తన రాజకీయ ప్రత్యర్థులు ఎన్నిసార్లు అవమానకరంగా మాట్లాడినా కొన్ని సార్లు బలమైన మౌనంతో... కొన్నిసార్లు పదునైనా మాటలతో పవన్ వాళ్ళకి జవాబిచ్చాడు.అందరం కలిసి ప్రజల బ్రతుకుల్ని మారుద్దామని, వ్యక్తిగత విమర్శలను మానుకోవాలని పిలుపునిచ్చాడు.

గాంధీజీ, వివేకానంద, అంబేద్కర్ ,చేగువేరా,భగత్ సింగ్ వంటి విభిన్న మహెూన్నత వ్యక్తిత్వం కలిగిన మహానుభావులని ఆదర్శంగా తీసుకుని అడుగెలిసిన పవన్ కు ఈ దశాబ్ద కాలంలో తనను అభిమానించే వారి సంఖ్య పెరుగుతూ వచ్చింది సినీ, రాజకీయాలకతీతంగా.లక్షల్లో యువత మనదేశానికి పవన్ లాంటి నేతలు అసెంబ్లీ, పార్లమెంట్ లో వుండాలని ఆశించారు.ఈ సారి 2024 సార్వత్రిక ఎన్నికల్లో పవన్ కొంచెం లౌక్యం తో ఆలోచించి తెలుగు దేశం మరియు భాజపా తో కలిసి వైసిపి పై రాజకీయ యుద్ధం ప్రకటించారు.పవన్ కళ్యాణ్ అను నేను..అనే ప్రమాణం పవన్ నోటినుండి ఎప్పుడోస్తుంది అని వేచివున్న లక్షల మంది ప్రజలు ఈసారి ఆ అవకాశాన్ని వదలకుండా పోటీచేసిన 21 అసెంబ్లీ స్థానాల్లో మరియు 2 లోక్ సభ స్థానాల్లో వందశాతం విజయం అందించారు.ఇప్పుడు ఇది దేశ రాజకీయాల్లో సంచలనమయ్యింది.పవన్ సృష్టించిన తుఫాన్ లో నవోదయం ఆంధ్రప్రదేశ్ లో వికసించింది.ప్రజారాజ్యం పార్టీ తో ప్రజలకు సేవచేయాలనుకున్న తన అన్న చిరంజీవి కలను జనసేనతో పవన్ నిజం చేశాడు.సినిమాల్లోనూ,రాజకీయంలో ను అన్నను మించిన తమ్ముడంటూ ఎగతాళి చేసిన వారిముందే ఎదిగాడు.ఎవరెస్ట్ స్థాయి పొందాడు.తన అన్న పాదాలకు నమస్కరించి, వ్యక్తిత్వ వికాసపు శిఖరంగా అందరి మనస్సుల్లో నిలిచి తనఅన్నను గెలిపించి శ్రీరామునిగా నిలిపాడు.ద్వేషపు రాజకీయాలు కాకుండా అందరం కలిసి దేశంలో పేదరికం లేకుండా పాలన చేద్దామని అసెంబ్లీ లోకి అడుగు పెడుతున్నాడు.సాధారణ ప్రజల బ్రతుకుల మార్పు ఆశల బాధ్యతలు మోస్తూ పవన్ ఇంకా భవిష్యత్ లో ఆదర్శ నేతగా ఎదగాలి.నవతరం నిజాయితీ తో కూడిన పవన్ లాంటి వాళ్ళను చూసి రాజకీయాల్లోకి రావాలన్న లోక్ సత్తా అధినేత జయప్రకాశ్ నారాయణ కోరికలు ఫలించాలి.నేను పిడికెడు మట్టే కావొచ్చు.కానీ పిడికిలి ఎత్తితే ఓ దేశ జెండా కు వున్న పొగరుందంటూ శేషేంద్ర శర్మ కవితతో,ఇల్లేమో దూరం..గతుకుల రొడ్డు... చిమ్మ చీకటి..అయినా గుండెల్లో ధైర్యం వుందంటూ తిలక్ కవితతో పవన్ ప్రస్థానం కొన్ని దశాబ్దాలు కొన్నితరాలను స్ఫూర్తితో నింపుతుంది.

ఫిజిక్స్ అరుణ్ కుమాం 9394749536



# తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో జపాన్ రాయబారి భేటీ

● ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన సుజుకి హిరోషి
● తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలపై ఇద్దరి మధ్య చర్చ
● ఎక్స్ వేదికగా ట్వీట్ చేసిన రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జపాన్ రాయబారి సుజుకి హిరోషి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలు, ప్రభుత్వ ప్రాధాన్యతారంగాలు, ఉపాధి కల్పన తదితర అంశాలపై వారి మధ్య చర్చ జరిగింది.
ఇందుకు సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. జపాన్ రాయబారి మర్యాదపూర్వకంగా తనను కలిసినట్లు పేర్కొన్నారు. అంతకుముందు, తెలంగాణ కమ్మ సామాజికవర్గం ప్రతినిధులు సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. కమ్మ కార్పోరేషన్ ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే, తమ సామాజికవర్గ సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రం ఇచ్చారు. కమ్మ సామాజిక వర్గ ప్రతినిధుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృ‌ష్టి సారిస్తుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.



# 4 రోజుల్లో 4 ఉగ్రదాడులు

● జమ్మూ-కశ్మీర్ పరిస్థితులపై ప్రధాని మోడీ సమీక్ష ● భద్రతా బలగాల ఆపరేషన్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతం ● ఒక సీఆర్పీఎఫ్ జవాన్ అమరుడైనట్టు అధికారులు వెల్లడి ● ఉగ్ర నిరోధక సామర్థ్యాలను పూర్తిస్థాయిలో రంగంలోకి దిగాలి ● భద్రతా దళాల అధికారులకు ప్రధాని ఆదేశాలు

న్యూఢిల్లీ : జమ్మూ-కశ్మీర్ లో వరుస ఉగ్ర ఘటనలు కలకలం సృ‌ష్టిస్తున్నాయి. ఇటీవల నాలుగు రోజుల వ్యవధిలో నాలుగు దాడులు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలోనే జమ్మూ-కశ్మీర్లోని భద్రత పరిస్థితులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం సమీక్షించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, జాతీయ భద్రత సలహాదారు అజిత్ డోభాల్, జమ్మూ-కశ్మీర్ ఎల్జీ మనోజ్సిన్హాలతో మాట్లాడారు. స్థానికంగా భద్రత పరిస్థితులు, ఉగ్ర వ్యతిరేక కార్యకలాపాల గురించి వారు ప్రధానికి వివరించారు. ఈ క్రమంలోనే ఉగ్ర నిరోధక సామర్థ్యాలను పూర్తిస్థాయిలో రంగంలోకి దించాలని ప్రధాని ఆదేశించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. యాత్రికులే లక్ష్యంగా ఇటీవల జమ్మూ-కశ్మీర్లోని పర్యటక బస్సుపై ఉగ్రవాదులు జరిపిన దాడిలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. మంగళవారం సాయంత్రం కతువా జిల్లాలోని హీరానగర్ సెక్టార్లో ఒక ఇంటిపై దాడి జరిగింది.
ఈ క్రమంలోనే భద్రతా బలగాలు చేపట్టిన ఆపరేషన్లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. ఒక సీఆర్పీఎఫ్ జవాన్ అమరుడైనట్లు అధికారులు తెలిపారు. దోడా జిల్లాలోని భదర్వా-పఠాన్కోట్ రహదారి సమీపంలోని ఒక చెక్పోస్టుపై మంగళవారం జరిగిన దాడిలో.. రాష్ట్రీయ రైఫిల్స్కు చెందిన ఐదుగురు సిబ్బంది, ఒక పోలీసు అధికారి గాయపడ్డారు. ఇదే జిల్లాలోని మరో ఘటనలో ఒక పోలీసు అధికారి గాయాలపాలయ్యారు. జమ్మూ-కశ్మీర్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు పాకిస్థాన్ కుయుక్తులు పన్నుతోందని డీజీపీ ఆర్ఆర్ స్వైన్ ఆరోపించారు. శత్రుమూకలకు బుద్ధి చెప్పేందుకు బలగాలు సంసిద్ధంగా ఉన్నాయని స్పష్టంచేశారు. ఉగ్రవాదానికి మద్దతిచ్చేవారు పశ్చాత్తాపపడతారని.. పాకిస్థానీ ఉగ్రవాదుల మాదిరి కాకుండా.. వారికి ఇక్కడ కుటుంబాలు, స్థలాలు, ఉద్యోగాలు ఉన్నాయని శత్రువు ఏజెంట్లను ఉద్దేశించి హెచ్చరించారు. రియాసీ జిల్లాలో భద్రత పరిస్థితులపై డీజీపీ గురువారం ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. పూంచ్, రాజౌరీ ప్రాంతాలతో పోలిస్తే.. రియాసీలో ఉగ్ర ఘటనలు తక్కువ. కానీ ప్రస్తుతం అలాంటి ప్రాంతాల్లో ఉగ్రవాదులు పంజా విసురుతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది.

## కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన
# సికింద్రాబాద్ ఎంపీ కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఢిల్లీ శాస్త్రి భవన్లో బొగ్గు, గనుల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు కిషన్ రెడ్డి. అంతకుముందు తెలంగాణ భవన్లో పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అలాగే కుటుంబ సమేతంగా తెలంగాణ భవన్లోని పలు ఆలయాల్లో ప్రత్యే పూజలు చేశారు. అనంతరం బంగ్లా సాహిబ్ గురుద్వారాను దర్శించుకోనున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.. తెలంగాణ భవన్ బయట ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి వందనం సమర్పించారు. ఆ తర్వాత.. అమరవీరుల స్తూపం వద్దకు వెళ్లికూడా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఈటల రాజేందర్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. సికింద్రాబాద్ నుంచి వరుసగా గెలుపొందుతున్న బీజేపీ కీలక నేత, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీ సర్కార్ కీలక శాఖలను కేటాయిస్తూ వచ్చింది. ముందు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఉన్న ఆయనకు గత ఎన్నికల్లో ఎంపీగా గెలిచినందుకు కేంద్ర సాంస్కృతిక శాఖను అప్పగించింది. ఈసారి అత్యంత కీలకమైన కేంద్ర బొగ్గు, గనుల శాఖను కేటాయించడంతో తెలుగు రాష్ట్రాలకు మరింత ప్రయోజనం చేకూరుతుందని పలువురు భావిస్తున్నారు.

## కేంద్ర హోంశాఖ సహాయమంత్రిగా
# బాధ్యతలు స్వీకరించిన బండి సంజయ్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్.. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఢిల్లీలోని నార్త్ బ్లాక్లోని హోంశాఖ కార్యాలయంలో బండి సంజయ్ బాధ్యతలు చేపట్టారు. భద్రతా కారణాల రీత్యా కార్యకర్తల అట్టహాసం, నాయకుల సందడి లేకుండానే ఛార్జ్ తీసుకున్నారు. జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామీజీ సమక్షంలో హోం మంత్రిత్వ శాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలు ఫైళ్లపై సంతకాలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో దేశ భద్రత కోసం పనిచేసేందుకు అహర్నిశలు కృషిచేస్తానని బండి సంజయ్ పేర్కొన్నారు. కాగా.. బండి సంజయ్ కుమార్.. 2019లో తొలిసారిగా కరీంనగర్ నుంచి ఎంపీగా గెలిచారు. తరువాత భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ వ్యాప్తంగా పార్టీ విస్తరణకు చర్యలు తీసుకున్నారు. 2020 మార్చి 11 నుంచి 2023 జులై 3వ వరకు రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో పార్టీకి సేవలందించారు. ప్రస్తుతం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పని చేస్తూ.. ఇటీవల జరిగిన లోక్సభ ఎన్నికల్లో రెండోసారి ఎంపీగా గెలిచారు. దీంతో కేంద్ర సహాయ మంత్రి పదవి దక్కించుకున్నారు.

# యడ్యూరప్పపై నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్



● పోక్సో కేసులో ఆయనకు బెంగళూరు కోర్టు సంచలన నిర్ణయం ● 17 ఏళ్ల బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడినట్టు ఆరోపణలు

బెంగళూరు ... కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు బిఎస్ యడియూరప్ప చిక్కుల్లో పడ్డారు. పోక్సో కేసులో ఆయనకు బెంగళూరు కోర్టు గురువారం (జూన్ 13) నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. 17 ఏళ్ల బాలిక తల్లి ఫిర్యాదు మేరకు యడ్యూరప్పపై పోక్సో చట్టం, ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ) సెక్షన్ 354ఏ (లైంగిక వేధింపులు) కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరి 2వ తేదీన బెంగళూరులోని డాలర్స్ కాలనీలోని తన నివాసంలో జరిగిన సమావేశంలో ఆమె కుమార్తెపై లైంగిక దాడికి పాల్పడ్డాడని ఆరోపణలు వచ్చాయి. ప్రస్తుతం యడ్యూరప్ప ఢిల్లీలో ఉన్నారు. అతనిపై పోక్సో కేసును దర్యాప్తు చేస్తున్న సిఐడి, యడ్యూరప్పపై అరెస్ట్ వారెంట్ జారీ చేయాలని కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీంతో అతనిపై అరెస్ట్ వారెంట్ జారీ చేసింది కోర్టు. అవసరమైతే యడ్యూరప్పను సిఐడి అరెస్టు చేయవచ్చని గతంలో హోంమంత్రి చెప్పారు. ఈ కేసులో జూన్ 12న హాజరుకావాలని యడ్యూరప్పను సీఐడీ కోరగా, తాను ఢిల్లీలో ఉన్నానని, అందుకే జూన్ 17న సీఐడీ ఎదుట హాజరవుతానని యడియూరప్ప చెప్పారు. తాజాగా నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ కావడం సంచలనంగా మారింది. మే నెల 14న బెంగళూరులోని సదాశివనగర్ పోలీస్ స్టేషన్లో ఓ మహిళ ఫిర్యాదు చేసింది.
యడ్యూరప్ప తన మైనర్ కూతురిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఆరోపించింది. తల్లి కూతుళ్లు ఏదో పని నిమిత్తం యడ్యూరప్ప ఇంటికి వెళ్లారు. ఈ సమయంలో యడ్యూరప్ప అనుచితంగా ప్రవరించినట్లు మహిళ ఫిర్యాదులో పేర్కొన్నారు. విషయం సీరియస్గా మారడంతో కర్ణాటక ప్రభుత్వం కేసు దర్యాప్తును సీఐడీకి అప్పగించింది. ఈ కేసులో బీఎస్ యడ్యూరప్ప కూడా ఒకసారి సీఐడీ ఎదుట హాజరయ్యారు. ఇదిలా ఉండగా, మే 26న ఫిర్యాదు చేసిన మహిళ మరణించింది. కొన్ని రోజులుగా ఆమె అనారోగ్యంతో బాధపడుతున్నట్లు సమాచారం. దీని తర్వాత, బాధితురాలి సోదరుడు కర్ణాటక హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసి, యడియూరప్పను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ పోక్సో కేసును కొట్టివేయాలని బీఎస్ యడ్యూరప్ప కూడా కోర్టులో పిటిషన్ వేశారు.
తనపై వచ్చిన ఆరోపణలు నిరాధారమైనవని యడియూరప్ప పేర్కొన్నారు. అయితే, ఇప్పుడు అరెస్ట్ వారెంట్ జారీ కావడంతో యడ్యూరప్పకు కష్టాలు పెరిగే అవకాశం ఉంది.

# తెలంగాణలోనూ మెగా డీఎస్సీ

● త్వరలో 10,000 టీచర్ పోస్టులు భర్తీ
● ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యాహక్కు చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఏపీలో విలీనమైన ఐదు టీఎస్ గ్రామాల భవితవ్యంపై వైఖరి చెప్పాలని రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ కోరింది. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సాంకేతికతను అందిపుచ్చుకుని నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఎన్ఎస్ కెనాల్ కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల పునఃప్రారంభోత్సవ కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఉపముఖ్యమంత్రి పాల్గొని విద్యార్థులకు యూనిఫారాలు పంపిణీ చేశారు. మెగా డీఎస్సీ ద్వారా 10వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నట్లు నాగేశ్వరరావు తెలిపారు. 2000 కోట్లు ఖర్చు చేయడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ మాట్లాడుతూ పాఠశాలల పునఃప్రారంభం రోజునే పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు అందించడం హర్షించదగ్గ పరిణామమన్నారు. విద్యార్థినుల యూనిఫాంలను మహిళా స్వయం సహాయక సంఘాలు తయారు చేయగా, మహిళలకు కటింగ్, బటన్, బటన్హోల్ మిషన్లను ఆపరేట్ చేయడంలో శిక్షణ ఇచ్చారు.

# పాత పేపర్లలో.. సైనిక రహస్యాలు వెల్లడించిన చైనా



బీజింగ్: చరిత్రకు సంబంధించిన విషయాలపై ఆసక్తి చూపే ఓ వ్యక్తికి అనూహ్య పరిణామం ఎదురయ్యింది. ఒక డాలరు కంటే తక్కువతో కొనుగోలు చేసిన కొన్ని పాత పేపర్లలో ఆ దేశ సైనిక రహస్యాలు ఉన్నట్లు వెల్లడైంది. వెంటనే అప్రమత్తమైన అతడు.. అందులో ఉన్న సున్నిత అంశాల దృష్ట్యా వాటిని భద్రతా దళాలకు అందించాడు. చైనాలో ఈ వ్యవహారం వెలుగుచూసింది. బీజింగ్కు చెందిన ఝూంగ్కు చరిత్ర గురించిన విషయాలు తెలుకోవడం ఇష్టం. సైనిక అంశాలంటే మరింత ఆసక్తి. అదే మక్కువతో సెకండ్ హ్యాండ్ పుస్తకాలు విక్రయించే దుకాణం నుంచి ఇటీవల కొన్ని పాత పేపర్లను కొని తెచ్చుకున్నాడు. వాటి విలువ ఒక డాలరు కంటే తక్కువేనట. తెరిచి చూడగా.. అందులో రహస్య సమాచారం అంటూ ముద్రించిన స్టాంపును చూశాడు. అవి సైన్యానికి సంబంధించిన సున్నిత సమాచారం ఉన్నట్లు గ్రహించాడు. వెంటనే వాటిని ఉన్నతాధికారులకు అప్పగించాడు. అయితే, ఆ దస్త్రాల్లో ఎటువంటి విషయాలు ఉన్నాయి? అవి ఎప్పటివనేది మాత్రం వెల్లడించలేదు. దీనిపై దర్యాప్తు మొదలుపెట్టిన అధికారులు.. పాత పుస్తకాలు, మ్యాగజైన్లు విక్రయించే ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ప్రభుత్వ రహస్యాలకు సంబంధించిన సమాచారాన్ని బహిరంగ పరచడాన్ని చైనా ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తుంది. ఈ క్రమంలో స్థానికంగా కార్యకలాపాలు నిర్వహిస్తోన్న దేశీయ, విదేశీ కన్సల్టెన్సీలపైనా అక్కడి భద్రతా విభాగాలు ఎప్పుడూ కన్నేసి ఉంచుతాయి. ఇదిలాఉంటే, కొన్నేళ్లుగా తమ సైనిక శక్తిని భారీగా పెంచుకుంటోన్న చైనా.. దక్షిణ చైనా సముద్రంలో అగ్రరాజ్యం అమెరికాకు సవాల్ విసురుతోంది. దీంతో తైవాన్కు సైనిక సహాయం అందిస్తోన్న అమెరికా.. అటు ఆస్ట్రేలియా, ఫిలిప్పైన్స్, జపాన్, దక్షిణ కొరియా వంటి మిత్ర దేశాలతోనూ బంధాన్ని బలోపేతం చేసుకుంటోంది.

# గోవధ జరగకుండా చూడాలని హైకోర్టు ఆదేశాలు

● బక్రీద్ సందర్భంగా గోవులను అక్రమంగా చంపితే చర్యలు ● తీసుకోవాలని ఉన్నత న్యాయస్థానం స్పష్టం ● గోవులను తరలించకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలి- హైకోర్టు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బక్రీద్ సందర్భంగా గోవధ జరగకుండా చూడాలని హై కోర్టు ఆదేశాలు ఇచ్చింది. గోవులను అక్రమంగా చంపితే చర్యలు తీసుకోవాలని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. గోవులను తరలించకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని తెలిపింది. ఇప్పటికే జంతూ వధ చట్టం అమలు చేస్తున్నామని ప్రభుత్వం వాదనలు వినిపించింది. ఈ క్రమంలో.. మూడు కమిషనరేట్ల పరిధిలో 150 చెక్ పోస్ట్ లు పెట్టామని పోలీసులు తెలిపారు. ఇప్పటికే గోవుల తరలింపు పై 60 కేసులు నమోదు చేశామన్నారు. ఇంతకుముందు చాలాసార్లు గోవధపై హైకోర్టులో విచారణ జరిగింది. ఈ క్రమంలో.. గోవధ నిషేధ చట్టం అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించింది. అయినప్పటికీ బక్రీద్ రోజున గోవధ జరుగుతూనే ఉంది. కోర్టు ఆదేశాలు, ప్రభుత్వ ఆదేశాలను పక్కదారి పట్టిస్తున్నారు. మరీ.. ఈసారి అధికారులు ఎలాంటి చర్యలు చేపడుతారో చూడాలి. ముస్లింల ప్రధాన పండగలలో ఒకటి రంజాన్, రెండోది బక్రీద్.. బక్రీద్ ఈనెల 17వ తేదీ (సోమవారం) జరుపుకోనున్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా మటన్ బిర్యానీ, మటన్ కుర్మా, మటన్ కీమా, షీర్ కుర్మా, కీర్ లాంటి వంటకాలను తయారు చేస్తారు. అందుకోసమని ఆ రోజున గోవధ భారీగా జరుగుతుంది. బక్రీద్ రోజు ముస్లింలు మృతి చెందిన వారి సమాధులను దర్శిస్తారు. సమాధులను అందంగా అలంకరిస్తారు. వారికిష్టమైన దుస్తులు, భోజనం అక్కడ ఉంచుతారు. స్వర్గంలో ఉన్న వారు వాటిని స్వీకరిస్తారని నమ్మకం. అన్ని గుణాల్లోనూ దానగుణమే ఉత్తమోత్తమమైనది. ఆకలి అనేది అందరి సమానమైనది కాబట్టి ఈ పండగకు నిరుపేద కుటుంబాలకు శక్త్యనుసారంగా దానధర్మాలు చేస్తూ కొంత కొంత మందికైన ఆకలి తీర్చగాలిగాం అని సంతృప్తి చెందుతారు.

## మా జమ్మూ కాశ్మీర్‌పై మీ పెత్తనమేంటి?

**చైనా, పాకిస్థాన్‌లపై భారత్ ఆగ్రహం**

న్యూఢిల్లీ : చైనా పాకిస్థాన్ చర్చలు జరువుతూ జమ్మూ కాశ్మీర్ గురించి చేసిన కామెంట్స్పై స్పందించింది భారత ప్రభుత్వం. మధ్య మా జమ్మూ కాశ్మీర్పై మీ పెత్తనమేంటి అని ఇరు దేశాలకు కలిపి వడ్డించింది. జమ్మూ కాశ్మీర్తో పాటు లఢక్ కూడా భారత్లో భాగమే అని ఈ అంశంపై ఏ దేశానికీ మాట్లాడే హక్కు లేదని హెచ్చరించింది. చైనా పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ పాక్ ఆక్రమిత కాశ్మీర్ మీదుగానే వస్తుంది. దీనిని మన దేశం అంతర్గత ప్రదేశంగా పరిగణిస్తోంది. ఈ చైనా పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ గురించి భారత్ ఎప్పుడూ వ్యతిరేకంగా ఉంది. జమ్మూ కాశ్మీర్లో పరిస్థితిపై పాకిస్థాన్ చైనాకు అప్డేట్ చేసిందని, ఐక్యరాజ్యసమితి చార్టర్, ద్వైపాక్షిక ఒప్పందాల ఆధారంగా శాంతియుత తీర్మానం కోసం చైనా పిలుపునిచ్చిందని ప్రకటన వెల్లడైంది. దాంతో భారత్ ఈ అంశంపై స్పందించాల్సి వచ్చింది. అసలు జమ్మూ కాశ్మీర్ గురించి చైనా పాక్ ఎందుకు చర్చించుకుంటున్నాయని భారత ప్రభుత్వం ప్రశ్నించింది.

## నీట్ పరీక్ష మళ్లీ నిర్వహించాలి

**బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: దేశవ్యాప్తంగా వైద్య కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ లో జరిగిన అవకతవకలపై త్వరితగతిన విచారణ జరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని విద్యావేత్తలు డిమాండ్ చేశారు. బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ నేతృత్వంలో నిర్వహించిన జాతీయ వీడియో కాన్ఫరెన్స్ లో పలువురు ప్రముఖులు, నాయకులు సామూహిక తీర్మానంచేసారు దేశవ్యాప్తంగా 24 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరైన పరీక్షలో ఎటువంటి ప్రాతిపాదిక లేకుండా కాలయాపన ఆధారంగా గ్రేస్ మార్కులు కలిపి వివాదానికి, అవకతవకలకు కారణమైన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీపై విచారణకు ఆదేశించిన సుప్రీం కోర్ట్ తీర్మానాన్ని స్వాగతిస్తున్నామని మాజీ ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్ పేర్కొన్నారు.
నీట్ ద్వారా 15% మేరకు మెడికల్ సీట్లు జాతీయ కోటాలో చేరుతున్నందున తెలంగాణ విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలంగాణ ఎమ్మెల్సీ బలుమూరి వెంకట్ మరియు ప్రముఖ నాయకులు, విద్యావేత్తలు, డాక్టర్లు ప్రొఫెసర్లు తీవ్రంగా ఖండించారు. అవకతవకలతో కూడిన నీట్ 2024 పరీక్షను మళ్లీ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం సైతం నష్ట నివారణ చేపట్టడానికి ఈ సంవత్సరం నీట్ తో సంబంధం లేకుండా మెడికల్ అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేయాలని దాసు సురేశ్ తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు . వీలైతే ఎంసెట్ మాదిరిగా ప్రత్యేక మెడికల్ ఎంట్రెన్స్ వెంటనే నిర్వహించాలన్నారు.. ఈ అంశంపై త్వరలో ముఖ్యమంత్రిని కలిసి విజ్ఞాపన పత్రాన్ని అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ హెచ్ఎండిఏ కమిషనర్ చిరంజీవులు, ప్రముఖ డాక్టర్ కేశవులు, డాక్టర్ ఆళ్ల వెంకటేశ్వర్లు, ఏపీ, తమిళనాడు, కర్ణాటక నుండి పలువురు విద్యావేత్తలు పాల్గొన్నారు.

## జాతీయ భద్రత సలహాదారుగా
# అజిత్ డోభాల్ పునర్నియామకం



డిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో కేంద్రంలో నూతన సర్కారు కొలువు దీరింది. ఈ క్రమంలోనే దేశ భద్రత అంశానికి సంబంధించి కీలకమైన నిర్ణయం తీసుకుంది. జాతీయ భద్రత సలహాదారుగా విశ్రాంత ఐపీఎస్ అధికారి అజిత్ డోభాల్ ను మరోసారి నియమించింది. ఎన్ఎస్ఏగా ఆయన నియామకానికి క్యాబినెట్ నియామకాల కమిటీ ఆమోద ముద్ర వేసింది. దీంతోపాటు విశ్రాంత ఐఏఎస్ అధికారి పీకే మిశ్రాను ప్రధానమంత్రి ముఖ్య కార్యదర్శి పదవిలో కొనసాగిస్తూ.. అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి. 2024 జూన్ 10 నుంచి మొదలుకొని ప్రధాని మోదీ పదవీకాలం పూర్తయ్యేవరకు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడేవరకు డోభాల్ ఎన్ఎస్ఏగా ఉంటారని సిబ్బంది వ్యవహారాలశాఖ పేర్కొంది. పదవీకాలంలో ఆయనకు క్యాబినెట్ మంత్రి హోదాను కేటాయిస్తారు. మోదీ నేతృత్వంలోని ఎన్డీయే తొలిసారి అధికారంలో వచ్చిన సమయంలో 2014 మే 30న డోభాల్ తొలిసారి ఎన్ఎస్ఏగా బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్గా పనిచేశారు. ఉత్తరాఖండ్(ఒకప్పటి ఉమ్మడి ఉత్తరప్రదేశ్)లో 1945లో జన్మించారు డోభాల్. 1968 బ్యాచ్ కేరళ కేడర్ ఐపీఎస్ అధికారిగా వృత్తిజీవితం మొదలుపెట్టి.. 2005లో ఐబీ డైరెక్టర్గా పదవీవిరమణ పొందారు. 2014లో మోదీ ప్రభుత్వంలో అయిదో జాతీయ భద్రత సలహాదారుగా నియమితులయ్యారు. 2016లో పీఓకేలో భారత్ జరిపిన లక్షిత దాడులు, 2019లో బాలాకోట్ వైమానిక దాడుల్లో కీలకంగా వ్యవహరించారు. డోక్లాం విషయంలో చైనాతో పరిస్థితులను చక్కబెట్టడంలో కృషి చేశారు.

## కేంద్ర సహాయమంత్రిగా
# బాధ్యతలు చేపట్టిన పెమ్మసాని

● గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల సహాయమంత్రిగా నియామకం
● ప్రధాని మోదీకి, సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన పెమ్మసాని
● అంచనాలకు తగ్గని రీతిలో పనిచేస్తానని వెల్లడి



న్యూఢిల్లీ... టీడీపీ గుంటూరు ఎంపీ డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ నేడు ఢిల్లీలో కేంద్ర సహాయమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఎన్డీయే ప్రభుత్వంలో గ్రామీణాభివృద్ధి శాఖ, కమ్యూనికేషన్ల శాఖ సహాయమంత్రిగా పెమ్మసానికి అవకాశం దక్కడం తెలిసిందే. ఇవాళ బాధ్యతలు అందుకున్న అనంతరం పెమ్మసాని సోషల్ మీడియాలో స్పందించారు. ఢిల్లీలోని సంచార్ భవన్ లో కమ్యూనికేషన్ల శాఖ సహాయమంత్రిగా బాధ్యతలు స్వీకరించాను. మహోన్నత భారతదేశ ప్రజలకు సేవ చేసే ఈ విశిష్ట అవకాశాన్ని కల్పించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారికి, గౌరవనీయ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి కృతజ్ఞతలు తెలువుకుంటున్నాను. ఎంతో అనుభవశీలి, విషయ పరిజ్ఞానం ఉన్న శివరాజ్ సింగ్ చౌహాన్ (గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖ మంత్రి), జ్యోతిరాదిత్య సింధియా (కమ్యూనికేషన్లు, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ) గారి మార్గదర్శకత్వంలో పనిచేయనుండడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో అంచనాలకు ఏమాత్రం తగ్గని రీతిలో పనిచేస్తానని, నాపై నమ్మకం ఉంచి ఈ అవకాశం ఇచ్చిన నేతలు గర్వపడేలా పనిచేస్తానని హామీ ఇస్తున్నా అంటూ పెమ్మసాని వివరించారు.

## దివంగత రామోజీరావుకు మంత్రి కోమటిరెడ్డి, బిజెపి నేత డాక్టర్ లక్ష్మణ్ నివాళి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రామోజీ గ్రూప్ సంస్థల ఛైర్మన్ దివంగత రామోజీరావుకు తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాళులర్పించారు. ఫిల్మ్సిటీకి వెళ్లి రామోజీరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. క్రమశిక్షణకు మారుపేరైన రామోజీరావు.. ప్రజల పక్షాన బలమైన గళం వినిపించారని అన్నారు. మార్గదర్శి చిట్ఫండ్స్తో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత సుబ్బిరామిరెడ్డి కూడా రామోజీరావుకు నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.
**దేశం గొప్ప ఆణిముత్యాన్ని కోల్పోయింది: లక్ష్మణ్ ..** దివంగత రామోజీరావుకు భాజపా రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ నివాళులర్పించారు. రామోజీ ఫిల్మ్సిటీకి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రామోజీరావు మరణం పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## కొడంగల్లో విద్యాసంస్థల నిర్మాణానికి రూ.75 కోట్లు మంజూరు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ సీఎం రేవంతడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్లో బీసీ గురుకుల విద్యా సంస్థల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.73.45 కోట్లు మంజూరు చేసింది. కొడంగల్ ప్రాంత అభివృద్ధి సంస్థ పరిధిలో బీసీ గురుకుల జూనియర్ కాలేజీ నిర్మాణానికి రూ.25 కోట్లు, బీసీ గురుకుల పాఠశాల కోసం రూ.23.45 కోట్లు, బొమ్మరసిపేట మండలం బురాన్పేటలో బీసీ బాలికల గురుకుల పాఠశాల, కాలేజీ నిర్మాణానికి మరో రూ.25 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

# గులాబీ బాస్‌కు మరో షాక్



తెలంగాణ బ్యూరో‌ప్రతినిధిః లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఖాతా తెరవకపోవడంతో రాష్ట్రంలో ఆ పార్టీ కథ ముగిసినట్లు కొందరు విశ్లేషిస్తున్నారు. దీంతో అందులో ఉన్న ఎమ్మెల్యేలు పార్టీలో ఉంటే తమకు రాజకీయ భవిష్యత్ ఉండదని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే కాంగ్రెస్, బీజేపీ లో చేరేందుకు సంప్రదింపులు జరుపుతున్నాట్లు తెలుస్తోంది. ఎక్కువ మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరేందుకు మొగ్గు చూపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. 22 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారేందుకు సిద్ధమైనట్లు ఊహాగానాలు వస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ 39 స్థానాలు గెలుచుకుంది. కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మృ ఎతి చెందారు. ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం సాధించింది. దీంతో బీఆర్ఎస్ బలం 38 కి తగ్గింది. ఇందులో ముగ్గురు కాంగ్రెస్ లో చేరారు. ప్రస్తుతం బీఆర్ఎస్ 35 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరిలో 22 మంది పార్టీ మారి అధికార పక్షంలో విలీనం అయ్యే అవకాశం ఉంది. బీఆర్ఎస్ఎల్పీని కాంగ్రెస్ విలీనం చేస్తే ఫిరాయింపుల చట్టం వర్తించదు. అందుకే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అసెంబ్లీలో బీఆర్ఎస్ కు ఉన్నమంది ఎమ్మెల్యేల్లో 2/3 వంతు మంది (దాదావు 26 మంది) ఎమ్మెల్యేలు పార్టీ మారితే ఫిరాయింపుల చట్టం వర్తించదని నిపుణులు చెబుతున్నారు. పార్టీ మారేందుకు తాము సిద్ధంగా ఉన్నామని వీళ్లంతా అసెంబ్లీ స్పీకర్కు లేఖ ఇస్తే, ఆ గ్రూపును అసలైన బీఆర్ఎస్ఎల్పీగా గుర్తిస్తారని చెబుతున్నారు. బీఆర్ఎస్ఎల్పీని కాంగ్రెస్లో విలీనం చేసే అధికారం సభాపతికి ఉంటుందని చెబుతున్నారు. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు టీడీఎల్పీని బీఆర్ఎస్ లో విలీనం చేశారు. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం 22 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారేందుకు సిద్ధమయ్యారు. ముగ్గురు ఇప్పటికే పార్టీ మారారు. మరో ఎమ్మెల్యే పార్టీ మారేందుకు సిద్ధమైతే ఫిరాయింపు చట్టం వర్తించదని చెబుతున్నారు.

## రాష్ట్రంలో మహిళా శక్తి క్యాంటీన్ సర్వీస్‌ల ఏర్పాటు : సీఎస్ శాంతి కుమారి



తెలంగాణ బ్యూరో‌ప్రతినిధి: సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో మహిళా శక్తి క్యాంటీన్ సర్వీస్‌లను ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. రాష్ట్రంలో క్యాంటీన్ సర్వీస్ల ఏర్పాటుపై గురువారం సచివాలయంలో ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశానికి రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృఎద్ధి శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్, ఆరోగ్య శాఖ కమీషనర్ కర్ణన్, దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమీషనర్ హనుమంత రావు, టూరిజం శాఖ డైరెక్టర్ నిఖిల, టూరిజం కార్పొరేషన్ ఎండీ రమేష్ నాయుడు, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్బంగా సీఎస్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అన్ని ప్రధాన కార్యాలయాలు, కలెక్టరేట్లు, పర్యాటక ప్రాంతాలు, దేవాలయాలు, బస్ స్టాండ్లు పారిశ్రామిక ప్రాంతాల్లో మహిళా సంఘాల నిర్వహణలో ప్రత్యేకంగా క్యాంటీన్లను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఇప్పటికే,అన్న క్యాంటీన్ల పేరుతో కేరళలో, దీదీకా రసోయ్ అనే పేరుతో బెంగాల్లో నడుస్తున్న క్యాంటీన్ల పనితీరుపై అధ్యయనం చేసినట్లు వివరించారు. రానున్న రెండేళ్లలో కనీసం150 క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. ఈ క్యాంటీన్ల నిర్వహణను గ్రామైక్య సంఘాలకు అప్పగించనున్నట్టు తెలిపారు. క్యాంటీన్ నిర్వహణపై ఈ సంఘాలకు ప్రత్యేక శిక్షణ కూడా ఇవ్వనున్నట్టు వివరించారు. ఈ క్యాంటీన్ల పనితీరు, నిర్వహణ, వీటి ఏర్పాటుకు ఎంత విస్తీర్ణంలో స్థలం అవసరం, వీటి ఏర్పాటుకు రోడ్ మ్యాప్ తదితర అంశాలపై సవివరంగా ప్రణాళికను రూపొందించాల్సింగా గ్రామీణాభివృఎద్ధి, పంచాయితీ రాజ్ శాఖ కమిషనర్ను సీఎస్ ఆదేశించారు.


## పదవుల కోసం క్యాడర్ క్యూ

- నామినేటెడ్ పదవులపై కాంగ్రెస్ శ్రేణుల్లో చిగురిస్తున్న ఆశలు
- ఎమ్మెల్యేలు, కీలక నేతల చుట్టూ చక్కర్లు కొడుతున్న వైనం



తెలంగాణ బ్యూరో‌ప్రతినిధిః పార్లమెంట్ ఎన్నికల కోడ్ ముగియడంతో నామినేటెడ్ పదవులపై కాంగ్రెస్ శ్రేణుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ శ్రేణులు తమ తమ రాజకీయ గాడ్ ఫాదర్ల చుట్టూ చక్కర్లు కొడుతుతన్నారు. ఖమ్మం, నల్లగొండ, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ మెదక్, రంగారెడ్డి, గ్రేటర్ పరిధిలోని నేతలు తీవ్ర ప్రయత్నాలను చేస్తున్నారు. వరుసగా ఎన్నికల్లో శ్రమించిన నాయకులు, కార్యకర్తలు ఈ పదవుల కోసం కొన్నాళ్లుగా వేచిచూస్తున్నారు. రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ల నుంచి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్, ఆలయాల కమిటీ ఛైర్మన్ల పదవుల కోసం ముందస్తుగా నేతల వద్ద కర్చీఫ్‌లు వేసేస్తున్నారు. పదవుల కోసం ఎమ్మెల్యేలు, కీలక నేతల చుట్టూ చక్కర్లు కొడుతు, హామీలు తీసుకుంటున్నారు. పదేళ్ల తర్వాత రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావడంతో కాంగ్రెస్ పార్టీలో నామినేటెడ్ పదవుల ఆశలు పెరిగిపోయాయి. లోక్ సభ ఎన్నికలు ముగియడంతో త్వరలోనే భారీ సంఖ్యలో నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తారన్న ఊహాగానాలతో నాయకులు, కార్యకర్తలో జోష్ పెరిగింది. జిల్లాలో అసెంబ్లీ, ఎమ్మెల్సీ బై పోల్, ఎంపీ ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన నేతలు స్థానిక సంస్థల్లో పోటీ చేయడంతో పాటు నామినేటెడ్ పదవుల కోసం ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో కార్పొరేషన్ ఛైర్మన్లు, జిల్లాలో వ్యవసాయ మార్కెట్ కమిటీలు, గ్రంథాలయ, దేవాలయాల ఛైర్మన్లు పోస్టులపై హస్తం పార్టీ నేతలు కన్నేశారు. ఇప్పటికే లోక్ సభ ఎన్నికల ముందు రాష్ట్రస్థాయిలో పలువురు సీనియర్ నేతలకు పదవులు వరించాయి. అలాగే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని సీనియర్ నేత చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడుగా, గురునాథ్ రెడ్డి, ఒబెదుల్లా కొత్వాల్, శివసేనారెడ్డి, జగదీశ్వర్ రావులకు కార్పొరేషన్‌లకు ఛైర్మన్లుగా అవకాశం లభించింది. దీంతో ఈ దఫా తమకు అవకాశం దక్కుతుందని ఆశాభావంతో ఎదురుచూస్తున్నారు. రాష్ట్రస్థాయితో పాటు జిల్లా స్థాయిలోని నామినేటెడ్ పదవుల కోసం నేతల్లో విపరీతమైన డిమాండ్ నెలకొంది. పార్టీ ప్రభుత్వంలోకి తీసుకువచ్చేందుకు ఎన్నికల్లో కీలక భూమిక పోషించిన నాయకులు ఈ నామినేటెడ్ పోస్టులపై గురిపెట్టారు. కొంతమంది స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు సన్నద్ధం అవుతుండగా.. మిగిలిన వారు నామినేటెడ్ పదవుల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. పదేళ్ల పాటు ప్రతిపక్షానికి పరిమితం కావడంతో ఏదో ఒక రూపంలో ఇప్పుడు కచ్చితంగా అవకాశం పొందాల్సిందేనని భావిస్తున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 19వ్యవసాయ మార్కెట్‌లు ఉండగా షాద్ నగర్, ఆమన్ గల్లు, కొడంగల్ పట్టణాలు రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలోకి వెళ్లాయి. ప్రస్తుతం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 16మార్కెట్‌లు పనిచేస్తున్నాయి. మహబూబ్‌నగర్, బాదేపల్లి, నాగర్ కర్నూల్, గద్వాల, మధనావురం, మక్తల్, అలంవూర్, వనపర్తి, కల్వకుర్తి, అచ్చంపేట, నారాయణపేట, దేవరకద్ర, కొల్లావూర్, కోస్గీ, ఆత్మకూర్, మార్కెట్ కమిటీలు కొనసాగుతున్నాయి. మార్కెట్ కమిటీ నామినేటెడ్ పోస్టుల భర్తీ విషయంలో గత ప్రభుత్వం మొదటిసారి రిజర్వేషన్ల వ్యవస్థను తీసుకువచ్చింది.అనుగుణంగా నాయకులు పైరవీలు మొదలు పెట్టారు. అలాగే ఉమ్మడి జిల్లాలోని పలు ఆలయాలకు పాలక మండళ్ల ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. అందులో భాగంగా ఛైర్మన్, వైస్ ఛైర్మన్, కమిటీ సభ్యుల పోస్టుల కోసం హస్తం పార్టీ నేతలు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఇప్పటికే గద్వాల్‌లోని జోగుళాంబ అమ్మవారి ఆలయంతో పాటు ఇతర ముఖ్యమైన ఆలయాల పాలక మండలి ఛైర్మన్ పదవుల కోసం పార్టీ ముఖ్య నేతల పైరవీల కోసం తిరుగుతున్నారు. ఇప్పటికే కొన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు హామీలు సైతం ఇచ్చారు. పదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత వచ్చిన అవకాశాన్ని వదులుకోవద్దని హస్తం క్యాడర్ భావిస్తోంది.


## ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన తీన్మార్ మల్లన్న



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తన గెలుపుకు సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపిన మల్లన్న ఇక బాధ్యత కలిగిన మల్లన్నను చూస్తారని వ్యాఖ్య కనీసం వార్డు మెంబర్గా కూడా పని చేయని తనను పెద్దల సభకు పంపించారని తీన్మార్ మల్లన్న భావోద్వేగానికి గురయ్యారు. ఇటీవల తెలంగాణలో జరిగిన గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయన కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. ఈ రోజు ఆయన ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేశారు. మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆయనతో ప్రమాణం చేయించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తన గెలుపుకు సహకరించిన వారందరికీ కృఎతజ్ఞతలు తెలిపారు. జీవితంలో తనకు వచ్చిన మొదటి అవకాశం ఇదే అన్నారు. తన గెలుపునకు ప్రతి ఒక్కరూ సహకరించారన్నారు. నిన్నమొన్నటి వరకు ఉన్న మల్లన్న వేరు ఈరోజు నుంచి బాధ్యత కలిగిన మల్లన్నలా ఉంటానన్నారు.

# రేవంత్ తర్వాత ఎవరు?

- తెలంగాణ పీసీసీ పగ్గాలు ఎవరికి
- ఏఐసీసీ తీవ్ర కసరత్తు



తెలంగాణ బ్యూరో‌ప్రతినిధిః తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడు నెలల కాలం పూర్తయింది. శాసనసభ ఎన్నికల్లో గెలిచి పాలనపగ్గాలు చేపట్టి కుదురుకుంటుండగా లోక్ సభ ఎన్నికలు వచ్చిపడ్డాయి. ప్రస్తుతం అవి కూడా ముగిశాయి. ప్రస్తుతం పీసీసీ చీఫ్గా ఉన్న రేవంత్ రెడ్డి ఇటు ప్రభుత్వ అధినేతగా ముఖ్యమంత్రిగా కూడా ఉన్నారు. ఈ నెల 27తో పీసీసీ చీఫ్గా ఆయన మూడేళ్ల పదవీకాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో రేవంత్ తర్వాత పీసీసీ పగ్గాలు ఎవరికి ? అన్న విషయంలో ఏఐసీసీ తీవ్ర కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తుంది. కొత్త పీసీసీ నియామకం, క్యాబినెట్ విస్తరణ అంశాలపై రేవంత్ రెడ్డి అధిష్టానంతో తన అభిప్రాయాలను పంచుకున్నట్లు తెలుస్తుంది. పీసీసీ నియామకం తర్వాతే క్యాబినెట్ విస్తరణ ఉంటుందని అంటున్నారు. పీసీసీ పదవిని రెడ్డికి అప్పగించాలా ? బీసీలకా ? ఎస్సీలకా ? ఎస్టీలకా ? అన్న చర్చ నడుస్తుంది. కర్ణాటక తరహాలో తెలంగాణలో పార్టీ పగ్గాలు తనకు అప్పగించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరుతున్నారు. కర్ణాటకలో డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పీసీసీ చీఫ్ కొనసాగుతున్నారు. ఇక బీసీ సామాజికవర్గం నుంచి మంత్రి పొన్నం ప్రభాకర్తో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్, ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కీ గౌడ్ పీసీసీ పదవిని ఆశిస్తున్నారు. ఇక ఎస్సీ సామాజిక వర్గం నుంచి ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్, ఎస్టీ సామాజిక వర్గం నుంచి మంత్రి సీతక్క, ఎంపీ బలరాం నాయక్ పేర్లు కూడా తెరమీదకు వచ్చాయి. పీసీసీ రేసులో తెరపైకి వస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, సీతక్కలు ఇప్పటికే ప్రభుత్వంలో ఉన్నారు. పొన్నం పీసీసీ పదవి ఇస్తే మంత్రి పదవిని వదులుకుంటానని చెప్పినట్లు ప్రచారం జరుగుతుంది. సీతక్క, భట్టిలు మాత్రం దానికి ఇష్టపడడం లేదని సమాచారం. మొత్తానికి పీసీసీ అధ్యక్ష పదవి వ్యవహారం త్వరలోనే కొలిక్కి వచ్చే అవకాశం ఉంది.

# బ్లడ్ బ్యాంకులను బలోపేతం చేస్తాం

- ఐపీఎం సేవలను ఆధునికరిస్తాం
- నేడు ప్రపంచ రక్త దాన దినోత్సవం ను ఘనంగా నిర్వహిస్తాం
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ




తెలంగాణ బ్యూరో‌ప్రతినిధిః రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం లోని తన కార్యాలయంలో రాష్ట్రంలో బ్లడ్ బ్యాంకుల పనితీరు ,నిర్వహణ, బలోపేతంపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో నిర్వహించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో మెరుగైన పనితీరును కలిగిన 14 బ్లడ్ బ్యాంకులను చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సమీక్షలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం - వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న బ్లడ్ బ్యాంకుల (63) పనితీరు, నిర్వాహణపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జూన్ 14 న జరిగే ప్రపంచ రక్త దాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రపంచ రక్తదాన దినోత్సవ సందర్భంగా రాష్ట్రంలో అన్ని జిల్లా కేంద్రాలలో రక్తదాన ఆవశ్యకతపై అవగాహన సదస్సులను నిర్వహించాలని మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను కోరారు. రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి రక్త నిల్వలను పెంచుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి శ్రీమతి క్రిస్టినా చోగ్తూ, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కర్ణన్, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ హైమావతి, డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ వాణి, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, ఐపీఎమ్ డైరెక్టర్ డాక్టర్ శివ లీల, మెడికల్ అండ్ హెల్త్ అదనపు డైరెక్టర్ డాక్టర్ అమర్ సింగ్ లు పాల్గొన్నారు.

# మల్లారెడ్డికి బిగుస్తున్న ఉచ్చు



తెలంగాణ బ్యూరో‌ప్రతినిధిః తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీఆరెస్స్ నేతలు, మాజీ మంత్రుల్లో మల్లారెడ్డి టాపిక్ అత్యంత చర్చనీయాంశం అయిన సంగతి తెలిసిందే. ప్రధానంగా మల్లారెడ్డిపై అనేక భూకబ్జా ఆరోపణలు వినిపించిన నేపథ్యంలో... కాంగ్రెస్ ప్రభుత్వపై ఆ విషయాలపై కాస్త సీరియస్ గానే రియాక్ట్ అవుతున్నట్లు తెలుస్తుంది. ఇందులో భాగంగా... తాజాగా ఓ భూకబ్జా కేసులో ఎమ్మెల్యే మల్లారెడ్డికి బిగ్ షాక్ తగిలిందని తెలుస్తుంది. ఓ భూకబ్జా కేసులో బీఆరెస్స్ ఎమ్మెల్యే మల్లారెడ్డికి బిగ్ షాక్ తగిలిందని తెలుస్తుంది. ఇందులో భాగంగా... మేడ్చల్ జిల్లా సుచిత్రలో మల్లారెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు కబ్జా చేసినట్లు పోలీసులు నిర్ధారించారని అంటున్నారు. సుచిత్రలోని సర్వే నెంబర్ 82లో వివాదాస్పద భూమిపై హైకోర్టు ఆదేశాలున్నాప్పటికీ సుమారు 33 గుంటల సర్కార్ భూమిని మల్లారెడ్డి కో కబ్జా చేసినట్లు గుర్తించారని తెలుస్తుంది. ఈ మేరకు హైకోర్టులో పోలీసులు నివేదిక సమర్పించారని అంటున్నారు. దీంతో... సర్కార్ భూమికి రక్షణ కల్పించాలని హైకోర్టు సూచించింది! దీంతో... ఈ భూకబ్జా కేసు విషయంలో మల్లారెడ్డి అరెస్ట్ తప్పదా అనే చర్చ నెలకొంది. ఈ విషయంలో ప్రభుత్వం, అధికారులు వెనక్కి తగ్గే అవకాశం ఉండకపోవచ్చని అంటున్నారు. మరి ఏమి జరగబోతుందనేది వేచి చూడాలి! కాగా ఈ ఏడాది మార్చి 18న మల్లారెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. కుత్బుల్లాపూర్ లో అతనిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. సుచిత్ర పరిధిలోని సరే నెంబర్ 82లో తనది, తన అల్లుడు రాజశేఖర్ రెడ్డికి సంబంధించిన స్థలాన్ని కొందరు కబ్జాచేశారని మల్లారెడ్డి ఆరోపించారు. తన స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేశారని ఆరోపించారు. ఈ సమయంలో ఆ స్థలం దగ్గరకు వెళ్లిన మల్లారెడ్డి ఆ ఫెన్సింగ్ ను తొలగించే ప్రయత్నం చేయగా... పోలీసులతో వాగ్వాదం జరిగింది. ఫెన్సింగ్ వేసిన స్థలం మల్లారెడ్డిది కాదని కోర్టు తీర్పు చెప్పినప్పటికీ దాన్ని తిరిగి ఆక్రమించాలని చూడటం చట్టవిరుద్ధమని పోలీసులు వారించారు. అయినా వినకుండా మల్లారెడ్డి ఘర్షణకు దిగారంటూ పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు.

# కొత్తగా 100 గురుకులాలు ప్రారంభించాలి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కొత్తగా 100 గురుకులాలు ప్రారంభించాలని, రెసిడెన్షియల్ పాఠశాలలను - సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చే ప్రతిపాదన వెంటనే ఉపసంహరించుకోవాలని జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య బి.సి సంక్షేమ శాఖ మంతి వర్యులు పొన్నం ప్రభాకర్ తో బి.సి సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం తెలంగాణ రాష్ట్ర సచివాలయం నందు చర్చలు జరిపారు. ఈ చర్యలలో గుజ్జ కృఎష్ణ, వేముల రామకృఎష్ణ, నందగోపాల్, రఘుపతి, నిఖిల్, శ్రీనివాస్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు. బి.సి గురుకుల పాఠశాలలకు చాలా డిమాండ్ యుంది. వేల సంఖ్యలో విద్యార్థులు చదువు కోవడానికి ముందుకు వస్తున్నారు. కావున మరో 100 బి.సి గురుకుల పాఠశాలలు మంజూరు చేయాలని కోరారు. తమరు ఇటీవల రెసిడెన్షియల్ పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మారుస్తామని ప్రకటించారని, ఈ ప్రకటన తర్వాత సమాజంలో బీసీ/ఎస్సీ/ఎస్టీ/మైనార్టీ ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. సమాజంలో తీవ్రస్థాయిలో చర్చ జరుగుతుంది. రెసిడెన్షియల్ పాఠశాలల విధానం వలన తల్లితండ్రుల - పిల్లల మధ్య కుటుంబ సంబంధాలు ప్రేమ అనుబంధాలు దెబ్బ తింటున్నాయని ముఖ్యమంత్రి అంటున్నారు. ఇది సరికాదు - ఎందుకంటే వారు వారం రోజులకు ఒకసారి వెళ్లి పిల్లలను చూసి వస్తున్నారని, ఇంకొక విషయం ఈ రెసిడెన్షియల్ పాఠశాలలో 5వ తరగతి నుంచి చదువుచున్నారు అంటే దాదావు పది సంవత్సరాలకు పైగా వయస్సు ఉంటుంది. ఈ వయస్సు వరకు తల్లిదండ్రుల వద్ద యుంటున్నారని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాల విధానం ఒక ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కాదు ప్రైవేటు రంగంలో కూడా యున్నాయి. శ్రీ చైతన్య, నారాయణ, శ్రీ గాయత్రి అనేక వందల ఇతర కార్పోరేట్ పాఠశాలలో రెసిడెన్షియల్ విధానం ఉంది. మన పాఠశాలల కంటే ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కాలేజీలలో 55 శాతం విద్యార్థులు ఉన్నారు. వాటిని కూడా మారుస్తారా. ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో మంచి విద్యా ప్రమాణాలు ఉన్నవి. ఇందులో చదివిన వారు , ఇతర ఉన్నత ఉద్యోగాల్లో వేలమంది ఎంపికయ్యారు. మెడిసిన్/ఇంజనీరింగ్/ఐఐటి తదితర ఉన్నత విద్యా, వృఎత్తి విద్య కోర్సులలో వేల సంఖ్యలో ఎంపికై చదువుచున్నారు. వారి కుటుంబాలు బాగుపడుతున్నాయి. ఇప్పటికీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ గురుకుల పాఠశాల భవనాలు సిబ్బంది నియామకాలపై వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు ఎంతో గొప్పగా తీర్చిదిద్దారని తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలలో 5వ తరగతి నుంచి చదువుతున్నవారు యున్నారు. బి.సి సంఘం పోరాడం వలన 1982 నుంచి ప్రారంభించారు. కానీ ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్ లో మూడవ తరగతి నుంచి చదువు చున్నారు. ఈ హాస్టల్లో 1960 నుంచి కొనసాగుతున్నాయి. వీటిల్లో కూడా తల్లిదండ్రులు - పిల్లల సంబంధాలు దెబ్బతిన్నాయా? ధనవంతుల పిల్లలు లక్షల రూపాయలు ఫీజులు చెల్లించి కార్పొరేటు స్కూల్ లలో చదువుతున్నారు.

## కేంద్ర మంత్రులను అభినందించిన అట్లూరి రామకృష్ణ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రం నుండి కేంద్ర మంత్రులుగా నియమితులైన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి, హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ లను బిజెపి సీనియర్ నాయకులు అట్లూరి రామకృఎష్ణ అభినందించారు. కేంద్ర మంత్రులుగా పదవి బాధ్యతలు చేపట్టిన గంగాపురం కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ లు రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో కృఎషి చేస్తారని ఈ సందర్భంగా హైదరాబాద్ పార్లమెంట్ బిజెపి ఇంచార్జ్ అట్లూరి రామకృఎష్ణ అన్నారు. రాష్ట్ర అభివృఎద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేసిందని దానికి ఉదాహరణ భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటినుండి 2014 వరకు దేశంలో ఎన్ని జాతీయ రహదారులు నిర్మించారో 2014 నుండి 2023 వరకు ఎన్ డి ఏ ప్రభుత్వ హాయంలో ఎక్కువగా జాతీయ రహదారులు వేయడం జరిగిందన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ కరుణ కష్ట కాలంలో ఉచితంగా కరోనా వ్యాక్సిన్ తో పాటు నిరుపేదలకు సంవత్సరాల తరబడి ఉచితంగా రేషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. తెలంగాణ అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం కీలకంగా వ్యవహరిస్తుందని అట్లూరి రామకృఎష్ణ ఈ సందర్భంగా తెలిపారు.

# కార్పోరేషన్ పదవికై వినతి

### సీఎం రేవంత్ రెడ్డి, దీపా దాస్ మున్షీలను కలిసిన గంజి శ్రీనివాస్ నేత



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:త్వరలో నియమించబోయే తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేషన్ ఛైర్మన్ గా తనకు అవకాశం కల్పించాలని కోరుతూ టిపిసిసి వీవర్స్ సెల్ ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాస్ నేత సీఎం రేవంత్ రెడ్డి గారిని, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్షీ గారిని కలిసి విజ్ఞప్తి చేశారు. 1995 సంవత్సరం నుండి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృఎషి చేశానని సీఎంకు ఈ సందర్భంగా వివరించారు. సైదాంతిక సిద్ధాంతం ప్రకారం తాను కాంగ్రెస్ పార్టీ నమ్ముకుని ఉన్నానని, ఎందరో పార్టీలు మారిన తాను మారలేదు 30 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ రాజకీయం. పార్టీ పరంగా నాపై 37 కేసులు బనాయించారు, రాజకీయ ప్రత్యర్థుల బనాయింపు కేసుల వల్ల 20 ఏళ్ళ వయసులో చేయని తప్పుకు సెంట్రల్ జైలు కి వెళ్ళాల్సి వచ్చింది. అంతేకాకుండా 1999 సంవత్సరము అప్పటి టిడిపి ప్రభుత్వ హాయంలో మా పార్టీ వారి 6 ఇళ్ళను తగలబెట్టారని, వాటిలో రెండు ఇల్లు మా సొంతం. కోర్టు వాయిదాల గురించి తిరిగి రాజకీయంగా , నష్టపోయానని వారికి వివరించారు. ఆఖరికి ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని జీవిస్తున్నాం. గతంలో ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలువు కోసం కృఎషి చేశానని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో తన సొంత నియోజకవర్గమైన నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ మల్లు రవి గెలువు కోసం కృఎషి చేస్తానని తెలిపారు. తాను ప్రస్తుతం శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో ఉంటున్నానని ఆ ప్రాంతంలో సైతం కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టకు కృఎషి చేస్తువస్తునన్నారు. త్వరలో నియమించబోయే కార్పొరేషన్ ఛైర్మన్ ల పదవిలో తనను పరిగణలోకి తీసుకొని అవకాశం కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డి తోపాటు కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ దీప దాస్ మున్షీ లను కలిసి విజ్ఞప్తి చేశారు. దీనికి వారు సానుకూలంగా స్పందించారని గంజి శ్రీనివాస్ నేత పేర్కొన్నారు.

## సీతారామ ప్రాజెక్టు పనులు పరిశీలించిన రాష్ట్ర మంత్రులు

తెలంగాణ బ్యూరో‌ప్రతినిధి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం అమ్మవారపల్లి సీతారామ ప్రాజెక్టు పనులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ప్రాజెక్ట్ వ్యూ పాయింట్ నుంచి పనులను పరిశీలించారు. అనంతరం వ్యూ పాయింట్ వద్ద సాగునీటి అధికారులు ఏర్పాటుచేసిన సీతారామ ప్రాజెక్ట్ ఫొటో ప్రజెంటేషన్‌ను తిలకించారు. పంప్ హౌస్ పనులను సైతం పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తయిన సీతారామ ప్రాజెక్టు పనులను సాగునీటి పారుదల శాఖ అధికారు మంత్రులకు వివరించారు.

## పాఠ్యపుస్తకాలు వెనక్కి తీసుకోండి

# విద్యాశాఖ ఆదేశాలు

తెలంగాణ బ్యూరో‌ప్రతినిధి: కాంగ్రెస్ సర్కార్ ముందుచూపులేకుండా చేస్తున్న పనుల వల్ల ప్రజలపై పెనుభారం పడుతున్నది. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఇన్నాళ్లు తాత్సారం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. తీరా వర్షాలు ప్రారంభమైన తర్వాత ఆగమేఘాల మీద మరమ్మతుల చేయిస్తున్నది. తాజాగా పాఠశాల వుస్తకాల పంపిణీలో కూడా అదేవిధమైన పొరపాట్లు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు బుధవారం ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ బడులకు వచ్చిన విద్యార్థులకు అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్లు పంపిణీ చేశారు. అయితే వాటిని విద్యార్థుల నుంచి వెంటనే వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది.

విద్యాశాఖ వాటిలో ముందుమాట మార్చకుండా ముద్రించింది. ఇదికాస్త వివాదాస్పదం కావడంతో వాటిని వెనక్కి తీసుకోవాలని ఆదేశించింది. ఒకటి నుంచి పదో తరగతి వరకు టెక్ట్స్ బుక్స్ను వాపస్ తీసుకోవాలని పేర్కొంది. అయితే మళ్లీ వాటిని ఎప్పుడు పంపిణీ చేస్తారనే విషయమై స్పష్టతనివ్వలేదు. ఇప్పటికే విద్యార్థులకు యూనిఫామ్ను ఒక్క జతకే పరిమితం చేసిన ప్రభుత్వం.. తాజాగా ఇచ్చిన వుస్తకాలను వెనక్కి తీసుకోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ అనాలోచిత చర్యల వల్ల ఇటు విద్యార్థులు, అటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

# నేడే బీసీ రిజర్వేషన్లకై ధర్నా


తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ధర్నా చౌక్ లో ధర్నా నిర్వహించనున్నట్లు ఈ కార్యక్రమానికి బీసీలందరి తరాలి రావాలని రాజారాం యాదవ్ పిలువునిచ్చారు.

కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ లో ప్రకటించినట్టుగా, తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగణన చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నుండే అమలయ్యే విధంగా ఇచ్చిన మాట ప్రకారం బి.సిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 6 నెలల్లోనే కులగణన చేస్తామని, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య సాక్షిగా చేసిన కామారెడ్డి డిక్లరేషన్ లోని పైరెండు హామీలను తక్షణమే అమలులోకి తేవాలని డిమాండ్ చేస్తున్నాం. ఇందులో భాగంగా, ఈ నెల 15న ఇందిరాపార్కు వద్ద బి.సి. కుల, సంఘాల ఐక్య వేదిక అధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాధర్నాను విజయవంతం చేయాలని సబ్బండ బి.సి బంధువులు తరలిరావాలని కోరారు.



# కొత్త మంత్రుల పూర్వాపరాలు

ఆంధ్రప్రదేశ్‌లో నూతన ప్రభుత్వం ఏర్పడింది. తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటములతో ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వంలో ఈ మూడు పార్టీలకు చెందిన మంత్రులు కొలువుదీరారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు నాల్గవసారి పదవి ప్రమాణ స్వీకారం చేయగా జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణం చేశారు. బిజెపికి చెందిన పలువురు మంత్రులుగా ప్రమాణం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో పదవీ బాధ్యతలు చేపట్టిన మంత్రుల పూర్వపరాలు ఇలా ఉన్నాయి.



### చంద్రబాబు నాయుడు

తెలుగు రాష్ట్రాల్లో సుదీర్ఘ కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన నాయకుడు. తొలిసారి 1970లో కాంగ్రెస్ పార్టీలో చేరి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. 1978లో చంద్రగిరి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అప్పటి ముఖ్యమంత్రి టి అంజయ్య కేబినెట్లో మంత్రిగా కూడా పనిచేశారు. ఆ తరువాత స్వర్గీయ ఎన్టీఆర్‌తో పరిచయం ఏర్పడి ఆయన రెండవ కుమార్తె భువనేశ్వరిని వివాహం చేసుకున్నారు. 1982లో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారు. అప్పటికే కాంగ్రెస్ లో కొనసాగుతున్న చంద్రబాబు అదే చంద్రగిరిలో టీడీపీ అభ్యర్థిపై పోటీ చేసి ఓడిపోయారు. ఆ తరువాత మామ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరారు. 1989లో వచ్చిన అసెంబ్లీ ఎన్నికల్లో కప్పం నుంచి బరిలో నిలిచిన చంద్రబాబు విజయం సాధించారు. అప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ప్రతిపక్షంలో కూర్చోవల్సి వచ్చింది. మరో ఐదేళ్ల తరువాత 1994లో వచ్చిన శాసనసభ ఎన్నికల్లో కుప్పం నుంచి గెలిచి ఎన్టీఆర్ క్యాబినెట్‌లో ఆర్థిక, రెవెన్యూ కీలక శాఖలకు మంత్రిగా కొనసాగారు. ఆ తరువాత చోటు చేసుకున్న కొన్ని రాజకీయ పరిణామాల దృాఎష్ట్యా తెలుగుదేశం పార్టీని తన చేతిలోకి తీసుకుని ముందుండి నడిపించారు. 1999లో మరోసారి కుప్పం నుంచి గెలిచి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. 2003లో చంద్రబాబుపై బాంబుదాడి జరిగి పెనుప్రమాదం నుంచి తృాఎటిలో తప్పించుకున్నారు. ఆ తరువాత జరిగిన 2004 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓడిపోయింది. 2004 నుంచి 2014 వరకు ప్రతిపక్ష నేతగా ఉండిపోయారు చంద్రబాబు. కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డిపై అసెంబ్లీలో ప్రతిపక్ష గొంతుకను గట్టిగా వినిపించారు. వైఎస్ఆర్ మరణానంతరం 2014 విభజిత ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన తొలి శాసనసభ ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడంతో మరోసారి ముఖ్యమంత్రిగా కొనసాగారు. 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీగా ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతో తలపడి అధికారం కోల్పోయారు. 2024 ఎన్నికల్లో మరోసారి తన సత్తా చాటి తిరిగి అధికారం అందుకున్నారు.



### కొల్లు రవీంద్ర
**మచిలీపట్నం (కృష్ణా జిల్లా)**

2005లో రాజకీయాల్లోకి ప్రవేశించారు. తెలుగుదేశం పార్టీ డివిజన్ అధ్యక్షుడిగా, 2007లో తెలుగు యువత జిల్లా అధ్యక్షుడిగా పని చేశారు. 2015 నుంచి కొల్లు ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు, అన్న క్యాంటీన్ల ద్వారా అన్నదానం కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం పొలిట్బ్యూరో సభ్యుడిగా, పార్టీ బీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నారు. 2014లో చంద్రబాబు హయాంలో ఎక్సైజ్, చేనేత, బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేశారు. గత ఎన్నికల్లో ఓటమిపాలై తాజాగా మచిలీపట్నం నుంచి భారీ మెజార్టీతో గెలిచారు.



### నాదెండ్ల మనోహర్
**(జనసేన) , తెనాలి (గుంటూరు జిల్లా)**

2004లో తెనాలి నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున శాసనసభకు ఎన్నికయ్యారు. 2009లో రెండోసారి విజయ నాదెండ్ల మనోహర్ (జనసేన), తెనాలి (గుంటూరు జిల్లా) 2004లో తెనాలి నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున శాసనసభకు ఎన్నికయ్యారు. 2009లో రెండోసారి విజయం సాధించి ఉమ్మడి రాష్ట్ర శాసనసభలో డిప్యూటీ స్పీకర్గా పని చేశారు. 2011లో శాసనసభ స్పీకర్గా ఎన్నికై 2014 వరకు ఆ పదవిలో కొనసాగారు. 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత 2018లో జనసేనలో చేరారు. ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్గా ఉన్నారు. 2019 ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. 2024లో జనసేన అభ్యర్థిగా బరిలోకి దిగి 50వేల ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. ప్రస్తుతం రాష్ట్ర మంత్రిగా మొదటిసారి అవకాశం దక్కించుకున్నారుసం సాధించి ఉమ్మడి రాష్ట్ర శాసనసభలో డిప్యూటీ స్పీకర్గా పని చేశారు. 2011లో శాసనసభ స్పీకర్గా ఎన్నికై 2014 వరకు ఆ పదవిలో కొనసాగారు. 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత 2018లో జనసేనలో చేరారు. ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్గా ఉన్నారు. 2019 ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. 2024లో జనసేన అభ్యర్థిగా బరిలోకి దిగి 50వేల ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు.



### కొణిదెల పవన్ కల్యాణ్
**(జనసేన), పిఠాపురం (కాకినాడ జిల్లా)**

1996లో సినీ జీవితంలోకి పవన్ కళ్యాణ్ అడుగు పెట్టారు. పవర్ స్టార్ ఇమేజ్తో పెద్ద ఎత్తున అభిమానులను సొంతం చేసుకున్నారు. 2008లో రాజకీయాల్లోకి వచ్చారు. సోదరుడు మెగాస్టార్ చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీలో యువజన విభాగం అధ్యక్షుడిగా వ్యవహరించారు. కామన్మెన్ ప్రొటెక్షన్ ఫోర్స్ (సీఎంపీఎఫ్) ట్రస్ట్ ద్వారా సేవలందించారు. ప్రజారాజ్యం పార్టీ కాంగ్రెస్లో విలీనంతో బయటకు వచ్చి 2014లో జనసేన పార్టీని స్థాపించారు. అప్పట్లో బిజెపి, తెలుగుదేశం పార్టీకి మద్దతు పలికారు. 2019లో బీఎస్పీ, వామపక్షాలతో పొత్తు పెట్టుకున్నారు. ఆ ఎన్నికల్లో భీమవరం, గాజువాకలో పోటీ చేసి రెండు చోట్లా ఓడిపోయారు. చంద్రబాబును అరెస్టు చేసిన సమయంలో రాజమహేంద్రవరం జైలులో ఆయన్ను కలుసుకొని బయటకు వచ్చిన పవన్ తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టుకుంటున్నట్లు ప్రకటించారు. 2024 ఎన్నికల్లో ఎన్డీయే కూటమిలో భాగంగా 21 అసెంబ్లీ, 2 పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేసి ఘన విజయం సాధించారు.



### కింజరాపు అచ్చెన్నాయుడు
**టెక్కలి (శ్రీకాకుళం జిల్లా)**

1995లో హరిశ్చంద్రపురం ఎమ్మెల్యేగా తొలిసారి ఎన్నికైన అచ్చెన్నాయుడు 1999, 2004 ఎన్నికల్లోనూ గెలుపొందారు. 2009 నియోజకవర్గాల పునర్విభజన నేపథ్యంలో టెక్కలి నుంచి పోటీచేసి ఓడిపోయారు. ఆ తర్వాత 2014లో అదే సీటు నుంచి గెలుపొంది ఐదేళ్ల పాటు మంత్రిగా పనిచేశారు. 2019 ఎన్నికల్లో గెలిచిన ప్పటికీ పార్టీ అధికారం కోల్పోవడంతో శాసనసభాపక్ష ఉపనేతగా వ్యవహరించారు. 2021లో పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా నియమితులయ్యారు. తాజా ఎన్నికల్లో 34వేల పైచిలుకు ఓట్లతో గెలుపొందారు.



### డాక్టర్ పొంగూరు నారాయణ
**నెల్లూరు సిటీ (నెల్లూరు జిల్లా)**

తెలుగుదేశం పార్టీలో చేరి సర్వే విభాగానికి పనిచేశారు. క్రమంగా క్రియాశీల రాజకీయాల్లోకి వచ్చారు. 2014లో చంద్రబాబు హయాంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి, అర్బన్ హౌసింగ్ శాఖల మంత్రిగా చేశారు. నెల్లూరు నారాయణ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో రోజుకు దాదాపు 13 వందల మంది నిరుపేద రోగులకు ఉచితంగా వైద్య సేవలందిస్తున్నారు. నారాయణ విద్యా సంస్థల ద్వారా విద్య నందిస్తున్నారు.



### ఆనం రామ - నారాయణ రెడ్డి,
**ఆత్మకూరు (నెల్లూరు జిల్లా)**

1983లో నెల్లూరు అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా విజయం సాధించారు. 1984లో రాష్ట్ర క్రీడామండలి చైర్మన్గా నియమితులయ్యారు. 1985లో రాపూరు అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ తరఫున గెలుపొంది ఆర్అండ్బీ మంత్రిగా పనిచేశారు. 1989 రాపూరు నుంచి ఓడిపోయి.. 1990లో ఏపీ వ్యాయామ ఉపాధ్యాయ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టారు. 1991లో కాంగ్రెస్ పార్టీలో చేరి 1999లో, 2004లోనూ రాపూరు నుంచి వరుసగా గెలుపొందారు. రాష్ట్ర సమాచార టూరిజం శాఖ మంత్రిగా పనిచేశారు. 2009 ఎన్నికల్లో ఆత్మకూరు నుంచి గెలిచి మున్సిపల్ మంత్రిగా వ్యవహరించారు. మాజీ సీఎంలు రోశయ్య, కిరణ్ కుమార్రెడ్డి మంత్రి వర్గంలోనూ పనిచేశారు.



### బీసీ జనార్దనరెడ్డి
**బనగానపల్లి (నంద్యాల జిల్లా)**

2014లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2019లో ఓటమిపాలైన ఆయన తాజా ఎన్నికల్లో బనగానపల్లి నుంచి 25వేలకు పైగా ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.



### నారా లోకేశ్
**మంగళగిరి (గుంటూరు జిల్లా)**

చంద్రబాబు నాయుడు అడుగుజాడల్లో రాజకీయాల్లోకి వచ్చిన లోకేశ్ తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్య దర్శిగా వ్యవహరిస్తున్నారు. 2017లో ఎమ్మెల్సీగా ఎన్నికై చంద్రబాబు మంత్రివర్గంలో ఐటీ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేశారు. 2019 ఎన్నికల్లో మంగళగిరి నుంచి పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యారు. 2023 జనవరిలో యువగళం పాదయాత్ర చేపట్టారు. 2024 ఎన్నికల్లో మంగళగిరి నుంచి పోటీ చేసి 91వేలకు పైగా మెజార్టీతో ఘన విజయం సాధించారు.



### అనిత వంగలపూడి
**పాయకరావుపేట (విశాఖపట్నం)**

ఉమ్మడి విశాఖ జిల్లా రాజవరంలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తూ రాజకీయాల్లోకి అడుగు పెట్టారు. 2014 ఎన్నికల్లో తొలిసారి పాయకరావుపేట నుంచి పోటీ చేసి విజయం సాధించారు. గత ఎన్నికల్లో కొవ్వూరు నుంచి ఓటమి పాలైన తర్వాత ఏపీ తెలుగుదేవం పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలిగా పనిచేశారు. ప్రస్తుతం తెదేపా పొలిట్ బ్యూరో సభ్యురాలిగా ఉన్నారు. తాజా ఎన్నికల్లో పాయకరావుపేట నుంచి మరోసారి గెలుపొంది మంత్రివర్గంలో చోటు దక్కించుకున్నారు.



### గుమ్మిడి సంధ్యారాణి
**సాలూరు (పార్వతీపురం మన్యం జిల్లా)**

రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన సంధ్యారాణి.. తొలుత ఉపాధ్యాయురాలిగా పని చేశారు. తండ్రి జన్ని ముత్యాలు స్ఫూర్తితో పాతికేళ్లకే రాజకీయాల్లోకి అడుగు పెట్టారు. 1999లో కాంగ్రెస్ తరఫున సాలూరు నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ను వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. 2009 అసెంబ్లీ, 2014 లోక్సభ ఎన్నికల్లోనూ ఓటమి తప్పలేదు. 2015లో తెలుగుదేశం పార్టీ నుంచి శాసనమండలికి ఎన్నికయ్యారు. 2020లో తెలుగుదేశం పార్టీ పొలిట్బ్యూరో సభ్యురాలిగా నియమితులయ్యారు. ఈసారి సాలూరు నియోజకవర్గంలో మాజీ ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొరపై గెలిచారు.



### అనగాని సత్యప్రసాద్, రేపల్లె
**(బాపట్ల జిల్లా)**

2009లో తెలుగుదేశం పార్టీలో చేరి రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ఆ ఎన్నికల్లో రేపల్లె నుంచి పోటీ చేసి మోపిదేవి వెంకట రమణ చేతిలో ఓడిపోయారు. 2014, 2019లో ఇదే స్థానం నుంచి పోటీ చేసి మోపిదేవిని ఓడించారు. తాజా ఎన్నికల్లో వరుసగా మూడోసారి గెలిచి చంద్రబాబు మంత్రివర్గంలో స్థానం పొందారు.



### వాసంశెట్టి సుభాష్
**రామచంద్రపురం**

శెట్టి బలిజ సామాజికవర్గానికి చెందిన సుభాష్ తాత సత్తిరాజు, తండ్రి సత్యం చెరి రెండు సార్లు అమలాపురం మున్సిపల్ కౌన్సిలర్లుగా పనిచేశారు. తల్లి కృష్ణకుమారి ప్రస్తుతం కౌన్సిలర్. ఎస్ఏఎఫ్ స్వచ్ఛంద సంస్థ సేవా కార్యక్రమాల ద్వారా శెట్టిబలిజ సామాజికవర్గంలో సుభాష్ పట్టు సాధించారు.

2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా రామచంద్రపురం నుంచి ఎమ్మెల్యేగా నెగ్గారు. గతంలో వైఎస్సార్సీపీలో పనిచేశారు.



### పయ్యావుల కేశవ్
**ఉరవకొండ (అనంతపురం)**

1994లో ఎన్టీఆర్ పిలుపుతో ఉరవకొండ నియోజకవర్గం నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి, తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. 1994, 2004, 2009, 2019లో ఎమ్మెల్యేగా పని చేశారు. 2015 నుంచి 2019 వరకు స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీగా పని చేశారు. 2024లో ఐదోసారి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2019 ఎన్నికల్లో ఫ్యాన్ గాలిని తట్టుకొని ఉరవకొండ నుంచి పయ్యావుల కేశవ్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. టీడీపీ ప్రజా పద్దుల కమిటీ ఛైర్మన్గా అవకాశం కల్పించారు. రాజకీయంగా సుదీర్ఘ అనుభవం ఉన్నా, ఇప్పటివరకూ మంత్రిగా అవకాశం రాలేదు. మొదటి సారిగా మంత్రి బాధ్యతలు చేపట్టారు.



### ఎన్ఎండీ ఫరూక్
**నంద్యాల నంద్యాల జిల్లా**

1981లో నంద్యాల మున్సిపల్ కౌన్సిలర్గా రాజకీయ జీవితం ప్రారంభించారు. 198 5లో తొలిసారి నంద్యాల ఎమ్మెల్యేగా గెలుపొంది అప్పట్లో చక్కెర పరిశ్రమ మంత్రిగా పనిచేశారు. 1994లో రెండోసారి ఎమ్మెల్యే గా ఎన్నికై డిప్యూటీ స్పీకర్గా బాధ్యతలు నిర్వర్తించారు. 1999లో మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొంది, మున్సిపల్ శాఖ, విద్యాశాఖ, ఉర్దూ అకాడమీ మంత్రిగా పనిచేశారు. 2017లో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. 201718లో శాసనమండలి ఛైర్మన్గా బాధ్యతలు నిర్వర్తించారు. 201819 మధ్య ఆరోగ్యశాఖ, మైనార్టీ శాఖల మంత్రిగా వ్యవహరించారు.



### డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
**కొండపి (ప్రకాశం జిల్లా)**

కొండపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యునిగా పనిచేసిన వీరాంజనేయస్వామి దామచర్ల ఆంజనేయులు కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి వచ్చారు. 2014లో తొలిసారి కొండపి స్థానం నుంచి విజయం సాధించారు. అదే నియోజకవర్గం నుంచి వరుసగా మూడు సార్లు గెలిచారు. 201419 మధ్య టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యుడిగా పనిచేశారు. 201924 వరకు తెలుగుదేశం శాసన సభాపక్షానికి విప్గా వ్యవహరించారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శిగానూ పనిచేశారు.



### ఎస్ సవిత పెనుకొండ
**(శ్రీసత్యసాయి జిల్లా)**

సవిత తండ్రి ఎస్ రామచంద్రరెడ్డి ఎంపీగా, మంత్రిగా పనిచేశారు. ఆయన వారసురాలిగా రాజకీయాల్లోకి అడుగుపెట్టిన సవిత 2024 ఎన్నికల్లో తొలిసారి పోటీ చేశారు. 33 వేల మెజార్టీతో విజయం సాధించారు. 201719 వరకు రాష్ట్ర కురుబ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్పర్సన్గా పనిచేశారు. పెనుకొండ పట్టణంలో కొన్నేళ్లుగా అన్న క్యాంటీన్ నిర్వహిస్తూ రూ. 5 భోజనం అందిస్తున్నారు. రాష్ట్రంలో కురుబ సామాజిక వర్గం నుంచి సవిత ఒక్కరే ఎమ్మెల్యేగా గెలుపొందారు.



### సత్యకుమార్ యాదవ్
**(బిజెపి), ధర్మవరం**

మదనపల్లిలో చదువుకుంటున్న సమయంలో ఏబీవీపీ తరఫున కళాశాల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడి వద్ద కొంత కాలం వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేశారు. సత్యకుమార్ సేవలను గుర్తించిన బిజెపి 2018లో జాతీయ కార్యదర్శిగా నియమించింది. ప్రస్తుతం ఆయన ఉత్తరప్రదేశ్ రాష్ట్ర పార్టీ వ్యవహారాల సహ ఇన్చార్జిగా, అండమాన్ నికోబార్ ఇన్చార్జిగా కొనసాగుతున్నారు.



### టీజీ భరత్
**కర్నూలు (కర్నూలు జిల్లా)**

తండ్రి టీజీ వెంకటేశ్ వారసత్వంతో రాజకీయాల్లోకి వచ్చిన భరత్ 2019 ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. తాజా ఎన్నికల్లో గెలిచి తొలిసారి శాసనసభలో అడుగు పెడుతున్నారు.



### నిమ్మల రామానాయుడు
**పాలకొల్లు పశ్చిమ గోదావరి జిల్లా**

రామానాయుడు తెలుగు దేశం పార్టీ తరఫున వరు సగా మూడు సార్లు ఎమ్మె ల్యేగా గెలిచారు. 2019 లో రాష్ట్రంలో వైఎస్సా ర్సీపీకి అత్యధిక స్థానాలు దక్కినప్పటికీ 17వేల మెజార్టీతో విజయం సాధించారు. తాజా ఎన్నికల్లోనూ నియోజ కవర్గంలో 70 శాతం ఓటింగ్ సాధించారు.



### కందుల దుర్గేశ్
**(జనసేన), నిడదవోలు**

కాంగ్రెస్ నుంచి రాజకీయాల్లోకి వచ్చిన దుర్గేశ్ వివిధ హోదాల్లో పనిచేసి ఎమ్మెల్సీ అయ్యారు. తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా పని చేశారు. 2014 ఎన్నికల్లో రాజమహేంద్రవరం లోక్ సభ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగి ఓటమి పాలయ్యారు. 2018 ఆగస్టు 30న జనసేనలో చేరిన దుర్గేశ్ 2019 శాసనసభ ఎన్నికల్లో రాజమహేంద్రవరం రూరల్ నుంచి పోటీచేసి ఓటమి పాలయ్యారు. తాజా ఎన్నికల్లో నిడదవోలు నుంచి నెగ్గి మంత్రి వర్గంలో స్థానం సంపాదించుకున్నారు.



### గొట్టిపాటి రవికుమార్
**అద్దంకి (బాపట్ల జిల్లా)**

గ్రానైట్ వ్యాపారి అయిన గొట్టిపాటి రవికుమార్ 2004లో ప్రకాశం జిల్లా మార్టూరు నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. 2009 నియోజకవర్గాల పునర్విభజనలో మార్టూరు రద్దవ్వడంతో అద్దంకికి మారి అక్కడి నుంచి విజయం సాధించారు. 2014లో వైఎస్సార్సీపీ అభ్యర్థిగా పోటీ చేసి మరోసారి ఎమ్మెల్యే అయ్యారు. 2016లో తెలుగుదేశం పార్టీలో చేరి 2019, 2024 ఎన్నికల్లో గెలిచారు. చంద్రబాబు మంత్రివర్గంలో చోటు దక్కడంతో తొలిసారి మంత్రి అయ్యారు.



### కొలుసు పార్థసారథి
**నూజివీడు (ఏలూరు జిల్లా)**

రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం. తండ్రి కొలుసు పెద్దారెడ్డయ్య మచిలీపట్నం లోక్సభ నుంచి రెండు సార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. తండ్రి వారసత్వంగా రాజకీయాల్లోకి వచ్చిన ఆయన 2004లో తొలుత ఉయ్యూరు నుంచి గెలుపొందారు. ఆ తర్వాత 2009, 2019లో పెనమలూరు నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్రెడ్డి హయాంలో మంత్రిగా పనిచేశారు. ఎన్నికలకు కొద్ది నెలల ముందే టీడీపీలో చేరి నూజివీడు నుంచి గెలుపొందారు.



### కొండపల్లి శ్రీనివాస్
**గజపతినగరం విజయనగరం జిల్లా**

సాఫ్ట్వేర్ ఇంజినీర్గా పనిచేసిన శ్రీనివాస్ సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. ఈ ఎన్నికల్లో అనూహ్యంగా తెరపైకి వచ్చిన ఆయన తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేసి మంత్రి బొత్స సత్యనారాయణ సోదరుడు బొత్స అప్పల నర్సయ్యపై 24,302 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.



### మండిపల్లి రాంపస్రాద్ రెడ్డి
**రాయచోటి (అన్నమయ్య జిల్లా)**

సమైక్యాంధ్ర పార్టీ తరఫున రాంప్రసాద్ రెడ్డి రాయచోటి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి చెందారు. 2023 డిసెంబర్లో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఇటీవలి ఎన్నికల్లో వైఎస్సార్సీపీకి గట్టి పట్టున్న రాయచోటిలో 2495 ఓట్ల మెజార్టీతో గడికోట శ్రీకాంత్ రెడ్డిని ఓడించారు.



## చరిత్ర సృష్టించిన పూరన్.. గేల్ ఆల్‌టైమ్ రికార్డు బ్రేక్

టీ20 వరల్డ్ కప్లో ఆతిథ్య జట్టు వెస్టిండీస్ హ్యాట్రిక్ విజయాలతో హోరెత్తిస్తోంది. ట్రిండాడ్ వేదికగా గురువారం న్యూజిలాండ్తో జరిగిన మ్యాచ్లో ఆల్రౌండ్ షోతో అదరగొట్టి 13 పరుగుల తేడాతో నెగ్గింది. ఈ గెలుపుతో సూపర్-8కు అర్హత సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన విండీస్ నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి 149 పరుగులు చేసింది. షెర్ఫాన్ రూథర్ఫర్డ్ (68 నాటౌట్; 39 బంతుల్లో, 2 ఫోర్లు, 6 సిక్సర్లు) అజేయ అర్ధశతకంతో చెలరేగాడు.

బౌల్ట్ (3/16) మూడు, సౌథీ (2/21), ఫెర్గూసన్ (2/27) చెలరేగడంతో వెస్టిండీస్ మొదట 30 పరుగులకే సగం వికెట్లు కోల్పోయింది. తొలి ఓవర్ నుంచే వికెట్ల వేట మొదలుపెట్టిన కివీస్ బౌలర్లు విండీస్ బ్యాటర్లకు చుక్కలు చూపించారు. ఈ దశలో బ్యాటింగ్కు వచ్చిన రూథర్ఫర్డ్ ఇన్నింగ్స్ను చక్కదిద్దాడు. లోయర్ ఆర్డర్ బ్యాటర్లతో స్కోరుబోర్డు ముందుకు నడిపించి పోరాడే లక్ష్యాన్ని కివీస్ ముందు ఉంచాడు.

అనంతరం ఛేదనలో న్యూజిలాండ్ 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి 136 పరుగులే చేసింది.గ్లెన్ ఫిలిప్స్ (40; 33 బంతుల్లో, 3 ఫోర్లు, 2 సిక్సర్లు) టాప్ స్కోరర్. మిచెల్ శాంట్నర్ (21 నాటౌట్; 12 బంతుల్లో, 3 సిక్సర్లు) ఆఖర్లో దూకుడుగా ఆడాడు. అల్జారీ జోసెఫ్ (4/19), మోటియ్ (3/25) సత్తాచాటారు. అయితే వెస్టిండీస్ ఇన్నింగ్స్లో 12 బంతుల్లో 17 పరుగులు చేసిన నికోలస్ పూరన్ చరిత్ర సృష్టించాడు. యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ రికార్డును బ్రేక్ చేశాడు.వెస్టిండీస్ తరఫున టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా పూరన్ రికార్డు సాధించాడు. 83 ఇన్నింగ్స్లో పూరన్ 25 సగటు, 134 స్ట్రైక్రేటుతో 1914 పరుగులు చేశాడు. ఇందులో 11 అర్ధశతకాలు ఉన్నాయి. అంతకుముందు ఈ రికార్డు క్రిస్ గేల్ పేరిట ఉండేది. గేల్ 75 ఇన్నింగ్స్లో 27 సగటు, 137 స్ట్రైక్రేటుతో 1899 పరుగులు చేశాడు. క్రిస్ గేల్ 14 హాఫ్ సెంచరీలు సాధించాడు. కాగా, లీగ్ స్టేజ్లో వెస్టిండీస్ తమ చివరి మ్యాచ్ను సోమవారం అఫ్గానిస్థాన్తో ఆడనుంది. ఈ మ్యాచ్లో గెలిస్తే వెస్టిండీస్ టేబుల్ టాపర్గా తమ స్థానాన్ని సుస్థిరం చేసుకుంటుంది.

# సిరాజ్‌పై వేటు వేయడమే మంచిది



టీ20 వరల్డ్ కప్-2024లో భారత్ సూపర్-8కు చేరుకుంది. హ్యాట్రిక్ విజయాలతో హోరెత్తించి మరో మ్యాచ్ మిగిలుండగానే లీగ్ దశను అధిగమించింది. ఐర్లాండ్పై ఎనిమిది వికెట్ల తేడాతో, పాకిస్థాన్పై ఆరు పరుగులు, అమెరికాపై ఏడు వికెట్ల తేడాతో టీమిండియా గెలిచింది. అయితే ఈ మ్యాచ్లన్నీ న్యూయార్క్లోని నాసా కౌంటీ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగాయి. మందకొడి పిచ్పై పేసర్లకు స్వర్గధామంగా ఈ స్టేడియం నిలిచింది.

ఇక శనివారం కెనడాతో జరగనున్న ఆఖరి లీగ్ మ్యాచ్కు ఫ్లోరిడాలోని లాండర్హిల్ వేదిక కానుంది. ఆ తర్వాత సూపర్-8 మ్యాచ్ల కోసం భారత్ కరేబియన్ దీవులకు వెళ్లాల్సి ఉంది. సూపర్-8 పోరులతో పాటు సెమీఫైనల్స్, ఫైనల్ మ్యాచ్లు వెస్టిండీస్లో జరగనున్నాయి. అయితే విండీస్ పిచ్లు ఫాస్ట్ బౌలర్ల కంటే స్పిన్నర్లకు ఎక్కువ అనుకూలంగా ఉంటాయి. ఈ నేపథ్యంలో టీమిండియా ఇద్దరు పేసర్లతోనే బరిలోకి దిగాలని, మహ్మద్ సిరాజ్పై వేటు వేయాలని దిగ్గజ స్పిన్నర్ అనిల్ కుంబ్లే పేర్కొన్నాడు.

జస్ప్రీత్ బుమ్రాతో పాటు అమెరికా మ్యాచ్లో నాలుగు వికెట్లతో విజృంభించిన అర్షదీప్ సింగ్ను తుదిజట్టులో కొనసాగించాలని కుంబ్లే సూచించాడు. హార్దిక్ పాండ్య మూడో పేసర్గా జట్టులో సేవలందిస్తాడని, జట్టులో మూడో స్పిన్నర్ను తీసుకోవాలని కుంబ్లే పేర్కొన్నాడు. వెస్టిండీస్లోని పిచ్లపై ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగడమే భారత్కు మంచిదని అభిప్రాయపడ్డాడు. బుధవారం యూఎస్ఏతో జరిగిన మ్యాచ్లో అర్షదీప్ నాలుగు ఓవర్లలో తొమ్మిది పరుగులే ఇచ్చి నాలుగు వికెట్లు పడగొట్టాడు.

"ఇద్దరు ఫాస్ట్ బౌలర్లు, హార్దిక్ పాండ్యతో భారత్ ఆడాలనుకుంటే జస్ప్రీత్ బుమ్రాతో పాటు మహ్మద్ సిరాజ్ కంటే అర్షదీప్ సింగ్ మెరుగైన ఎంపిక అవుతాడు. పాకిస్థాన్తో జరిగిన పోరులో ఆఖరి ఓవర్ వేసిన విధానం, పొట్టి ఫార్మాట్లో భిన్నమైన ప్రదేశాల్లో బంతులు సంధించే తీరుతో అర్షదీప్ సింగ్ బెటర్ ఆప్షన్గా మారాడు. అంతేగాక అర్షదీప్ ఎడమచేతి వాటం బౌలర్. ఇది జట్టు బౌలింగ్లో వైవిధ్యాన్ని తీసుకువస్తుంది. గత మ్యాచ్లో మంచి ప్రదర్శనతో అతడు ఆత్మవిశ్వాసంతో ఉన్నాడు" అని అనిల్ కుంబ్లే పేర్కొన్నాడు. పాకిస్థాన్ విజయానికి ఆఖరి ఓవర్లో 18 పరుగులు అవసరమవ్వగా అర్షదీప్ తొలి బంతికి వికెట్ తీసి 11 పరుగులే ఇచ్చాడు.

## చరిత్ర సృష్టించిన రోహిత్..
## దాదా రికార్డు బ్రేక్!



టీ20 వరల్డ్ కప్లో హాట్ ఫేవరెట్గా బరిలోకి దిగిన భారత్ హ్యాట్రిక్ విజయాలతో సూపర్-8 దశకు చేరుకుంది. బుధవారం నాసా కౌంటీ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా అమెరికాతో జరిగిన మ్యాచ్లో టీమిండియా ఏడు వికెట్ల తేడాతో నెగ్గింది. నిప్పులు చెరిగే బంతులతో విజృంభించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన అర్షదీప్ సింగ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అందుకున్నాడు.

మొదట బ్యాటింగ్ చేసిన అమెరికా నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లకు 110 పరుగులు చేసింది. నితీశ్ కుమార్ (27; 23 బంతుల్లో, 2 ఫోర్లు, 1 సిక్సర్), స్టీవెన్ టేలర్ (24; 30 బంతుల్లో, 2 సిక్సర్లు) టాప్ స్కోరర్లు. అర్షదీప్ సింగ్ (4/9) నాలుగు, హార్దిక్ పాండ్య (2/14) రెండు, అక్షర్ పటేల్ (1/25) ఒక వికెట్ తీశారు. అనంతరం ఛేదనలో భారత్ 18.2 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సాధించింది. ఛేదన ఆరంభంలోనే స్టార్ ప్లేయర్లు విరాట్ కోహ్లి (గోల్డెన్ డకౌట్), రోహిత్ శర్మ (3; 6 బంతుల్లో) ఔటైనప్పటికీ సూర్యకుమార్ యాదవ్ (50 నాటౌట్, 49 బంతుల్లో, 2 ఫోర్లు, 2 సిక్సర్లు) జట్టును విజయతీరాలకు చేర్చాడు. శివమ్ దూబె (31 నాటౌట్; 35 బంతుల్లో, 1 ఫోర్, 1 సిక్సర్) కీలక ఇన్నింగ్స్ ఆడాడు.అయితే ఈ క్రమంలో భారత సారథి రోహిత్ శర్మ అరుదైన రికార్డు సాధించాడు. ఐసీసీ మెగా టోర్నీల్లో భారత్ తరఫున అత్యధిక విజయాలు సాధించిన రెండో కెప్టెన్గా హిట్మ్యాన్ చరిత్రకెక్కాడు.

ఐసీసీ మెగా ఈవెంట్లలో భారత్ను అత్యధిక సార్లు గెలిపించిన కెప్టెన్ల జాబితాలో ఎంఎస్ ధోనీ అగ్రస్థానంలో ఉన్నాడు. ధోనీ 58 మ్యాచ్లో 41 విజయాలు సాధించాడు. ఇక అమెరికా మ్యాచ్ కంటే ముందు రెండో స్థానంలో రోహిత్-దాదా ఉమ్మడిగా ఉన్నారు. తాజాగా యూఎస్ఏపై గెలవడంతో గంగూలీ రికార్డును హిట్మ్యాన్ బ్రేక్ చేశాడు. రోహిత్ 20 మ్యాచ్లో 17, గంగూలీ 22 మ్యాచ్లో 16 విజయాలు అందుకున్నారు. నాలుగో స్థానంలో ఉన్న విరాట్ కోహ్లి 19 మ్యాచ్లో 13 సార్లు జట్టును గెలిపించాడు.

# వచ్చే మ్యాచ్‌లో అతడు సెంచరీ సాధించడం పక్కా!

టీ20 వరల్డ్ కప్లో ఎన్నో అంచనాల మధ్య బరిలోకి దిగిన భారత్ సూపర్-8కు చేరింది. సునాయాసంగా లీగ్ స్టేజ్ను అధిగమిస్తుందనుకుంటే కష్టంతోనే తొలి దశను దాటింది. ఆడిన మూడింట్లో గెలిచింది. కానీ టీమిండియా అభిమానులు అసంతృప్తితోనే ఉన్నారు. మందకొడి పిచ్పై బ్యాటర్లు విఫలమయ్యారు. ఒక్కో మ్యాచ్లో ఓ బ్యాటర్ నిలబడటం, మిగిలిన పనిని బౌలర్లు పూర్తి చేయడంతో ఇండియా విజయతీరాలకు చేరింది.

అయితే తొలి రెండు మ్యాచ్ల అనంతరం శివమ్ దూబెపై విమర్శలు వెల్లువెత్తాయి. రింకూ సింగ్ను కాదని దూబెను వరల్డ్ కప్కు ఎంపిక చేయడం సెలక్టర్లు చేసిన పెద్ద తప్పు అని నెట్టింట చర్చ జోరుగా సాగింది. అంతేగాక అమెరికాతో జరిగిన మ్యాచ్లో దూబెకు బదులుగా సంజు శాంసన్ను తీసుకోవాలని డిమాండ్ వినిపించింది. కానీ దూబెపై నమ్మకం ఉంచిన టీమిండియా మేనేజ్మెంట్ ప్రతిఫలాన్ని పొందింది. సూర్యకుమార్ యాదవ్తో కలిసి దూబె కీలక ఇన్నింగ్స్ ఆడి యూఎస్ఏపై జట్టును గెలిపించాడు.

బుధవారం నాసా కౌంటీ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా అమెరికాతో జరిగిన మ్యాచ్లో టీమిండియా ఏడు వికెట్ల తేడాతో నెగ్గిన విషయం తెలిసిందే. మొదట అమెరికా ఎనిమిది వికెట్లకు 110 పరుగులు చేసింది. నితీశ్ కుమార్ (27; 23 బంతుల్లో, 2 ఫోర్లు, 1 సిక్సర్) టాప్ స్కోరర్. అర్షదీప్ సింగ్ (4/9) నాలుగు వికెట్లతో చెలరేగాడు. అనంతరం ఛేదనలో భారత్ 18.2 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సాధించింది. సూర్య (50 నాటౌట్, 49 బంతుల్లో, 2 ఫోర్లు, 2 సిక్సర్లు), దూబె (31 నాటౌట్; 35 బంతుల్లో, 1 ఫోర్, 1 సిక్సర్) జట్టును గెలిపించాడు.

కాగా, దూబె మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశాడు. అమెరికా మ్యాచ్ ముంగిట తనపై ఎలాంటి ఒత్తిడి లేదని తెలిపాడు. ప్రపంచకప్ ప్రారంభంలో ఫామ్లేమితో ఇబ్బంది పడ్డానని, కానీ జట్టు తనపై నమ్మకం ఉంచిందని అన్నాడు. కోచ్లు, సహాయక సిబ్బంది తనకు సాయం చేశారని పేర్కొన్నాడు. ఐపీఎల్లో దూకుడుగా ఆడినట్లు కఠిన పిచ్పై సిక్సర్లు కొట్టలేమని, అందుకే భిన్నంగా ఆడేందుకు ప్రయత్నించానని దూబె వెల్లడించాడు. పిచ్ ప్రభావంతో రంజీ ట్రోఫీ ఆడిన అనుభూతి కలిగిందని అన్నాడు.

మరోవైపు విరాట్ కోహ్లి గత స్కోర్లు 1, 4, గోల్డెన్ డకౌట్పై దూబె మాట్లాడుతూ.. కింగ్ కోహ్లి తర్వాతి మూడు మ్యాచ్లో సెంచరీ చేస్తాడని ఆశాభావం వ్యక్తం చేశాడు.

"విరాట్ కోహ్లి గురించి చెప్పడానికి ఏం లేదు.

నేను కోహ్లిని కాదు. కానీ కొన్ని సందర్భాల్లో అనూహ్యంగా ఔట్ కావాల్సిన పరిస్థితులు కలుగుతాయి.అయితే రాబోయే మూడు మ్యాచ్లో కోహ్లి సెంచరీలతో విరుచుకుపడతాడు. అతని ఆట ఏంటో మనకి తెలుసు" అని దూబె అన్నాడు.



## అశ్విన్ రికార్డును బ్రేక్ చేసిన అర్ష్‌దీప్ సింగ్!

టీ20 ప్రపంచకప్ లో భాగంగా అమెరికాతో జరిగిన మ్యాచ్ లో భారత జట్టు విజయం సాధించింది. ఈ గెలుపుతో టీమిండియా సూపర్-8లో అడుగు పెట్టింది. ఈ మ్యాచ్ లో తొలుత బ్యాటింగ్ చేసిన యూఎస్ జట్టును భారత పేసర్ అర్ష్దీప్ సింగ్ 4 వికెట్లు తీసి దెబ్బకొట్టాడు. తన 4 ఓవర్ల కోటాలో కేవలం 9 పరుగులు మాత్రమే ఇచ్చి 4 కీలక వికెట్లు పడగొట్టాడు.

ఇక నాలుగు వికెట్లతో రాణించిన అర్ష్దీప్ సింగ్ అరుదైన రికార్డును తన పేరున లిఖించుకున్నాడు. అలాగే పదేళ్ల రవిచంద్రన్ అశ్విన్ రికార్డును బ్రేక్ చేశాడు. టీ20 వరల్డ్ కప్ లో టీమిండియా తరఫున ఉత్తమ గణాంకాలను (4/9) నమోదు చేశాడు. ఇంతకుముందు ఈ రికార్డు (4/11) గణాంకాలతో అశ్విన్ పేరిట ఉంది. 2014 టీ20 ప్రపంచకప్ లో మీర్పూర్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్ లో ఈ స్పిన్నర్ 11 పరుగులు ఇచ్చి 4 వికెట్లు తీశాడు.

అలాగే మూడో స్థానంలో హర్భజన్ సింగ్ (4/12) ఉన్నాడు. 2012లో జరిగిన టీ20 వరల్డ్ కప్ లో ఇంగ్లండ్ తో మ్యాచ్ లో ఈ గణాంకాలను సాధించాడు. కాగా, నిన్నటి మ్యాచ్ లో బెస్ట్ బౌలింగ్ తో ఆకట్టుకున్న అర్ష్దీప్ సింగ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు కూడా సొంతం చేసుకున్నాడు.

# పాకిస్థాన్ సూపర్-8కు వెళ్లడానికి భారత్ సాయం! కంగుతిన్న అమెరికా

టీ20 వరల్డ్ కప్లో సూపర్-8 రేసు ఆసక్తికరంగా సాగుతోంది. ప్రతి గ్రూప్ నుంచి టాప్-2లో నిలిచే జట్లు తదుపరి దశకు అర్హత సాధిస్తాయనే విషయం తెలిసిందే. అయితే గ్రూప్-ఏ నుంచి భారత్ క్వాలిఫై కావడంతో మిగిలిన ఏకైక బెర్తు కోసం అమెరికా, పాకిస్థాన్ మధ్య తీవ్ర పోటీ ఏర్పడింది. హాట్ ఫేవరెట్గా టోర్నీలోకి అడుగుపెట్టిన టీమిండియా హ్యాట్రిక్ విజయాలతో లీగ్ దశను అధిగమించింది.

బుధవారం నాసా కౌంటీ ఇంటర్నేషనల్ స్టేడియంలో అమెరికాతో జరిగిన మ్యాచ్లో ఏడు వికెట్ల తేడాతో నెగ్గి సాధించి సూపర్-8కు చేరింది. అయితే యునైటెడ్ స్టేట్స్పై ఇండియా ఘన విజయం సాధించడం పాకిస్థాన్కు కలిసొచ్చింది. ప్రస్తుతం మూడు మ్యాచ్లు ఆడిన అమెరికా నాలుగు పాయింట్లు, +0.127 నెట్రన్రేటుతో రెండో స్థానంలో ఉంది. పాకిస్థాన్ మూడింట్లో ఒకటి నెగ్గి రెండు పాయింట్లు, +0.191 నెట్రన్రేటుతో మూడో స్థానంలో ఉంది.

అయితే భారత్ చేతిలో ఓడిన అమెరికా నెట్రన్రేటును కోల్పోయింది. నెట్రన్రేటు పరంగా చూస్తే అమెరికా కంటే పాకిస్థాన్ మెరుగైన స్థితిలో ఉంది. దీంతో పాక్ అవకాశాలు మెరుగయ్యాయి. కానీ పాకిస్థాన్ సూపర్-8కు అర్హత సాధించాలంటే అంత సులువు కాదు. భారత్ పరోక్షంగా సాయం చేసినప్పటికీ మిగిలిన ఫలితాలపై పాకిస్థాన్ ఆధారపడాల్సి ఉంది. పాకిస్థాన్ క్వాలిఫై కావాలంటే తమ చివరి మ్యాచ్లో ఐర్లాండ్పై తప్పక నెగ్గాలి. మరోవైపు ఐర్లాండ్ చేతిలో అమెరికా ఓడిపోవాలి.




అలా జరిగితే నెట్ రన్ రేటుతో సంబంధం లేకుండా పాకిస్థాన్ నేరుగా సూపర్-8కు చేరుకుంటుంది. కానీ భారత్కు గట్టి పోటీనిచ్చిన అమెరికా ఐర్లాండ్ ముందు తలవంచుతుందా అనేది ఆసక్తికరంగా మారింది. మరోవైపు పాకిస్థాన్ను మరో విషయం కలవరపెడుతోంది. వరుణుడు అమెరికా-ఐర్లాండ్, పాకిస్థాన్-ఐర్లాండ్ మ్యాచ్లకు ఆటంకం కలిగించడానికి సిద్ధంగా ఉన్నాడు. స్థానిక వాతావరణ శాఖ ప్రకారం ఈ రెండు మ్యాచ్లు జరిగే రోజు వర్షం పడే అవకాశాలు ఎక్కువగానే ఉన్నాయి. ఈ రెండింట్లో ఏ మ్యాచ్ రద్దయినా పాకిస్థాన్ ఇంటికి వెళ్లాల్సిందే!

ఎలా అంటే.. శుక్రవారం జరగాల్సిన అమెరికా-ఐర్లాండ్ మ్యాచ్ రద్దయితే ఇరు జట్లకు చెరో పాయింట్ ఇస్తారు. అప్పుడు యునైటెడ్ స్టేట్స్ ఖాతాలో అయిదు పాయింట్లు నిలుస్తాయి. ఆ తర్వాత ఐర్లాండ్పై పాక్ నెగ్గినా నాలుగు పాయింట్లతోనే లీగ్ ముగిస్తుంది. దీంతో అమెరికాను పాయింట్ల పరంగా పాక్ దాటలేదు. ఒకవేళ ఐర్లాండ్ చేతిలో అమెరికా ఓటమిపాలై, తమ మ్యాచ్ వర్షం కారణంగా రద్దయినా పాకిస్థాన్కు నష్టమే. ఆ సందర్భంలో అమెరికా నాలుగు పాయింట్లు, పాకిస్థాన్ మూడు పాయింట్లతోనూ లీగ్ స్టేజ్ను ముగిస్తుంది.

## ఆ ఇద్దరి వల్లే గెలిచాం: రోహిత్ శర్మ

సూర్యకుమార్ యాదవ్, శివమ్ దూబేల అసాధారణ బ్యాటింగ్తోనే విజయం సాధించామని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. టీ20 ప్రపంచకప్ 2024లో భాగంగా అమెరికాతో బుధవారం జరిగిన మ్యాచ్లో టీమిండియా 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన అమెరికా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 110 పరుగులు చేసింది. నితీష్ కుమార్(23 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్తో 27), స్టీవెన్ టేలర్(30 బంతుల్లో 2 సిక్సలతో 24) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో అర్ష్దీప్ సింగ్(4/9) నాలుగు వికెట్లు తీయగా.. హార్దిక్ పాండ్యా(2/14) రెండు వికెట్లు పడగొట్టాడు. అక్షర్ పటేల్(1/25)కు ఓ వికెట్ దక్కింది. అనంతరం లక్ష్యచేధనకు దిగిన టీమిండియా 18.2 ఓవర్లలో 3 వికెట్లకు 111 పరుగులు చేసి గెలుపొందింది. సూర్య హాఫ్ సెంచరీకి తోడుగా శివమ్ దూబే(35 బంతుల్లో ఫోర్, సిక్స్తో 31) రాణించారు. అమెరికా బౌలర్లలో సౌరభ్ నేత్రావల్కర్(2/18) రెండు వికెట్లు తీయగా.. అలీ ఖాన్(1/21) ఓ వికెట్ తీసాడు. ఈ గెలుపుతో టీమిండియా సూపర్ -8కు అర్హత సాధించింది.ఈ మ్యాచ్ అనంతరం తమ విజయంపై స్పందించిన రోహిత్ శర్మ.. శివమ్ దూబే, సూర్యకుమార్ యాదవ్లతో పాటు అమెరికా జట్టులోని భారత సంతతి ఆటగాళ్లపై ప్రశంసల జల్లు కురిపించాడు.

'ఇది కఠినమైన లక్ష్యమని తెలుసు. మేం పరిస్థితులకు తగ్గట్లు ఓపికగా బ్యాటింగ్ చేసి విజయాన్ని అందుకున్నాం. ముఖ్యంగా శివమ్ దూబే, సూర్యకుమార్ యాదవ్లు ఎంతో పరిణితితో బ్యాటింగ్ చేశారు. ఈ గెలుపు క్రెడిట్ వారిదే.అమెరికా జట్టులోని భారత క్రికెటర్లలో చాలా మంది మాతో కలిసి ఆడినవారే. వారి పురోగతి చాలా సంతోషాన్నిచ్చింది. టోర్నీలో కూడా వాళ్లు అద్భుత ప్రదర్శన కనబర్చారు. ఈ మ్యాచ్లో బౌలర్లదే పై చేయి అవుతుందని తెలుసు. ఈ వికెట్పై పరుగులు చేయడం చాలా కష్టం. మా బౌలర్లంతా అద్భుతంగా బౌలింగ్ చేశారు.ముఖ్యంగా అర్ష్దీప్ సింగ్ అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. టైమ్ వచ్చినప్పుడు దూబేను బౌలింగ్ ఆప్షన్గా వాడుకుంటాను. ఈ రోజు పిచ్ పేసర్లకు అనుకూలంగా ఉంది.

# పాకిస్థాన్ ఆశలు ఆవిరి.. టోర్నీ నుంచి ఔట్!




టీ20 వరల్డ్ కప్-2024లో పాకిస్థాన్ కథ లీగ్ స్టేజ్లోనే ముగిసేలా ఉంది. ఆఖరి మ్యాచ్లో ఐర్లాండ్పై గెలిచి, అంతేగాక అదృష్టంతో సూపర్-8కు చేరాలనుకున్న పాకిస్థాన్ ఆశలు ఆవిరయ్యేలా ఉన్నాయి. గ్రూప్-ఏలో ఉన్న పాకిస్థాన్ ఆడిన మూడు మ్యాచ్లో కేవలం ఒక్క విజయమే సాధించిన విషయం తెలిసిందే. రెండు పాయింట్లు, +0.191 నెట్రన్రేటుతో టేబుల్లో మూడు స్థానంలో ఉంది.

తొలి మ్యాచ్లో అమెరికా చేతిలో పాకిస్థాన్ సూపర్ ఓవర్లో ఓడింది. ఆ తర్వాత ఉత్కంఠ భరితంగగా సాగిన మ్యాచ్లో భారత్తో ఆరు పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఇక మొదటి రెండింట్లో ఓటమిపాలైనప్పటికీ కెనడాపై ఏడు వికెట్ల తేడాతో నెగ్గి పాకిస్థాన్ మెరుగైన రనటుతో సూపర్-8 రేసులో ఉంది. అయితే తదుపరి దశకు చేరుకోవాలంటే ఫ్లోరిడాలోని లాడర్హిల్ స్టేడియంలో ఆదివారం ఐర్లాండ్తో జరగాల్సిన మ్యాచ్లో పాకిస్థాన్ తప్పక గెలవాలి.

అంతేగాక లాడర్హిల్ స్టేడియంలో శుక్రవారం ఐర్లాండ్ చేతిలో అమెరికా ఓడిపోవాల్సి ఉంటుంది. మ్యాచ్ ఫలితాలు ఇలా వస్తే నెట్రన్రేటుతో సంబంధం లేకుండా పాకిస్థాన్ సూపర్-8కు చేరుకుంటుంది. ఎందుకంటే ఇప్పటికే యూఎస్ఏ కంటే పాక్ మెరుగైన నెట్రన్రేటు కలిగి ఉంది. అయితే ఫ్లోరిడాలో మ్యాచ్లు సజావుగా సాగే పరిస్థితులు లేవు. గత కొన్ని రోజులుగా వరుణుడు తీవ్ర ప్రతాపం చూపిస్తున్నాడు. వర్షాల ధాటికి వరదలు పోటెత్తుతున్నాయి.

అమెరికా- ఐర్లాండ్ మ్యాచ్ జరిగే శుక్రవారం కూడా వర్షం పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కేవలం ఈ మ్యాచ్కు మాత్రమే కాదు. లాడర్హిల్లో శనివారం జరిగే ఇండియా వర్సెస్ కెనడా, ఆదివారం జరిగే పాకిస్థాన్ వర్సెస్ ఐర్లాండ్ మ్యాచ్కు వర్షం ముప్పు ఉంది. అయితే అమెరికా-ఐర్లాండ్ లేదా పాకిస్థాన్-ఐర్లాండ్ మ్యాచ్లలో వర్షం కారణంగా ఏ పోరు రద్దయినా పాకిస్థాన్ ఇంటిముఖం పట్టాల్సిందే. ఎందుకంటే మ్యాచ్ రద్దయితే ఇరు జట్లకు చెరో పాయింట్ ఇస్తారు.

అప్పుడు యునైటెడ్ స్టేట్స్ ఖాతాలో అయిదు పాయింట్లు నిలుస్తాయి. ఆ తర్వాత ఐర్లాండ్పై పాక్ నెగ్గినా నాలుగు పాయింట్లతోనే లీగ్ ముగిస్తుంది. దీంతో అమెరికాను పాయింట్ల పరంగా పాక్ దాటలేదు. ఒకవేళ ఐర్లాండ్ చేతిలో అమెరికా ఓటమిపాలై, తమ మ్యాచ్ వర్షం కారణంగా రద్దయినా పాకిస్థాన్కు నష్టమే. ఆ సందర్భంలో అమెరికా నాలుగు పాయింట్లు, పాకిస్థాన్ మూడు పాయింట్లతోనూ లీగ్ స్టేజ్ను ముగిస్తుంది.

## కోహ్లీ.. ఇది గుర్తుపెట్టుకో
## గోల్డెన్ డకౌట్‌పై స్పందించిన గవాస్కర్



టీ20 వరల్డ్ కప్కు తనని ఎంపిక చేయొద్దని చర్చ జోరుగా సాగుతున్న సమయంలో బ్యాటుతోనే విరాట్ కోహ్లి విమర్శకులకు సమాధానమిచ్చాడు. ఐపీఎల్లో పరుగుల వరద పారించి ఆరెంజ్ క్యాప్ను అందుకున్నాడు. భారీ అంచనాలతో మెగాటోర్నీలో బరిలోకి దిగాడు. కానీ ప్రపంచకప్లో కోహ్లి వరుసగా 1, 4, 0 పరుగులతో అభిమానులను నిరాశపరుస్తున్నాడు.

ఆఖరి వరకు నిలబడి మ్యాచ్ను గెలిపించే సత్తా ఉన్న కోహ్లి తొలి వికెట్ రూపంలో మైదానానికి చేరుకుంటున్నాడు. న్యూయార్క్ వేదికగా బుధవారం అమెరికాతో జరిగిన మ్యాచ్లో ఏకంగా గోల్డెన్ డకౌటయ్యాడు. సౌరభ్ నేత్రావల్కర్ వేసిన బంతిని వెంటాడి వికెట్ కీపర్ చేతికి చిక్కాడు. అయితే కఠిన ప్రత్యర్థులు లేకపోవడంతో కోహ్లి ఫామ్ కోల్పోయినా భారత్ లీగ్ స్టేజ్ను దాటేసింది. కానీ తర్వా సూపర్-8, సెమీస్, ఫైనల్లో భారత్ స్ట్రాంగ్ టీమ్లో తలపడాల్సి ఉంటుంది.


ఈ నేపథ్యంలో కోహ్లి గురించి మరోసారి చర్చ సాగుతోంది. అయితే కోహ్లి ఫామ్ గురించి ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ అన్నాడు. తక్కువ స్కోరు చేసినంత మాత్రాన బ్యాటింగ్ సరిగా చేయట్లేదని నిర్ధారించలేమని, కొన్ని చక్కని బంతులకు వికెట్ కోల్పోవచ్చని పేర్కొన్నాడు. కోహ్లిపై నమ్మకం ఉంచాలని, తిరిగి అతను గొప్పగా సత్తాచాటుతాడని గవాస్కర్ తెలిపాడు.

"ప్రతి ఆటగాడికి అత్యంత ప్రేరణ ఇచ్చే అంశం దేశం తరఫున మ్యాచ్లు గెలవడమే. కోహ్లి గత కొన్నేళ్లుగా దేశం కోసం ఎంతో చేశాడు, ఎన్నో మ్యాచ్లు గెలిపించాడు. అది తనకి గుర్తుండే ఉంటుంది. అయితే ఇప్పుడు తొలి దశలోనే ఉన్నాం. కానీ ఆ తర్వాత సూపర్-8, సెమీఫైనల్స్, ఫైనల్స్ జరగనున్నాయి. ఈ స్థితిలో కోహ్లి చేయాల్సింది ఏంటంటే.. ఓపిక, ఆత్మవిశ్వాసంతో ఆడాలి. ఇది కోహ్లి తప్పక చేయగలడు"

"మూడు సార్లు స్వల్ప స్కోరుకే ఔటైనంత మాత్రాన కోహ్లి బ్యాటింగ్ సరిగా చేయట్లేదని భావించలేం. కొన్నిసార్లు మంచి బంతులకు వికెట్లు కోల్పోవాల్సి వస్తుంది. మరికొన్ని సార్లు స్లిప్లో ఉన్న ఫీల్డర్ నుంచి బంతి బౌండరీకి వెళ్తుంటుంది. అమెరికాతో మ్యాచ్లో కోహ్లికి అలా జరగలేదు. కాబట్టి అతని గురించి ఆందోళన అవసరం లేదు. అతనిపై నమ్మకం ఉంచాలంతే. తప్పక సత్తాచాటుతాడు" అని సునీల్ గవాస్కర్ అన్నాడు.

# 'హరోం హర' వరల్డ్ బిల్డింగ్, బ్యాక్ డ్రాప్ చాలా ఫ్రెష్ గా వుంటుంది నా క్యారెక్టర్ ఆడియన్స్ కి గుర్తుండిపోతుంది

హీరో సుధీర్ బాబు మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'హరోం హర'. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ జి నాయుడు గ్రాండ్‌గా నిర్మించిన ఈ ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్‌కి సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వం వహించారు. ఇప్పటికే విడుదలైన సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్స్ గా అలరిస్తున్నాయి. టీజర్, ట్రైలర్ ట్రెమండస్ రెస్పాన్స్ తో హ్యూజ్ హైప్ క్రియేట్ చేశాయి. జూన్ 14న హరోం హర గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరో సుధీర్ బాబు విలేకరుల సమావేశంలో మూవీ విశేషాలని పంచుకున్నారు. డైరెక్టర్ జ్ఞానసాగర్ సెహరి లాంటి రొమాంటిక్ కామెడీ తీశారు. రెండో సినిమాగా హరోం హర లాంటి యాక్షన్ కథ చెప్పినప్పుడు మీకు ఎలా అనిపించింది? నేను ముందు సెహరి చూడ లేదు. తను నాకు కథ చెప్పడానికి వచ్చినప్పుడు కూడా ఏదైనా లవ్ స్టోరీ చెప్తారేమో అనుకున్నాను. హరోం హర కథ చెప్పిన తర్వాత చిన్న షాక్ కి గురయ్యాను. తర్వాత సెహరి చూశాను. సెహరి తన కథ కాకపోయినా తను పుల్ చేసిన విధానం నాకు చాలా నచ్చింది. పేపర్ మీద వున్నది విజువల్ గా ప్రజెంట్ చేయడం డైరెక్టర్ మెయిన్ క్యాలిటీ. సెహరిని అలా ప్రజెంట్ చేయగలిగారు. హరోం హర వరల్డ్ బిల్డింగ్ తనకి ఇంకా ఈజీ అనిపించింది. తను కుప్పం నుంచే వచ్చారు. జనరల్‌గా నాకు కథ నచ్చితే మరో ఆలోచన లేకుండా చేసేస్తాను. హరోం హర చాలా అథంటిక్‌గా చేసిన కమర్షియల్ సినిమా. ఆడియన్స్ కి ఓ కొత్త వరల్డ్ చూసిన ఫీల్ వస్తుంది. ట్రైలర్ చూసి మహేష్ గారు కూడా ఇదే అన్నారు. వరల్డ్ బిల్డింగ్, బ్యాక్ డ్రాప్ ఫ్రెష్ గా వున్న సినిమాలని ప్రేక్షకులు ఇష్టపడుతున్నారని చెప్పారు. మహేష్ గారు చాలా ఎక్సయిటెడ్ గా వున్నారు. యాక్షన్ సీన్స్ చాలా బావున్నాయని చెప్పారు. సూపర్ స్టార్ కృష్ణ గారు ఎప్పుడూ యాక్షన్ క్యారెక్టర్స్ చేయమని చెప్పేవారు. ఈ సినిమా అయితే ఆయనకి చాలా నమ్మకంగా చూపించేవాడిని. 'ఇంక సెప్పేదేమ్ లేదు.. సేసేదే' అనే డైలాగ్ సినిమాలో చాలా చోట్ల వస్తుంది. దర్శకుడు ఈ కథని రాసుకున్నపుడు ఆ పిరియడ్ నుంచి కొన్ని ఇన్సిడెంట్స్‌ని స్ఫూర్తిగా తీసుకున్నాడు. ఇందులో హీరో ల్యాబ్ అసిస్టెంట్. ఆ రోజుల్లో తనకి గన్ తయారు చేసే నాలెడ్జ్ వుందని చూస్తునపుడు అర్ధమైపోతుంది. 80 బ్యాక్ డ్రాప్ అథంటిసిటీని తీసుకొచ్చింది.



# 'దేవర' డేట్ మారిందా?



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'దేవర'. ప్రముఖ దర్శకుడు కొరటాల శివ డైరెక్షన్‌లో ఈ మూవీ అత్యద్భు తంగా, శరవేగంగా చిత్రీకరణను జరుపుకుంటోంది. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ సినిమాలో మరో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ కీలక పాత్రను పోషిస్తున్నారు. చిత్ర యూనిట్ 'దేవర' మూవీ కొత్త రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేసింది. ప్రేక్షకులకు ఈ హై యాక్షన్ ఎంటర్ టైనర్‌తో మంచి సినిమాటిక్ ఎక్స్‌పీరియె న్స్‌ను అందించటానికి దీన్ని రెండు భాగాలుగా రూపొం దిస్తున్నారు. అందులో తొలి భాగం 'దేవర: పార్ట్ 1', సెప్టెంబర్ 27న తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మల యాళ భాషల్లో విడుదలకానుంది. ఎంటైర్ ఇండియాలోని సినీ ప్రేక్షకు లను ఆకట్టుకునేలా ఈ పాన్ ఇండియా భారీ చిత్రాన్ని విడుదల చేయటానికి ఇదే కరెక్ట్ డేట్ అని మేకర్స్ భావిస్తున్నారు. తాజా రిలీజ్ డేట్ అనౌన్స్మెంట్‌తో 'దేవర' చిత్రంపై అంచనాలు మరింతగా పెరిగాయి. ఎన్టీఆర్ పవ ర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజన్స్, కొరటాల శివ టేకింగ్‌ను ఎప్పుడె ప్పుడు సిల్వర్ స్క్రీన్‌పై చూద్దామా అని అభిమా నులు, ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'దేవర'గా టైటిల్ పాత్రలో మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ నటిస్తోన్న ఈ చిత్రంలో ప్రకాష్ రాజ్, శ్రీకాంత్, షైన్ టామ్ చాకో, నరైన్ కీలక పాత్రలను పోషిం చారు. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె ఈ సినిమాను నిర్మిస్తున్నారు. శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్, ఆర్.రత్నవేలు సినిమాటోగ్రఫీ, సాబు శిరిల్ ప్రొడక్షన్ డిజైనింగ్ బాధ్యతలను నిర్వహిస్తున్నారు.

# ఘనంగా "హనీమూన్ ఎక్స్ ప్రెస్" ప్రీ రిలీజ్

చైతన్య రావ్, హెబ్బా పటేల్ జంటగా నటిస్తున్న సినిమా "హనీమూన్ ఎక్స్ ప్రెస్". ఈ చిత్రాన్ని న్యూ రీల్ ఇండియా బ్యానర్ పై కేకేఆర్, బాలరాజ్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాని ప్రయోగాత్మకంగా ఫ్యూచరిస్టిక్ రొమాంటిక్ కామెడీ గా దర్శకుడు బాల రాజశేఖరుని రూపొందించారు. హనీమూన్ ఎక్స్ ప్రెస్ సినిమా ఈ నెల 21న వరల్డ్ వైడ్ థియేటర్లలో రిలీజ్ అవుతుంది. ఈ రోజు హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నటుడు కేఎల్ ప్రసాద్ మాట్లాడుతూ - హనీమూన్ ఎక్స్ ప్రెస్ సినిమా కంటెంట్ చాలా ఇన్నోవేటివ్ గా ఉంది. ఈతరం ప్రేక్షకులు బాగా ఇష్టపడే సినిమాలా ఉండబోతోంది. హీరో హీరోయిన్స్ చైతన్య రావ్, హెబ్బాపటేల్‌కు, డైరెక్టర్ బాలకు ఆల్ ది బెస్ట్ చెబుతున్నా అన్నారు. దర్శకుడు బాల రాజశేఖరుని మాట్లాడుతూ - హనీమూన్ ఎక్స్ ప్రెస్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు వచ్చి బ్లెస్ చేసిన అతిథులు అందరికీ థ్యాంక్స్. మా మూవీకి నాగార్జునగారు, అమలగారు, రాఘవేంద్రరావుగారు, ఆర్జీవీగారు, విజయేంద్రప్రసాద్ గారు..ఇలా చాలామంది సపోర్ట్ చేస్తూ వస్తున్నారు. నాగార్జున గారు ముందు ఈ మూవీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ప్రమోషన్ కు అమలగారు ముందుకొచ్చారు. వారు ఇచ్చిన ఎంకరేజ్ మెంట్ తో హనీమూన్ ఎక్స్ ప్రెస్ సినిమా సక్సెస్ ఫుల్‌గా మీ ముందుకు తీసుకొస్తున్నాం. మనదేశం నుంచి దూరంగా ఉంటూ రావడం వల్ల ఇక్కడి ప్రజలను, కల్చర్‌ను మిస్ అయ్యాను. హనీమూన్ ఎక్స్ ప్రెస్ సినిమా నేను తిరిగి మన దగ్గరకు వచ్చేందుకు ఒక వెహికిల్ లా ఉపయోగపడింది. స్టార్ హొటల్స్‌లో మా సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ చేసుకోవచ్చు కానీ నేను ప్రసాద్ ల్యాబ్స్ నే సెలెక్ట్ చేసుకున్నాను. ఎందుకంటే ఇది మన తెలుగు సినిమా లెగసీని కొనసాగిస్తున్న ప్లేస్. ఇక్కడే వేలాది సినిమాలు తయారయ్యాయి. కానీ లాభాలు ది ఫుల్ మాంటీ సినిమాకే ఎక్కువ వచ్చాయి. టైటానిక్ మేకర్స్ కూడా ఇదే విషయాన్ని చెప్పారు. థియేటర్ లోకి వెళ్లాక ఒక ప్రేక్షకుడిని మెప్పించేది కంటెంట్ మాత్రమే. అలాంటి మంచి కంటెంట్ మా హనీమూన్ ఎక్స్ ప్రెస్ మూవీలో ఉంది. కల్యాణి మాలిక్ పాటలు బ్యూటిఫుల్ గా కంపోజ్ చేశారు. మంచి రొమాంటిక్ కామెడీ మూవీగా హనీమూన్ ఎక్స్ ప్రెస్ అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుం అన్నారు.




# సాయి ధన్సిక "అంతిమ తీర్పు"

శ్రీ సిద్ధి వినాయక మూవీ మేకర్స్ బ్యానర్ పై సాయి ధన్సిక, అమిత్ తివారి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'అంతిమ తీర్పు'. ఏ. అభిరాం దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రాన్ని డి. రాజేశ్వరరావు నిర్మించారు. ఈ సినిమా ఒక విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో జరుగుతుంది. సాయిధన్సిక ఒక గృహిణిగా ఈ సినిమాలో కనిపించబో తోంది. మిస్టరీ థ్రిల్లర్ గా ఈ సినిమాను తెరకెక్కించారు దర్శకుడు ఎం.అభిరాం, సంగీత దర్శకుడు కోటి పాటలు, నేపథ్య సంగీతం ఈ సినిమాకు మరో హైలెట్ కానుందని చిత్ర యూనిట్ తెలిపారు. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న అంతిమతీర్పు చిత్రం జూన్ 21న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఫ్యామిలీ అందరూ కలిసి చూసేలా ఈ సినిమా ఉంటుందని, సాయి ధన్సిక నటన సినిమాకు మెయిన్ హైలెట్ కానుందని నిర్మాత డి.రాజేశ్వరరావు అన్నారు.



# గౌతమ్‌కి సమంత ఛాన్స్

సమంత అమెరికా నుంచి తిరిగొచ్చి నెలలు గడుస్తోంది. కానీ ఇంతవరకూ కొత్త ప్రాజెక్ట్ ప్రకటించింది లేదు. కానీ సమంత కున్న క్రేజ్ తో అవకాశాలు పెద్ద కష్టం కాదు. ఆమె ఆచితూచి అడుగులు వేస్తుంది. కొడితే కుంభ స్థలాన్నే కొట్టాలని సీరియస్‌గా ఉంది. బాలీవుడ్‌లో సీరియస్‌గా ట్రై చేస్తుందని చాలా కాలంగా వినిపిస్తుంది కానీ ఇంతవరకూ అక్కడా ఒక్క ప్రాజెక్ట్ కి కూడా అధికారికంగా సైన్ చేసింది లేదు. ఇటు తెలుగులోనూ కొత్త సినిమాలు వేటికి కమిట్ అవ్వలేదు. ఈ నేపథ్యంలో సమంత గురించి ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ వెలుగులోకి వస్తుంది. మలయాళంలో ఓ సినిమాకి సైన్ చేసినట్లు ప్రచారం సాగుతోంది. అందులో మమ్ముట్టికి జోడీగా నటిస్తుందని సమాచారం. ఆ చిత్రాన్ని గౌతమ్ మీనన్ తెరకెక్కిస్తున్నాడు. సామ్ సహా గౌతమ్‌కి అక్కడ ఇదే తొలి ప్రాజెక్ట్. ఇంతవరకూ ఇద్దరు అక్కడ సినిమాలు చేసింది లేదు. అయితే ఇక్కడో విషయం చెప్పాలి. ఇదే నిజమైతే గౌతమ్ మీనన్ కే సమంత ఛాన్స్ ఇచ్చినట్లు అవుతుంది. ఎందుకంటే గౌతమ్ మీనన్ కి దర్శకుడిగా పెద్దగా అవకాశాలు రావడం లేదు. దీంతో చాలా కాలంగా ఆయన నటుడిగా కొనసాగుతున్నాడు. చిన్న చిన్న పాత్రలు సైతం పోషిస్తున్నాడు. బేసిక్ గా నటనంటే ఆసక్తే.



# షణ్ముఖ్ జస్వంత్‌తో ఎక్సయిటింగ్ న్యూ ఒరిజినల్



ట్రెమండస్ సక్సెస్‌ని కొనసాగిస్తూ ఈటివి విన్ హై-క్యాలిటీ కంటెంట్ రిచ్ ఒరిజినల్ కంటెంట్‌ను రూపొందిస్తోంది. ప్రముఖ యూట్యూబర్ షణ్ముఖ్ జస్వంత్‌తో ప్లాట్‌ఫారమ్ తన నెక్ట్స్ ఒరిజినల్‌ని అనౌన్స్ చేసింది. ఈ న్యూ ప్రాజెక్ట్ ఆడియన్స్ కు ఎంగేజింగ్ ఎంటర్ టైన్మెంట్ ఎక్స్ పీరియన్స్ అందజేస్తుందని ప్రామిస్ చేస్తుంది. యునిక్ స్టోరీ లైన్, షణ్ముఖ్ అద్భుతమైన పెర్ఫార్మెన్స్ తో ఈ ప్రాజెక్ట్ ఒరిజినల్ కంటెంట్ ఈటివి విన్ లైనప్‌కు ఒక అద్భుతమైన యాడ్ అన్ గా మారడానికి సిద్ధంగా ఉంది. షణ్ముఖ్‌కు జోడిగా మలయాళీ హీరోయిన్ అనఘా అజిత్ నటి స్తోంది. ఈ ప్రాజెక్ట్ పూజా కార్యక్రమంతో లాంఛనంగా ప్రారంభమైంది. నటీనటులు, టీమ్ మెం బర్స్, పరిశ్రమలోని సన్నిహితులు లాంచింగ్ ఈవెంట్ కి హాజరయ్యారు. ఈ ఎగ్జైటింగ్ ప్రాజెక్ట్ షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది. వివేక్ ఆత్రేయ స్క్రిప్ట్ హ్యాండోవర్ చేయగా, ప్రవీణ్ కాం డ్రేగుల క్లాప్ ఇచ్చారు, బెక్కెం వేణుగోపాల్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ఫస్ట్ షాట్ కు సుబ్బు కె, అవినాష్ వర్మ గౌరవ దర్శకత్వం వహించారు.

# "రేవు" టైటిల్ విడుదల

వంశీ రామ్ పెండ్యాల, అజయ్, స్వాతి భీమిరెడ్డి, ఏపూరి హరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా రేవు. ఈ చిత్రాన్ని సంహిత్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై నిర్మాత డా. మురళీ గింజుపల్లి, నవీన్ పారుపల్లి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సినిమా ప్రొడక్షన్ పర్యవేక్షకులుగా సీనియర్ ఫిలిం జర్నలిస్ట్ ప్రభు, ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా సీనియర్ ఫిలిం జర్నలిస్ట్ పర్వతనేని రాంబాబు వ్యవహరిస్తున్నారు.. హరినాథ్ పులి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న రేవు



సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ పర్వతనేని రాంబాబు పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిత్ర వివరాలు తెలిపారు. సినిమా పర్యవేక్షకులు, సీనియర్ ఫిలిం జర్నలిస్ట్ ప్రభు మాట్లాడుతూ - ముందుగా మా మిత్రుడు పర్వతనేని రాంబాబుకు జన్మదిన శుభాకాంక్షలు. నేను గుంటూరులో ఉండగా ఒక వ్యక్తి రేవు సినిమాకు సంబంధించిన కొంత ఫుటేజ్ చూపించాడు. ఫుటేజ్ ఆసక్తికరంగా అనిపించింది. నేను హైదరాబాద్ వచ్చాక మా మిత్రుడు పర్వతనేని రాంబాబుతో రేవు మూవీ గురించి మాట్లాడాను. రాంబాబు తన మిత్రుడు, ప్రొడ్యూసర్ డాక్టర్ మురళీ గింజుపల్లి గారితో మాట్లాడారు. మా మీద నమ్మకంతో డాక్టర్ మురళీ గింజుపల్లి గారు మీరు ప్రొసీడ్ అవ్వండి అని చెప్పారు. ఆయన యూఎస్ నుంచి వచ్చిన తర్వాత రేవు సినిమా ఫస్ట్ కాపీ చూపించాం. డాక్టర్ మురళీ గింజుపల్లి గారు హ్యాపీగా ఫీలయ్యారు. సముద్రతీర ప్రాంతంలో చేపలు పట్టడమే జీవనాధారంగా బతికే మత్స్యకారుల జీవితాల్లోని సంఘర్షణ చూపించే చిత్రమిది. చాలా సహజంగా సినిమా సాగుతుంది, మూవీలో ఎమోషన్ ఆకట్టుకుంటుంది. ఆర్టిస్టుల నేచురల్ పర్ ఫార్మెన్స్ చేశారు. అజయ్, వంశీ, హేమంత్, ఆంటోనీ తమ క్యారెక్టర్స్ ను అద్భుతంగా పోషించారు. దర్శకుడు హరినాథ్ పులి చిన్న వాడైనా ఎంతో క్లారిటీగా ఆకట్టుకునేలా సినిమాను రూపొందించాడు. ఈ సినిమా చూసి ప్రొడ్యూసర్ డాక్టర్ మురళీ గింజుపల్లి గారు చాలా హ్యాపీగా ఫీలయ్యారు. మేమంతా రేవు సినిమా చూసి ఎలాంటి అనుభూతికి లోనయ్యామో...అదే అనుభూతిని రేపు మీరంతా థియేటర్ లో చూస్తూ పొందుతారు. సినిమా రిలీజ్ కు రెడీగా ఉంది. మేము రిలీజ్ డేట్ గురించి అనుకున్నాం. త్వరలోనే ఆ డేట్ అనౌన్స్ చేస్తాం. అన్నారు.

# 'పరువు' పెద్ద సక్సెస్ అవ్వాలి

గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్ ప్రై.లి. బ్యానర్ మీద విష్ణు ప్రసాద్ లగ్గిశెట్టి, సుస్మిత కొణిదెల నిర్మించిన జీ5 ఒరిజినల్ సిరీస్ 'పరువు'. సిద్దార్థ్ నాయుడు, వడ్లపాటి రాజశేఖర్ ఈ చిత్రానికి దర్శకులు. ఈ మూవీలో నాగబాబు, నివేదా పేతురాజ్, నరేష్ అగస్త్య, ప్రణీత పట్నాయక్, బిందు మాధవి, అమిత్ తివారి వంటి వారు ప్రముఖ పాత్రలు పోషించారు. పవన్ సాధినేని షో రన్నర్‌గా రాబోతోన్న ఈ జీ5 ఒరిజినల్ సిరీస్ జూన్ 14 నుంచి స్ట్రీమింగ్ కాబోతోంది. ఇక ఈ క్రమంలో 'పరువు' ప్రీ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఇందులో మొదటి ఎపిసోడ్‌ను అందరికీ చూపించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఈ ఈవెంట్‌లో.. వరుణ్ తేజ్ మాట్లాడుతూ.. "పరువు' పైలెట్ ఎపిసోడ్ బాగుంది. నేటి రాత్రి నుంచి ఈ వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కాబోతోంది. మా ఇంట్లో అందరం కలిసి ఫస్ట్ ఎపిసోడ్ చూశాం. థియేటర్ అయినా, ఓటీటీ అయినా కూడా ఆడియెన్స్ మంచి కాన్సెప్ట్‌లతో వస్తే ఆదరిస్తుంటారు. నేషనల్ వైడ్‌గా అందరినీ ఆకట్టుకునేలా ఈ పరువు వెబ్ సిరీస్ రాబోతోంది. ఫస్ట్ ఎపిసోడ్ చూసినంత సేపు టైం తెలియలేదు. అప్పుడే అయిపోయిందా? అనేలా ఉంది. విప్లవ్ ఎడిటింగ్ అద్భుతంగా ఉంది. మ్యూజిక్, కెమెరా వర్క్ అదిరిపోయింది. సిరీస్ అంతా కూడా ఎంతో సహజంగా కనిపించింది. షో రైటర్, డైరెక్టర్లకు కంగ్రాట్స్. ముప్పై నిమిషాల కంటెంట్ చూసినా కూడా ఆ ఇద్దరికీ ఎంతో భవిష్యత్తు ఉందని అర్థం మైంది. షో రన్నర్ పవన్ సాధినేని అద్భుతమైన దర్శకులు. పవన్‌కు కంగ్రాట్స్. ఏ ఒక్కరు కూడా కొత్త యాక్టర్‌గా అనిపించలేదు. నరేష్ అగస్త్య అద్భుతంగా నటించారు. ఆయన విలక్షణ నటుడు. నివేదా ఎప్పుడూ డిఫరెంట్ పాత్రలనే ఎంచుకుంటూ వస్తున్నారు. మా నాన్నని ఈ పోస్టర్లో చూస్తే నాకే భయం వేసింది. నేను మా హనీ అక్క కోసం ఇక్కడికి వచ్చాను. అక్క ఎప్పుడూ మా దగ్గర అడ్వాంటేజ్ తీసుకుని అవకాశాలు అడగలేదు. సొంతంగా బిల్డ్ చేసుకుంటోంది. మా అక్కని చూస్తే నాకెంతో గర్వంగా ఉంటుంది. ఈ సిరీస్ పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.



# 'మ్యూజిక్ షాప్ మూర్తి' పెద్ద సక్సెస్ అవ్వాలి

అజయ్ ఘోష్, చాందినీ చౌదరి ప్రముఖ పాత్రల్లో నటించిన చిత్రం 'మ్యూజిక్ షాప్ మూర్తి'. ఫ్లై హై సినిమాస్ బ్యానర్ పై హర్ష గారపాటి, రంగారావు గారపాటి ఈ మూవీని నిర్మించారు. శివ పాలడుగు ఈ సినిమాకి కథ, కథనాన్ని అందించి దర్శకత్వం వహించారు. 'మ్యూజిక్ షాప్ మూర్తి' జూన్ 14న విడుదల కానుంది. ఈ క్రమంలో బుధవారం నాడు ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు దర్శకుడు సాయి రాజేష్, నిర్మాత ధీరజ్ మొగిలినేని ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ ఈవెంట్‌లో.. సాయి రాజేష్ మాట్లాడుతూ.. 'ఓవర్సీస్‌లో మా బేబీ సినిమాను హర్ష గారు రిలీజ్ చేశారు. ఆయనకున్న కాన్ఫిడెన్స్ తోనే మా చిత్రం బయటకు వచ్చింది. ఇది హర్ష గారి సినిమా అని నాకు ముందుగా తెలియదు. మనసుతో, ఇష్టంతో, ప్రేమతో ఈ సినిమాను దర్శకుడు తీశాడని ట్రైలర్ చూస్తేనే తెలుస్తుంది. పవన్ గారి సంగీతం నాకు చాలా ఇష్టం. శ్రీనివాస్ గారు చక్కగా చూపించారు. చాందినీ గారు అద్భుతమైన నటి. ఈ చిత్రంతో ఆమెకు మంచి బ్రేక్ రావాలని కోరుకుంటున్నాను. అజయ్ ఘోష్‌కు ఇప్పుడు మంచి రోజులు వచ్చాయి. ఎలాంటి పాత్రైనా ఆయన నటించగలరు. ఈ టీంకు మంచి బ్రేక్ రావాలి. ఈ మూవీ పెద్ద సక్సెస్ అవ్వాలి' అని అన్నారు.





# 'డకాయిట్' షూటింగ్‌లో జాయిన్ అయిన శృతి

అడివి శేష్ మెగా పాన్-ఇండియా యాక్షన్ డ్రామా 'డకాయిట్' హైదరాబాద్‌లో షూటింగ్ జరుపుకుంటోంది. హీరోయిన్‌గా నటిస్తున్న శ్రుతిహాసన్ ఈ షెడ్యూల్‌లో టీమ్‌తో జాయిన్ అయింది. ఈ ఇంపార్టెంట్, మ్యాసీవ్ యాక్షన్ షెడ్యూల్‌లో మేకర్స్ లీడ్ కాస్ట్ పై కీలకమైన సన్నివేశాలు, యాక్షన్ పార్ట్‌ను చిత్రీకరిస్తున్నారు. ఈ సందర్భంగా శృతి హాసన్, శేష్‌తో సెల్ఫీని షేర్ చేశారు. డకాయిట్ ఇద్దరు మాజీ ప్రేమికుల కథ, వారు తమ లైఫ్స్ ని మార్చడానికి వరుస దోపిడీలకు ఏకం కావాలి. అడివి శేష్ 'క్షణం', 'గూఢచారి'తో సహా పలు తెలుగు బ్లాక్‌బస్టర్‌లకు డివోపీగా పనిచేసిన షానీల్ డియో ఈ సినిమాతో డైరెక్టర్ గా పరిచయం అవుతున్నారు. శేష్, శ్రుతి జంటగా నటిస్తున్న తొలి చిత్రం ఇది. ఈ ప్రాజెక్ట్‌ను సుప్రియ యార్లగడ్డ నిర్మించగా, సునీల్ నారంగ్ సహ నిర్మాత. అన్నపూర్ణ స్టూడియోస్ ప్రజెంట్ చేస్తోంది. హిందీ, తెలుగు భాషల్లో ఏకకాలంలో చిత్రీకరిస్తున్నారు.

# ప్రపంచవ్యాప్తంగా నీ దారే నీ కథ

వంశీ జొన్నలగడ్డ దర్శకత్వం వహించిన, ఈ సంగీత ఆధారిత కథ ఆకర్షణీయమైన సినిమాటిక్ అనుభవాన్ని అందిస్తుంది, యువత మరియు ఆకర్షణీయమైన కథాంశంతో మనసును కదిలించే సంగీతాన్ని మిళితం చేస్తుంది. ఈ చిత్రం అభిరుచి, స్నేహం, మన కలలను సాధించాలనే సంకల్పం మరియు తండ్రీ కొడుకుల మధ్య ఉన్న బంధం వంటి ఇతివృత్తాలను కలిగి ఉంది. ప్రేక్షకులు భావోద్వేగాల రోలర్ కోస్టర్ లా ఫీల్ అవుతారు. సంగీతం స్వరాన్ని సెట్ చేస్తుంది, ఈ చిత్రం యొక్క ముఖ్య విషయం జీవిత సవాళ్ల మధ్య పట్టుదలతో కూడి ఉంది. కాగా ఈ సినిమాని నిన్న ప్రీమియర్ షో వేయగా. చూసిన కొంతమంది ప్రముఖులు, ఆర్టిస్టులు సినిమా చాలా బాగుందని ప్రశంసించారు. సినిమాలో తండ్రి కొడుకులు బంధాన్ని చాలా బాగా చూపించారని ప్రశంసలు కురిపించారు. కొత్తవారైనా ప్రతి ఒక్కరి నటన బాగున్నాయని నటీనటులను కొనియాడారు. సినిమాకు మ్యూజిక్ పెద్ద ఎసెట్టుగా నిలుస్తుంది అన్నారు. ఈ సందర్భంగా దర్శకుడు నిర్మాత వంశీ జొన్నలగడ్డ గారు మాట్లాడుతూ : ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేసినప్పటి నుంచి మమ్మల్ని సపోర్ట్ చేసి ఆదరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. టీజర్ ట్రైలర్ చూసిన ప్రతి ఒక్కరు ఈ సినిమా గురించి చాలా పాజిటివ్ గా మాట్లాడారు. ఇప్పుడు ప్రీమియర్ లో ఈ సినిమా చూసినవారు సినిమా బాగుందని ప్రశంసిస్తుంటే చాలా ఆనందంగా ఉంది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.